RNI.No. APTEL/2014/57702 ESTD: 1999
www.voodayam.com




# వుదయం

సంబరాల జీవితం సౌభాగ్యాల సౌరభం
KAPIL GROUP
కపిల్ చిట్స్
46 Years
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

గుంటూరు 23-08-2026 ఆదివారం | సంపుటి : 13 | సంచిక : 161 | SINCE 27 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily
Simultaneously Published from Guntur, Hyderabad, Adilabad, Karimnagar, Khammam & Warangal | Postal Regd. No. GTR/117/2025-27 | Follow us on

## లండన్ వేదికగా 'తెలంగాణ రైజింగ్'

**అక్టోబర్‌లో హైదరాబాద్‌కు బ్రిటన్ బృందం**
**కేంబ్రిడ్జ్, ఇంపీరియల్ వర్సిటీలతో విద్యా ఒప్పందాలు**
**బ్రిటన్ దిగ్గజ సంస్థలతో తెలంగాణ వ్యూహాత్మక భాగస్వామ్యం**

**హైదరాబాద్, ఆగస్టు 22 (వుదయం) :** లండన్ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం అంతర్జాతీయ స్థాయి భాగస్వామ్యాలు, ఒప్పందాల దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. విద్య, పరిశోధన, క్రీడలు, టెక్నాలజీ



రంగాల్లో రాష్ట్రాన్ని ప్రపంచపటంలో అగ్రగామిగా నిలిపేందుకు బ్రిటన్‌కు చెందిన ప్రముఖ సంస్థలు, విశ్వవిద్యాలయాలతో చర్చలు ఫలప్రదమయ్యాయి.

1. తెలంగాణతో జతకట్టనున్న లివర్‌పూల్: అక్టోబర్‌లో హైదరాబాద్‌కు ప్రతినిధుల బృందం

బ్రిటన్ క్రీడలు, సృజనాత్మక రంగానికి కేంద్రమైన లివర్‌పూల్ సిటీ డెవలప్‌మెంట్ విభాగానికి చెందిన సుసాన్ ఫిన్నెగాన్, నూలా గల్లాఘర్‌లతో పాటు లివర్‌పూల్ ఫుట్‌బాల్ క్లబ్ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

రంగాలు: లైఫ్ సైన్సెస్, క్రీడలు, టెక్నాలజీ, సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ (Creative Economy).

వ్యూహాత్మక అడుగు: భాగస్వామ్య ఒప్పందాన్ని అధికారికంగా ఖరారు చేసేందుకు లివర్‌పూల్ బృందం ఈ ఏడాది అక్టోబర్‌లో హైదరాబాద్‌ను సందర్శించనుంది.

2. ఇంపీరియల్ కాలేజీతో విద్యా భాగస్వామ్యం: 'ఇన్వెస్ట్ తెలంగాణ'కు ప్రత్యేక ఆహ్వానం

ప్రపంచ ప్రఖ్యాత ఇంపీరియల్ కాలేజీ ప్రతినిధులతో సీఎం సలహాదారు, ఎక్స్ అఫీషియో ప్రత్యేక



ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు భేటీ అయ్యారు. కాలేజ్ అధ్యక్షుడి చీఫ్ ఆఫ్ స్టాఫ్ అమాండా వోల్టుయిజెన్, సీనియర్ మేనేజర్ రొసాన్నా గిల్లెస్పీలతో సమావేశమై రాష్ట్రంలో విద్యావకాశాలను వివరించారు.

కోర్సులు & పరిశోధన: హైదరాబాద్‌లో ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్, షార్ట్ టర్మ్ కోర్సుల నిర్వహణ, అధ్యాపకులువిద్యార్థుల మార్పిడి (Exchange Programs)పై ఇంపీరియల్ కాలేజీ సానుకూలత వ్యక్తం చేసింది.

గ్లోబల్ సమ్మిట్ ఆహ్వానం: డిసెంబరు 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'కు హాజరుకావాలని ఇంపీరియల్ కాలేజీ ప్రతినిధులను ప్రభుత్వం ఆహ్వానించింది.

3. కేంబ్రిడ్జ్ వర్సిటీతో చేతులు కలిపిన 'తెలంగాణ రైజింగ్'

హైదరాబాద్‌ను అంతర్జాతీయ జ్ఞాన వేదికగా (Global Knowledge Hub) మార్చే లక్ష్యంతో కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయ విద్యావేత్తలతో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు జయేష్ రంజన్, రామకృష్ణారావుల బృందం ప్రత్యేకంగా చర్చించింది.

కీలక ప్రతినిధులు: కేంబ్రిడ్జ్ జడ్జ్ బిజినెస్ స్కూల్ ప్రొఫెసర్లు జైదీప్ ప్రభు, వెంకట సిరీష్ గండికోట తెలంగాణ ప్రతిపాదించిన ప్లాన్‌పై ఆసక్తి చూపారు.

కార్యాచరణ: ఉమ్మడి పరిశోధనలు, స్టార్టప్‌లకు ఇంక్యుబేషన్ మద్దతు, విద్యా కార్యక్రమాల నిర్వహణపై త్వరలోనే ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్ రూపొందించేందుకు ఇరువర్గాలు అంగీకరించాయి.

## దౌత్యం 'టీ20' కాదు.. సుదీర్ఘ 'టెస్ట్ సిరీస్'!


### విదేశాంగ నీతికి ఓర్పు అత్యవసరం

**న్యూఢిల్లీ, ఆగస్టు 22 (ఎంఎస్) :** అంతర్జాతీయ సంబంధాలు, భౌగోళిక రాజకీయాల్లో తక్షణ ఫలితాలను ఆశించలేమని, సంక్లిష్టమైన సమస్యల పరిష్కారానికి సుదీర్ఘమైన ఓర్పు, స్పష్టమైన వ్యూహం అత్యంత ఆవశ్యకమని కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. 'ఎకనామిక్ టైమ్స్ వరల్డ్ లీడర్స్ ఫోరమ్'లో ప్రసంగించిన ఆయన, వర్తమాన విదేశాంగ నీతిని క్రికెట్ పరిభాషతో పోల్చుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నేటి దౌత్యనీతి వేగంగా సాగే టీ20 మ్యాచ్‌లా మారిందా అన్న ప్రశ్నకు బదులిస్తూ, మీడియా మరియు ప్రభుత్వాలు అంతర్జాతీయ అంశాల్లో తక్షణ పరిష్కారాలను కోరుకోవడం సహజమేనని, అయితే వాస్తవ ప్రపంచంలో భౌగోళిక రాజకీయాలు సుదీర్ఘమైన, అనిశ్చిత ప్రక్రియలతో కూడుకుని ఉంటాయని పేర్కొన్నారు. పశ్చిమాసియా సంక్షోభాన్ని ఉదాహరణగా చూపుతూ, అది ప్రారంభంలో టీ20 మ్యాచ్‌లా త్వరగా ముగుస్తుందని అంతా భావించినప్పటికీ, అది కాస్తా సుదీర్ఘమైన టెస్ట్ సిరీస్ కంటే ఎక్కువ సమయం తీసుకునే ప్రక్రియగా మారిపోయిందని గుర్తుచేశారు. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, సరఫరా వ్యవస్థల (Supply Chains) అంతరాయాలు, మార్కెట్ తీవ్ర అస్థిరతలతో కూడిన నేటి అనిశ్చిత ప్రపంచంలో వ్యాపార సంస్థలు, ప్రభుత్వాలు ఎలా వ్యవహరించాలో వివరిస్తూ జైశంకర్ నాలుగు కీలక సూత్రాలను ప్రతిపాదించారు.



అనుకోని అంతరాయాల నుంచి తమను తాము కాపాడుకోవడమే ప్రధాన ప్రాధాన్యం కావాలని, ఈ క్రమంలో 'డిరిస్కింగ్' ప్రాథమిక మంత్రంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. వ్యాపార సంస్థలు ఒకే వనరుపై ఆధారపడకుండా, ఎక్కువ మంది భాగస్వాములు మరియు సరఫరా మార్గాలను పెంచుకోవడం ద్వారా సురక్షితంగా ఉండవచ్చని సూచించారు. ఇంధనం, ఎరువులు, రవాణా వంటి రంగాలు భౌగోళిక రాజకీయాల వల్ల నేరుగా ప్రభావితమవుతాయనే విషయాన్ని గుర్తించి, అంతరాయాలు ఎప్పుడైనా సంభవించవచ్చనే ముందస్తు అంచనాతో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. పెట్టుబడులలో వైవిధ్యం (Diversification) పాటించడం ద్వారా ఆర్థిక భద్రతను సాధించవచ్చని మంత్రి పునరుద్ఘాటించారు.

## ఇంతే కదా...!




## పెట్టుబడులను అడ్డుకోవడమే కేంద్రం లక్ష్యం

**న్యూఢిల్లీ, ఆగస్టు 22 (ఎంఎస్) :** తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి చేపట్టిన అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి విదేశీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సాగే ఇటువంటి కీలక పర్యటనలను అడ్డుకోవడం ఏమాత్రం తగదని, ఇది ముమ్మాటికీ అన్యాయమైన చర్య అని మండిపడ్డారు. కేంద్రంలోని అధికారంలో ఉన్నవారు తమకు నచ్చిన వారికి పర్యటనలకు సులభంగా అనుమతులిస్తూ, తెలంగాణ ముఖ్యమంత్రి విషయంలో మాత్రం కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అమెరికాలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వేలాది మంది ప్రవాస భారతీయులు స్థిరపడ్డారని ఖర్గే గుర్తుచేశారు.

పరిశ్రమలకు నిరంతర విద్యుత్..
విద్యుత్ ఉద్యోగులకు రూ. కోటి ప్రమాద బీమా
పీక్ డిమాండ్‌ను తట్టుకునేలా పటిష్ఠ వ్యవస్థ..
'పవర్ అంబులెన్స్' సేవలు విస్తరణ
సాంకేతిక పరిజ్ఞానంతో విద్యుత్ సేవలు..
'1912' టోల్ ఫ్రీ నంబర్‌తో తక్షణ పరిష్కారాలు

## 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

**హైదరాబాద్, ఆగస్టు 22 (వుదయం) :**

లండన్ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం అంతర్జాతీయ స్థాయి భాగస్వామ్యాలు, ఒప్పందాల దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. విద్య, పరిశోధన, క్రీడలు, టెక్నాలజీ రంగాల్లో రాష్ట్రాన్ని ప్రపంచపటంలో అగ్రగామిగా నిలిపేందుకు బ్రిటన్‌కు చెందిన ప్రముఖ సంస్థలు, విశ్వవిద్యాలయాలతో చర్చలు ఫలప్రదమయ్యాయి.
1. తెలంగాణతో జతకట్టనున్న లివర్‌పూల్: అక్టోబర్‌లో హైదరాబాద్‌కు ప్రతినిధుల బృందం బ్రిటన్ క్రీడలు, సృజనాత్మక రంగానికి కేంద్రమైన లివర్‌పూల్ సిటీ డెవలప్‌మెంట్ విభాగానికి చెందిన సుసాన్ ఫిన్నెగాన్, నూలా గల్లాఘర్‌లతో పాటు లివర్‌పూల్ ఫుట్‌బాల్ క్లబ్ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. రంగాలు: లైఫ్ సైన్సెస్, క్రీడలు, టెక్నాలజీ, సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ (Creative Economy).
వ్యూహాత్మక అడుగు: భాగస్వామ్య ఒప్పందాన్ని అధికారికంగా ఖరారు చేసేందుకు లివర్‌పూల్ బృందం ఈ ఏడాది అక్టోబర్‌లో హైదరాబాద్‌ను సందర్శించనుంది. 2. ఇంపీరియల్ కాలేజీతో విద్యా భాగస్వామ్యం: 'ఇన్వెస్ట్ తెలంగాణ'కు ప్రత్యేక ఆహ్వానం
ప్రపంచ ప్రఖ్యాత ఇంపీరియల్ కాలేజీ ప్రతినిధులతో సీఎం సలహాదారు, ఎక్స్ అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు భేటీ అయ్యారు. కాలేజ్ అధ్యక్షుడి చీఫ్ ఆఫ్ స్టాఫ్ అమాండా వోల్టుయిజెన్, సీనియర్ మేనేజర్ రొసాన్నా గిల్లెస్పీలతో సమావేశమై రాష్ట్రంలో విద్యావకాశాలను వివరించారు. కోర్సులు & పరిశోధన: హైదరాబాద్‌లో ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్, షార్ట్ టర్మ్ కోర్సుల నిర్వహణ, అధ్యాపకులువిద్యార్థుల మార్పిడి (Exchange Programs)పై ఇంపీరియల్ కాలేజీ సానుకూలత వ్యక్తం చేసింది. గ్లోబల్ సమ్మిట్ ఆహ్వానం: డిసెంబరు 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'కు హాజరుకావాలని ఇంపీరియల్ కాలేజీ ప్రతినిధులను ప్రభుత్వం ఆహ్వానించింది.



3. కేంబ్రిడ్జ్ వర్సిటీతో చేతులు కలిపిన 'తెలంగాణ రైజింగ్' హైదరాబాద్‌ను అంతర్జాతీయ జ్ఞాన వేదికగా (Global Knowledge Hub) మార్చే లక్ష్యంతో కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయ విద్యావేత్తలతో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు జయేష్ రంజన్, రామకృష్ణారావుల బృందం ప్రత్యేకంగా చర్చించింది.
కీలక ప్రతినిధులు: కేంబ్రిడ్జ్ జడ్జ్ బిజినెస్ స్కూల్ ప్రొఫెసర్లు జైదీప్ ప్రభు, వెంకట సిరీష్ గండికోట తెలంగాణ ప్రతిపాదించిన ప్లాన్‌పై ఆసక్తి చూపారు. కార్యాచరణ: ఉమ్మడి పరిశోధనలు, స్టార్టప్‌లకు ఇంక్యుబేషన్ మద్దతు, విద్యా కార్యక్రమాల నిర్వహణపై త్వరలోనే ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్ రూపొందించేందుకు ఇరువర్గాలు అంగీకరించాయి.


## బిఆర్ఎస్ 10 శాతం తింటే.. కాంగ్రెస్ 30 శాతం నొక్కుతోంది

**రాత్రికి రాత్రే ప్రైవేటు భూములు నిషేధిత జాబితాలోకి..**
**భూ యజమానులపై వేధింపులు**
**రియల్ ఎస్టేట్ వ్యాపారులకు బెదిరింపులు**



**హైదరాబాద్, ఆగస్టు 22 (వుదయం) :** తెలంగాణలో నిషేధిత భూముల (22A) పేరిట భారీ స్థాయిలో అక్రమాలు జరుగుతున్నాయని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో ఆరోపించారు. ధరణి స్థానంలో తీసుకొచ్చిన 'భూభారతి' పోర్టల్‌లోని లోపాలపై, భూముల కేటాయింపుల్లో జరిగిన అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వేలాది ఎకరాలను నిషేధిత జాబితాలో చేర్చి అక్రమాలకు పాల్పడితే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దానిని ఏకంగా లక్షలాది ఎకరాలకు విస్తరించిందని విమర్శించారు. దశాబ్దాలుగా క్రమం తప్పకుండా పన్నులు చెల్లిస్తున్న ప్రైవేటు భూములను సైతం రాత్రికి రాత్రే 22A జాబితాలోకి చేర్చి భూయజమానులను తీవ్ర వేధింపులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికే ముఖ్యమంత్రి తన సొంత ఇంటిని కూడా నిషేధిత జాబితాలో చేర్చారనే నాటకానికి తెరలేపారని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. గతంలో బీఆర్ఎస్ నాయకులు భూముల విషయంలో 10 శాతం కమీషన్లు తీసుకుంటే, నేటి కాంగ్రెస్ నాయకులు ఏకంగా 30 శాతం కమీషన్లు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని విలువైన ప్రైవేటు భూముల్లో 50 శాతం వాటా ఇస్తేనే క్రమబద్ధీకరిస్తామని బెదిరిస్తున్నారని, రియల్ ఎస్టేట్ కంపెనీల నుంచి కూడా బెదిరించి వాటాలు వసూలు చేస్తున్నారని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యేలకు ఇష్టం లేకపోతే భూములను నిబంధనలకు విరుద్ధంగా 22A జాబితాలో పెడుతున్నారని వ్యాఖ్యానించారు.

## అంజయ్య నగర్ లో నిర్మాణంలో ఉన్న భవనం కూలి ఇద్దరు మృతి



గచ్చిబౌలి అంజయ్య నగర్ నిర్మాణం చేస్తున్న బిల్డర్ సాజిద్

**శేర్లింగంపల్లి, ఆగస్టు 22 (వుదయం)** శేర్లింగంపల్లి నియోజకవర్గం లోని మాదాపూర్ సర్కిల్ పరిధిలోని అంజయ్య నగర్ లో 50 గజాల స్థలంలో చేపట్టిన భవనం మధ్యాహ్నం పూర్తిగా కుప్పకూలింది. బిల్డర్ సాజిద్ కేవలం 50 గజాల స్థలంలో ఏడు అంతస్తుల అక్రమ భవనాన్ని నిర్మించడం జరిగింది. దీనికి ఎటువంటి పరిమిషన్లు లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. జిహెచ్ఎంసి అధికారులు కాసుల కక్కుర్తి తో నాలాపై ఎటువంటి అనుమతులు లేకుండా ఇంత పెద్ద భవనం నిర్మించడానికి ఎలా అనుమతి ఇచ్చారని స్థానికులు ఆరోపిస్తున్నారు. భవనం కూలిన తర్వాత చుట్టుపక్కలగల భవనాలు పాక్షికంగా దెబ్బతిన్నాయని స్థానికులు తెలియజే భవనం లోపల పనిచేసే కార్మికులు ఇద్దరు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. వీరు బ్రతుకుతెరువు నిమిత్తం మధ్యప్రదేశ్ కు చెందిన మొహబ్బత్ మరియు ఉమేష్ గా గుర్తించారు. ఇంకా శిథిలాలు పూర్తిగా తొలగించలేదని అధికారులు తెలిపారు. పూర్తి శిథిలాలు తొలగించిన తర్వాత ఇంకా ఎంతమంది లోపల ఉన్నారు తెలుస్తుందని అధికారులు తెలిపారు.



ఈ భవనం కూలగానే చుట్టుపక్కల ఉన్న వైట్ ఫీల్డ్ అపార్ట్మెంట్ లోని ప్రజలు భయాందోళనలతో పరుగులు తీశారు. ఏది ఏమైనా శేర్లింగంపల్లి నియోజకవర్గంలో అడ్డగోలు నిర్మాణాలతో ప్రజలు అవస్థలు పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. అధికారులు మరియు పోలీసులు సహాయక చర్యల్లో నిమగ్నమైనారు.

## ట్రంప్ వలస విధానాలకు బ్రేక్

### 75 దేశాల వీసాల నిలిపివేత నిర్ణయం రద్దు!

**అమెరికా :** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సర్కార్‌కు అక్కడ స్థానిక ఫెడరల్ కోర్టులో తీవ్ర నిరాశ ఎదురైంది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్, రష్యా సహా దాదాపు 75 దేశాల పౌరులకు ఇమ్మిగ్రెంట్ వీసా ప్రాసెసింగ్‌ను నిలిపివేస్తూ ఈ ఏడాది జనవరిలో ట్రంప్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని యూఎస్ డిస్ట్రిక్ట్ కోర్టు కొట్టివేసింది. ట్రంప్ సర్కార్ జారీ చేసిన ఈ ప్రకటన ఫెడరల్ వలస చట్ట నిబంధనలకు విరుద్ధంగా ఉందని న్యాయమూర్తి జీనెట్ స్పష్టం చేశారు. వలస వీసాల మంజూరు విషయంలో కాన్సులర్ అధికారుల నిర్ణయాధికారంలో జోక్యం చేసుకునే హక్కు విదేశాంగ కార్యదర్శికి లేదని, చట్టప్రకారం సదరు దేశాల పౌరుల వీసాలను నిలిపివేసే అధికారం ప్రభుత్వానికి లేదని కోర్టు తేల్చిచెప్పింది. అప్పట్లో ఈ నిర్ణయాన్ని సమర్థించుకున్న అమెరికా విదేశాంగ శాఖ, సదరు 75 దేశాల పౌరులు అమెరికన్ల కంటే అధికంగా సంక్షేమ ఫలాలను పొందుతున్నారని ఆరోపించింది. కొత్తగా వచ్చే వలసదారులు తమ దేశ సంపదకు భారం కాకుండా రక్షణ కల్పించే వరకూ ఈ వీసాల నిలిపివేత అమల్లో ఉంటుందని, తమ ప్రభుత్వం ఎప్పుడూ 'అమెరికా ఫస్ట్' విధానానికే ప్రాధాన్యం ఇస్తుందని స్పష్టం చేసింది. అయితే, ఫెడరల్ కోర్టు తాజాగా ఇచ్చిన తీర్పుతో ట్రంప్ సర్కార్ తీసుకున్న కఠిన వలస విధానాలకు పెద్ద విఘాతం కలిగినట్లయింది.

## కాంగ్రెస్‌లో మంటరేపిన అంతర్గత పోరు

**హైదరాబాద్, ఆగస్టు 22 (వుదయం) :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు మరొకసారి చర్చనీయాంశమయ్యాయి. తనను మరియు తన కుటుంబాన్ని కొందరు నాయకులు వ్యూహాత్మకంగా లక్ష్యంగా చేసుకుని అవమానిస్తున్నారని ఆరోపిస్తూ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ టీపీసీసీ క్రమశిక్షణ కమిటీకి మరో లేఖ రాశారు. కమిటీ ఇచ్చిన నోటీసుకు తాను ఇప్పటికే స్పష్టమైన వివరణ ఇచ్చానని, అయినప్పటికీ పలువురు ప్రజాప్రతినిధులు, నేతలు బహిరంగంగా తనపై అవమానకర వ్యాఖ్యలు చేయడం సరికాదని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై విచారణ కొనసాగుతున్న సమయంలోనే బహిరంగంగా విమర్శలు గుప్పించడాన్ని సీరియస్‌గా తీసుకోవాలని, తనపై వ్యాఖ్యల వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని కమిటీ ఛైర్మన్ మల్లు రవిని కోరారు. మరోవైపు మంత్రి సురేఖ లేఖ రాయడానికి ముందే ఈ అంశంపై టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి స్పందిస్తూ స్పష్టతనిచ్చారు. సురేఖ పంపిన వివరణను పరిశీలించామని, అయితే దీనిపై ఇంకా ఎలాంటి ఆఖరి నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. సహజ న్యాయ సూత్రాల ప్రకారం తనకు సంబంధం లేదని సురేఖ చెబుతున్నప్పటికీ, ఒక బాధ్యతాయుతమైన మంత్రిగా ఆమె తన కుమార్తె చేసిన వ్యాఖ్యలను ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. క్రమశిక్షణ కమిటీ ద్వారా ఎప్పుడు చర్యలు ఉంటాయో ఇప్పుడే చెప్పలేమని



వెల్లడించారు. ఇదే సమయంలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ఇచ్చిన వివరణతో పాటు ఆయన వ్యాఖ్యల వీడియోను కూడా కమిటీ పరిశీలించిందని తెలిపారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యవహారంలో ఎలాంటి ఫిర్యాదు రానందున, ప్రొసీజర్ ప్రకారం సుమోటోగా తీసుకోవాలా వద్దా అనే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు మల్లు రవి స్పష్టం చేశారు.

# ప్లాస్టిక్ రీసైక్లింగ్ షెడ్డు పనులు వేగవంతం చేయాలి



- కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

అచ్చంపేట, ఆగస్టు 22 (వుదయం ప్రతినిధి):

చౌటపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ప్లాస్టిక్ రీసైక్లింగ్ షెడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు.శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని చౌటపల్లి గ్రామంలో కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించారు.గ్రామంలో నిర్మిస్తున్న ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్ షెడ్డు పనులను పరిశీలించి పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పనుల్లో జాప్యానికి గల కారణాలను తెలుసుకొని ఎలాంటి ఆలస్యం లేకుండా నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు.పర్యావరణ పరిరక్షణకు, గ్రామ పారిశుద్ధ్యానికి ఈ యూనిట్ ఉపయోగపడేలా చూడాలని సూచించారు. అనంతరం గ్రామ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను పరిశీలించారు. 2002 నాటి ఓటరు జాబితాను ప్రస్తుత జాబితాతో అనుసంధానం చేసే క్రమంలో మ్యాపింగ్ కాని ఓటర్లు, అనామలీస్ జాబితాలో ఉన్న ఓటర్లకు నోటీసులు జారీ చేస్తున్న తీరును పరిశీలించారు. ప్రతి నోటీసు సంబంధిత ఓటరుకు చేరేలా చూడాలని, నోటీసులు అందుకున్న వారు ఆందోళన చెందవద్దని, ఎన్నికల సంఘం నిర్దేశించిన ధ్రువపత్రాలను సమర్పించేలా అవగాహన కల్పించాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు తొలగిపోకుండా ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు.కలెక్టర్ వెంట ఆర్డీవో యాదగిరి, ఎంఆర్వో సైదులు, సీఎల్పీఓ వెంకట్ ప్రసాద్, ఎంపీడీవో అరుంధర్ రావు, ఎంపీఓ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## కులమత భేదాలు లేని వ్యవస్థ కావాలని
# పోరాడిన వ్యక్తి సూరవరం

- సీపీఐ జిల్లా కార్యదర్శి ఫయాజ్

నాగర్ కర్నూల్, ఆగస్టు 22 (వుదయం బ్యూరో):



సమాజంలో కులమత భేదాలు, ఆర్థిక అసమానతలు లేని వ్యవస్థ కావాలని జీవితాంతం పోరాడిన గొప్ప వ్యక్తి కామ్రేడ్ సూరవరం సుధాకర్ రెడ్డి అని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండీ ఫయాజ్ అన్నారు.శనివారం సీపీఐ జిల్లా కార్యాలయంలో కమ్యూనిస్టు అగ్ర నేత, మాజీ ఎంపీ సూరవరం సుధాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి నిర్వహించారు. రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు హెచ్ ఆనంద్ తో కలిసి ఫయాజ్ మాట్లాడారు. అగ్రకులంలో పుట్టినా పీడిత ప్రజల సమస్యల కోసం పోరాడిన వ్యక్తి సుధాకర్ రెడ్డి అని కొనియాడారు.సూరవరం స్వగ్రామం నాగర్‌కర్నూల్ జిల్లా మండలం కొండ్రావుపల్లి అని, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాతో ఆయనకు విడదీయలేని బంధం ఉందన్నారు. కరువు సమయంలో అంబలి కేంద్రాలు పెట్టి ప్రజలను ఆదుకున్నారని, ఈ ప్రాంతంలో ప్రాజెక్టుల నిర్మాణం కోసం రేగుమానగడ్డ నుండి హైదరాబాద్, మహబూబ్‌నగర్ కలెక్టరేట్, వరంగల్ వరకు పాదయాత్రలు చేశారని గుర్తు చేశారు. ఆయన స్ఫూర్తితో సమసమాజ స్థాపన కోసం పోరాడతామన్నారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మీపతి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారానికి
# క్షేత్రస్థాయిలో మంత్రి జూపల్లి పర్యటన



కొల్లాపూర్, ఆగస్టు 22 (వుదయం ప్రతినిధి):

ప్రజా సమస్యల పరిష్కారానికి పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. శనివారం మూడో రోజు కొల్లాపూర్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన మంత్రి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష నిర్వహించడంతో పాటు ప్రజలను నేరుగా కలిసి సమస్యలు తెలుసుకున్నారు. నియోజకవర్గంలో క్రీడా మౌలిక వసతుల కల్పనపై మంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. శనివారం పెంట్లవెల్లిలో స్టేడియం నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలించారు. కొల్లాపూర్ పట్టణంతో పాటు వీపనగండ్ల, పానగల్ మండలం కేతేపల్లి, కోడేరు, పెద్దకొత్తపల్లి మండలాల్లో స్టేడియాల నిర్మాణానికి కసరత్తు కొనసాగుతోందని, ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం పెంట్లవెల్లి మండల కేంద్రంలో ప్రజా సమస్యలపై అధికారులతో చర్చించారు. మ్యూటేషన్ల కోసం ఏళ్ల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు.ప్రజలను ఏళ్ల తరబడి తిప్పించుకోవడం సరికాదని, రెవెన్యూ సమస్యలను నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలని, జవాబుదారీతనంతో పనిచేయాలని, జాప్యాన్ని సహించేది లేదని హెచ్చరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 25 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నా అవినీతికి పాల్పడలేదని, ఇంచు భూమి కబ్జా చేయలేదని, ప్రజల ఆశీర్వాదమే తన బలమని అన్నారు

# సామాన్యుడికి ధరల సెగ.. నిత్యావసరాలకు రెక్కలు

నాగర్ కర్నూల్, ఆగస్టు 21 (వుదయం బ్యూరో):







నాగర్‌కర్నూల్ జిల్లాలో నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యుడికి చుక్కలు చూపిస్తున్నాయి. గత ఐదు రోజుల్లోనే చక్కెర, బెల్లం, ఉల్లిగడ్డ ధరలు భారీగా పెరగడంతో సామాన్య ప్రజలు బెంబేలెత్తుతున్నారు.జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాల్లో కిలో చక్కెర ధర రూ.4045 నుంచి ఏకంగా రూ.75కు చేరింది. బెల్లం ధర కూడా రూ.60 నుంచి రూ.90 వరకు పెరిగిందని వ్యాపారులు చెబుతున్నారు. చక్కెర ధరలు అమాంతం పెరగడంతో హోటళ్లు, టీ స్టాళ్లలో చాయ్ ధరను రూ.10 నుంచి రూ.12కు పెంచారు. రోజువారీ కూలీలు, ఉద్యోగులు చాయ్ తాగడానికి కూడా ఆలోచించాల్సిన పరిస్థితి నెలకొంది. వంటల్లో చక్కెర వినియోగం ఎక్కువగా ఉండటంతో గృహిణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు ఉల్లిగడ్డ ధరలు కూడా ఘాటెక్కాయి. హోల్‌సేల్ మార్కెట్‌లో కిలో రూ.5055 ఉండగా, చిల్లర మార్కెట్‌లో రూ.5560 వరకు విక్రయిస్తున్నారు. గత నెలతో పోలిస్తే కిలోపై రూ.2025 వరకు పెరగడం గమనార్హం. ఉల్లిగడ్డ లేనిదే ఏ వంటకం పూర్తి కాదు కావడంతో ప్రతి కుటుంబంపై నెలకు అదనంగా రూ.500 వరకు భారం పడుతోందని ప్రజలు వాపోతున్నారు. ధరలను నియంత్రించి ఉపశమనం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎస్ఐఆర్ పై విస్తృత అవగాహన కల్పించాలి

- అర్హుల ఓటు తొలగకుండా చూడాలి: కలెక్టర్ హేమంత్

నాగర్‌కర్నూల్, ఆగస్టు 22 (వుదయం బ్యూరో):



స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, అర్హులైన ఏ ఒక్కరి ఓటు తొలగిపోకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు.శనివారం కలెక్టరేట్ ఎన్ఐసీ హాల్ లో ఎస్ఐఆర్ ప్రక్రియపై మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో గతంలో 880 పోలింగ్ కేంద్రాలు ఉండగా ప్రస్తుతం 910 కేంద్రాల పరిధిలో ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. 2002 నాటి ఓటర్ల జాబితాను ప్రామాణికంగా తీసుకుని ప్రస్తుత జాబితాను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. మ్యాపింగ్ కాని 13,216 మంది, అనామలీస్ జాబితాలో 1,02,635 మంది..మొత్తం 1,15,851 మంది ఓటర్లను గుర్తించి గత రెండు రోజులుగా నోటీసులు జారీ చేస్తున్నామని వెల్లడించారు.నోటీసులు అందిన ఓటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఇది ఓటు తొలగింపు కాదని, కేవలం ధ్రువీకరణ ప్రక్రియ మాత్రమేనని స్పష్టం చేశారు. నోటీసు అందుకున్న వారు ఎన్నికల సంఘం సూచించిన 12 రకాల పత్రాల్లో ఏదైనా సమర్పించి అర్హత నిరూపించుకోవాలని, సందేహాలుంటే బీఎల్వోలను సంప్రదించాలని సూచించారు.ప్రజలకు వాస్తవ సమాచారం చేరవేయడంలో మీడియా పాత్ర కీలకమని, అసత్య ప్రచారాలకు తావులేకుండా చూడాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటును కాపాడటమే లక్ష్యమని తెలిపారు.

## మనియార్పల్లి ప్రాథమిక పాఠశాలలో
# విద్యార్థులకు ఉచిత యూనిఫారంల పంపిణీ

కోహీర్ ఆగస్టు 22 (వుదయం ప్రతినిధి)



కోహీర్ మండలం పరిధిలోని మనియార్ పల్లి గ్రామంలోని స్థానిక ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాలలో.సర్పంచ్ బ్యాగారి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో, తన చేతుల మీదుగా విద్యార్థులకు యూనిఫారాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాజ్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక నిధులు కేటాయిస్తోందని ఆయన తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతోందని పేర్కొన్నారు.విద్యార్థుల ఆరోగ్య రక్షణ కోసం పోషకాహారంతో కూడిన భోజనాన్ని ప్రభుత్వం అందిస్తోంది. తెలిపారు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది.ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు మరియు మౌలిక వసతులు కల్పిస్తోంది.ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాలను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.విద్యతోనే సమాజంలో గొప్ప గుర్తింపు లభిస్తుందని సర్పంచ్ స్పష్టం చేశారు.పాఠశాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు కలిసికట్టుగా కృషి చేయాలన్నారు.ప్రభుత్వ బడులను బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు. సి.ఏ పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. యూనిఫారాలు అందుకున్న విద్యార్థులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.



## వరుస దొంగతనాలకు పాల్పడుతున్న
# ఇద్దరు నిందితుల అరెస్ట్

- నిందితులను రిమాండ్‌కు తరలించిన కోహెడ పోలీసులు

కోహెడ ఆగస్టు 22: (వుదయం ప్రతినిధి )

సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలో గత నెల రోజులుగా వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను కోహెడ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కోహెడ మండల కేంద్రానికి చెందిన పెసరు పర్శరాములు, వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన రేగుల శ్రీనివాస్ కలిసి రాత్రి వేళల్లో ఇళ్లను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్నట్లు పోలీసులు తెలిపారు.పోలీసుల వివరాల ప్రకారం.. గుండారెడ్డిపల్లి, బస్వాపూర్, కోహెడ గ్రామాల్లో రాత్రి సమయంలో ఇళ్ల తాళాలు పగులగొట్టి బంగారం, వెండి వస్తువులతో పాటు నగదును దొంగిలించినట్లు నిందితులపై ఆరోపణలు ఉన్నాయి. వరుస చోరీలపై దర్యాప్తు చేపట్టిన కోహెడ పోలీసులు నిందితుల కదలికలపై నిఘా ఏర్పాటు చేశారు.ఈ క్రమంలో శనివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ధర్మసాగర్‌పల్లి రోడ్డులోని కోహెడ చెరువు కట్ట వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా వరుస దొంగతనాలకు సంబంధించిన వివరాలు వెలుగులోకి వచ్చినట్లు పోలీసులు తెలిపారు. నిందితుల వద్ద నుంచి రెండు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అనంతరం నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. వరుస చోరీల కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన కోహెడ ఎస్ఐతో పాటు హెడ్ కానిస్టేబుల్ సంపత్, కానిస్టేబుళ్లు రవి నాయక్, జీవన్‌లను హుస్నాబాద్ సీఐ అభినందించారు.ప్రజలు రాత్రి వేళల్లో ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు.

# పెండింగ్ పెన్షన్ దరఖాస్తులను త్వరితగతిన అప్ లోడ్ చేయండి



- మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్

నారాయణపేట ఆగస్టు 22 (వుదయం ప్రతినిధి)

నారాయణపేట మున్సిపల్ పరిధిలోని వివిధ కేటగిరీలకు చెందిన పెన్షన్ దరఖాస్తులను క్షుణంగా పరిశీలించి వెంటనే అప్ లోడ్ చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్ సిబ్బందికి సూచించారు. పెన్షన్ దరఖాస్తులపై శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో వివిధ క్యాటగిరీలకు చెందిన పెన్షన్ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి సంబంధించిన ధ్రువపత్రాలను పూర్తిస్థాయిలో పరిశీలించి అప్ లోడ్ చేయాలని సూచించారు. అంతేకాక ఇప్పటివరకు 588 దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసినట్లు, మరో 126 దరఖాస్తులను అప్‌లోడ్ చేయాల్సి ఉన్నట్లు తెలిపారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన అప్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తులను స్వయంగా పరిశీలించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పెన్షన్ దరఖాస్తులకు ఆగస్టు 31 చివరి తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని నారాయణపేట పట్టణంలోని అర్హులైన పౌరులందరూ గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చేదెక్కుతున్న చక్కెర



- ఏం కొనేటట్టు లేదు ఏం తినేటట్టు లేదు.

కల్వకుర్తి ఆగస్టు 22 (వుదయం ప్రతినిధి)

దాదాపు గత ఏడు సంవత్సరాలుగా స్థిరంగా ఉన్న చక్కెర ధర నేడు చేదెక్కిస్తుంది. గతం నుండి 40 రూపాయలకు కేజీ లభించే చక్కెర నేడు దాదాపు రెండింతలు కావస్తుంది. అదేవిధంగా జొన్నలు 80 రూపాయలకు చేరింది. ఇలా చెప్పుకుంటూ పోతే ఆదాయం పెరగడం లేదు గాని ఖర్చులు అమాంతం ఆకాశాన్ని అంటడం ఆందోళన కలిగిస్తున్నాయని

ఏం కొనేటట్టు లేదు ఏం తినేటట్టు లేదు అంటూ మధ్యతరగతి వారు లబోదిబోమంటున్నారు.కిరాణా సరుకులు నుండి కూరగాయల ధరలు విద్యార్థులకు ఫీజులు, స్కూల్ యూనిఫార్మ్స్, పుస్తకాలు కాపీలు స్టేషనరీ అంటూ ఒకటి ఏంటి అన్ని ఆకాశాన్ని అంటుతున్నాయి. గతంలో యుద్ధం కారణంగా క్రూడ్ ఆయిల్ పెరిగిందని పెట్రోల్, డీజిల్ ,గ్యాస్, కేంద్ర ప్రభుత్వం పెంచి కూర్చున్నది. కాగా ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో ధరలు తగ్గిన దేశంలో ఇంధనం ధర తగ్గకపోవడం మధ్యతరగతికి నడ్డి మీద ఒడ్డిచ్చినట్టు అయ్యింది. ప్రభుత్వాలు ఏదో గారడి చేస్తుంది తప్పితే ధరలు నియంత్రణ చేయడంలో విఫలం అయిందనేది జగమెరిగిన సత్యం. పార్లమెంట్ ఎన్నికల ముందు బియ్యం 40 రూపాయలు చేరగానే 26 రూపాయలకు కేజీ చొప్పున సూపర్ మార్కెట్లలో లభ్యమవుతాయని అప్పట్లో కొన్ని రోజులు హడావిడి చేసిన ఇప్పుడు 70 కి చేరిన ఉలుకు పలుకు లేని ప్రభుత్వాలపై మధ్యతరగతి మండిపోతుంది. అమ్మ పోతే అడవి కొనబోతే కొరివి అన్న చందంగా రైతుల పంటలను బడా వ్యాపారులు తక్కువ ధరలకు సేకరించి గోదాములలో నిల్వ ఉంచి ధరలు పెంచేస్తున్న ప్రభుత్వాలు అధికారపీఠంపైనే వారి దృష్టి కేంద్రీకరిస్తున్నారు. గతంలో విజిలెన్స్ తనిఖీలంటూ స్టాక్ పాయింట్ల గోదాములను సీజ్ చేసేవారు. కాగా ప్రస్తుత కాలంలో అలాంటివి కనుమార్గయ్యాయి.ప్రస్తుత 2.0 జీవితంలో అత్యవసరమైన అంబులెన్స్ కంటే ఎక్కువ గా అవసరపడే చరవాణి సేవలను పునఃరుద్ధరించుకోవడానికి కుటుంబంలో నలుగురు ఉంటే 1500 మించిపోతున్నాయి. ఈ విషయంపై పార్లమెంటు సాక్షిగా ఈ అంశాన్ని లేవనెత్తిన నాయకుడిని పార్టీలో కలుపుకొని నోరు మెదపకుండా చేయడం చాణిక్య రాజకీయమేనని తెలుస్తుంది. అసలు కొన్ని విషయాలు చర్చకు వస్తే 60 లక్షల నుండి 70 లక్షలు ఖర్చు చేసి ఒక ఇల్లు కొంటే సంవత్సరానికి టాక్స్ కట్టాలి, దాదాపు 10000 ఖర్చుపెట్టి తాగడానికి మంచినీరు కనెక్షన్ తీసుకుంటే దానికి నెలకు ట్యాక్స్ కట్టాలి. ఇలా చెప్పుకుంటూ పోతే మన జీవితంలో సొంతం అనేది ఏదైనా ఒకటన్న ఉందా అనిపించడం సహజమే.కాగా ఇప్పటికైనా ధరలు నియంత్రణలో ఉంచేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని లేకపోతే గతంలో డైనోసర్లు ఉండేవి అని ఇప్పుడు ఎలా చెప్పుకుంటున్నామే ఒకప్పుడు మధ్యతరగతి వాడు కూడా ఉండేవాడని చెప్పుకోవాల్సి వస్తుందేమో.

# లొంక హనుమాన్ దర్శించుకున్న పీసీసీ సభ్యులు కే. శ్రీనివాస్



వుదయం మనూర్ తేదీ

మానూర్,మండలం దోవూరు గ్రామ సమీపంలోని,ప్రసిద్ధ లొంక,హనుమాన్ ఆలయంలో,కమలాపూర్ గ్రామానికి చెందిన ,యువనేత దత్తు రెడ్డి దంపతులు,శనివారం, సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు, అన్నదాన కార్యక్రమాన్ని,ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమంలో, తెలంగాణ పీసీసీ సభ్యులు కే. శ్రీనివాస్,గారు పాల్గొని శ్రీ లొంక,హనుమంతుడిని,దర్శించుకుని ప్రత్యేక,పూజలు చేశారు.అనంతరం దత్తు రెడ్డి,పీసీసీ సభ్యులు కే. శ్రీనివాస్ గారిని శాలువాతో, ఘనంగా, సన్మానించారు.ఈ"కార్యక్రమంలో,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్, ఉపాధ్యక్షులు,శివకాంత్ పటేల్,సర్పంచ్ భరత్ పటేల్,పండరి పటేల్, జ్ఞానేశ్వర్,బుసి రెడ్డి, కొండల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీవీఅర్ ఐటీ లో ఘనంగా చంద్రప్రస్థాన్ 2026 వేడుకలు

హత్నూర వుదయం ప్రతినిధి:



జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకుని నర్సాపూర్‌లోని బి.వి. రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (BVRIT) లో రెండు రోజులపాటు చంద్రప్రస్థాన్ 2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ బేసిక్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్, SEDS LaunchPad404 Student Space Club ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు అంతరిక్ష సాంకేతికత, గ్రహాల అన్వేషణ, ఎంబెడెడ్ సిస్టమ్స్, భూ వ్యవస్థల శాస్త్రంపై అవగాహన కల్పించారు.

కార్యక్రమంలో సాంకేతిక క్విజ్‌లు, విజువల్ ఛాలెంజ్‌లు, ESP32 ఆధారిత స్వయంప్రేరిత గ్రహ ల్యాండర్ పేలోడ్ ప్రోటోటైపింగ్ వంటి పోటీలను నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సాంకేతిక ప్రతిభను ప్రదర్శించారు.రెండో రోజు INCOIS, హైదరాబాద్‌కు చెందిన ScientistF డా. వెంకట్ శేషు రెడ్డెం “సముద్రాలు, వాతావరణం మరియు జీవం మధ్య పరస్పర సంబంధాలు” అనే అంశంపై నిపుణుల ఉపన్యాసం అందించారు. సముద్ర పరిశీలన, వాతావరణ అధ్యయనాలు, సముద్ర జీవావరణ వ్యవస్థలు, భూ వ్యవస్థల పర్యవేక్షణలో ఆధునిక సాంకేతికతల ప్రాధాన్యతను వివరించారు. అనంతరం విద్యార్థులతో ప్రశ్నోత్తర కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమం ముగింపులో వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసి, ముఖ్య అతిథిని సత్కరించారు. BVRITలో శాస్త్రీయ ఆలోచన, ఆవిష్కరణలు, అనుభవపూర్వక అభ్యసనం, అంతరశాఖ పరిశోధనలను ప్రోత్సహించేందుకు చంద్రప్రస్థాన్ 2026 వేదికగా నిలిచింది.

ఈ కార్యక్రమంలో ఈసీఈ విభాగాధిపతి డా. బి.ఆర్. సంజీవ రెడ్డి, అన్ని విభాగాల అధిపతులు, డీన్లు, అధ్యాపకులు, విద్యార్థులతో పాటు అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ బి. బాపి రాజు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ TLN సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుల దేవత తుల్జా భవాని అమ్మవారి గుడికి పెయింటింగ్

వుదయం న్యూస్ శివ్వంపేట ఆగస్ట్ 22



మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని దొంతి గ్రామంలోని ఎస్సీ కాలనీ జాంబవంతులు అయినటువంటి వారి కులదేవత తుల్జా భవాని అమ్మవారి ఆలయానికి. రంగులు వేయించాలని దొంతి గ్రామానికి చెందిన సంఘ సేవకులు బి.ఆర్.ఎస్ మండల పార్టీ కార్యదర్శి బుద్ధుల బిక్షపతిని కోరగా. వెంటనే ఆయన స్పందించి ఎస్సీ కాలనీలో కొలువుతీరి నిత్యం దర్శనమిస్తున్న అమ్మవారికి శ్రావణమాసంలో బోనాల ఊరేగింపు సందర్భంగా తుల్జా భవాని అమ్మవారి ఆలయానికి బుద్ధుల బిక్షపతి తన కష్టార్జితం లో కొంత వెచించి అమ్మవారి ఆలయానికి పదివేల రూపాయలతో కూడిన పెయింటింగ్ వేయించడం జరిగింది. కాలనీవాసులు మాట్లాడుతూ మా కులదేవత తుల్జా భవాని అమ్మవారి ఆలయానికి పెయింటింగ్ చేయించిన ముద్దుల బిక్షపతి కుటుంబం ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగుతూ వారి సహాయం మరందరికో అందించాలని వారికి వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# క్రషర్ కంపెనీలపై అధికారుల పరిశీలన

కంది, ఆగస్టు 22:వుదయం



కంది మండలం ఎర్దనూర్ గ్రామంలో ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తూ క్రషర్ కంపెనీలు నిర్వహిస్తున్నారన్న ఫిర్యాదులపై సంగారెడ్డి ఆర్డీఓ, కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ ) ఈఈ, మైనింగ్ ఏడీలు శనివారం గ్రామంలో పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. నిరుపేదల భూములను క్రషర్ల కోసం వినియోగించడం, నీటి కుంటలను ధ్వంసం చేస్తున్నారన్న ఆరోపణలపై అధికారులు వివరాలను సేకరించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు పంబల్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. నిరుపేదల భూములను చట్టాలకు విరుద్ధంగా క్రషర్ కంపెనీలకు వినియోగించడంపై, అలాగే నీటి కుంటలను ధ్వంసం చేయడంపై సమగ్ర విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన క్రషర్ కంపెనీల అనుమతులను రద్దు చేయాలని అధికారులను కోరారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి నీరుడి శ్రీనివాస్,గ్రామస్తులు బి.శేఖర్, బాలకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎస్ రద్దు కోసం.. ఓపీఎస్ సాధనకై

- ‘చలో హైదరాబాద్’ సభను విజయవంతం చేయాలి

దౌల్తాబాద్, ఆగస్టు 22 (వుదయం):



సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) పునరుద్ధరించాలనే ప్రధాన డిమాండ్‌తో ఈ నెల 23న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న ‘చలో హైదరాబాద్’ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని TSCPSEU గజ్వేల్ డివిజన్ అధ్యక్షుడు వెలుగు నరేందర్ కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానం ఉద్యోగుల పదవీ విరమణ అనంతర ఆర్థిక భద్రతపై ఆందోళన కలిగిస్తోందన్నారు. పాత పెన్షన్ విధానం అమలుతో ఉద్యోగులకు ఆర్థిక, సామాజిక భద్రత లభిస్తుందని పేర్కొన్నారు. ఓపీఎస్ పునరుద్ధరణ జరిగే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రతి సీపీఎస్ ఉద్యోగి, ఉపాధ్యాయుడు ఉద్యమంలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.గజ్వేల్ డివిజన్ పరిధిలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో సభకు తరలిరావాలని కోరారు. గజ్వేల్‌లోని ఐఓసీ గ్రౌండ్ నుంచి మధ్యాహ్నం ఒంటిగంటకు హైదరాబాద్‌కు బస్సులు బయలుదేరుతాయని తెలిపారు. ఉద్యోగులంతా ఈ అవకాశాన్ని వినియోగించుకుని ‘చలో హైదరాబాద్’ సభను విజయవంతం చేయాలని వెలుగు నరేందర్ కోరారు.



# గ్రేటర్ హైదరాబాద్





## వినాయక చవితి ఉత్సవాల నూతన కమిటీ ఏర్పాటు

**బాచుపల్లి, ఆగస్టు 22 ,(వుదయం ప్రతినిధి ),**

నిజాంపేట్ సర్కిల్ కౌసల్య కాలనీలో శ్రీ సిద్ధివినాయక మండపంలో వినాయక చవితి ఉత్సవాల నూతన కమిటీ ఏర్పాటు సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశంలో 17వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్ ముఖ్య అతిథులుగా పాల్గొని నూతన ఉత్సవ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. వారితో పాటు నూతనంగా ఎంపికైన కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు బాధ్యతలు కేటాయించి,

వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు పలు అంశాలపై చర్చించారు.

## స్నేహ చికెన్ షాప్ ను ప్రారంభించిన రంగరాయ ప్రసాద్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 22, (వుదయం ప్రతినిధి ),**

నిజాంపేట్ సర్కిల్ బాచుపల్లి డబల్ బెడ్ రూమ్ వద్ద అశోక్ ఏర్పాటు చేసిన స్నేహ ఫ్రెష్ చికెన్ షాప్ ను సీఎంసి నిజాంపేట్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన చికెన్ అందిస్తూ వ్యాపార అభివృద్ధి సాదించాలని నిర్వాహలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమములో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రదీప్ తాళ్లూరి, బాచుపల్లి డబుల్ బెదురూమ్ అధ్యక్షులు సలీమ్, ట్రేసరార్ హైమద్ భాయ్, రవి, ప్రసాద్,

షాహిన్, సంజన, సుజాత, నర్సింహా, వెంకటేష్, శర్మ, బుజెందర్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలి స్టేడియంలో యువ శౌర్య సేనకు ఘన విజయం

- హై రేంజ్ వరల్డ్ రికార్డు సాధించిన సింగప్పగూడెం విజ్ఞాన్ సాయి
- .మాస్టర్ రవీందర్ యాదవ్ లంటూ

**శంకర్ పల్లి ఆగస్టు 22 (వుదయం)**



గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన ప్రతిష్టాత్మక కార్యక్రమంలో సింగప్పగూడెం విజ్ఞాన్ సాయి యువ శౌర్య సేన అత్యున్నత స్థాయి ప్రదర్శనతో హై రేంజ్ వరల్డ్ రికార్డు సాధించి సత్తా చాటడు .ఈ ఘన విజయంతో సింగప్పగూడెం పేరు మరోసారి మారుమోగింది.ఈ అద్భుత విజయానికి కృషి చేసిన యువ శౌర్య సేన సభ్యులను పలువురు అభినందించారు. యువతలో ప్రతిభను వెలికితీసి, క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు నడిపిస్తున్న మాస్టర్ రవీందర్ యాదవ్ ని ప్రత్యేకంగా అభినందించారు.యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి వారికి సరైన శిక్షణ అందిస్తే అద్భుత విజయాలు సాధించవచ్చని ఈ కార్యక్రమం నిరూపించిందని పలువురు పేర్కొన్నారు. యువ శౌర్య సేన సాధించిన ఈ హై రేంజ్ వరల్డ్ రికార్డు మరింత మంది యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు.ఈ సందర్భంగా పర్వేద వార్డు నంబర్ 1 సభ్యుడు రవీందర్ మాట్లాడుతూ,"యువతలో ప్రతిభకు కొదవలేదు. వారికి సరైన ప్రోత్సాహం, శిక్షణ, మార్గదర్శకత్వం అందిస్తే అంతర్జాతీయ స్థాయిలో కూడా మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురాగలరు. సింగప్పగూడెం విజ్ఞాన్ సాయి మరియు యువ శౌర్య సేన సాధించిన ఈ ఘన విజయం మనందరికీ గర్వకారణం.ఈ విజయానికి కృషి చేసిన మాస్టర్ రవీందర్ యాదవ్ కి, యువ శౌర్య సేన సభ్యులందరికీ హృదయపూర్వక అభినందనలు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.సింగప్పగూడెం విజ్ఞాన్ సాయి, మాస్టర్ రవీందర్ యాదవ్ మరియు యువ శౌర్య సేన సభ్యులకు హృదయపూర్వక అభినందనలు.

## ఘనంగా హైదరాబాద్ లో సస్టెయిన్‌ఎక్స్ 2026 సదస్సు

**హైదరాబాద్ ఆగష్టు 22,(వుదయం ప్రతినిధి ):**



స్థిరమైన అభివృద్ధి, బాధ్యతాయుత నాయకత్వం, భవిష్యత్‌కు సిద్ధమైన సంస్థల నిర్మాణంపై సమగ్ర చర్చలకు వేదికైన సస్టెయిన్‌ఎక్స్ (SustainX) వార్షిక సదస్సు 2026 హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ కౌన్సిల్ (టీఎఫ్ఎంసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో ప్రభుత్వ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, సంస్థల ఉన్నతాధికారులు, నిపుణులు, సామాజిక రంగ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సుస్థిరతను కేవలం పర్యావరణ పరిరక్షణకే పరిమితం చేయకుండా ఏఐ సాంకేతికత, సంస్థాగత నాయకత్వం, మౌలిక వసతులు, సుస్థిర కొనుగోళ్లు, భవిష్యత్ కార్యాలయాలు, ఆరోగ్య రంగం, సీఎస్ఆర్, పౌర సేవలు, సుస్థిర పర్యాటకం వంటి విభిన్న అంశాలపై జరిగిన చర్చలు సదస్సుకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. టీఎఫ్ఎంసీ వ్యవస్థాపక అధ్యక్షుడు మాథల సత్యనారాయణ స్ఫూర్తిదాయక ప్రసంగంతో సదస్సు అధికారికంగా ప్రారంభమైంది.

జీసీసీ కాన్‌క్లేవ్ ప్రత్యేక ఆకర్షణ నిలిచింది. సుస్థిర సంస్థల నిర్మాణంలో జీసీసీల మారుతున్న పాత్ర" అనే అంశంపై విస్తృత చర్చ జరిగింది. హైదరాబాద్‌లో మౌలిక వసతుల భవిష్యత్తుపై పర్యావరణ పరిరక్షణపై ఐఏఎస్ అధికారి, తెలంగాణ ప్రభుత్వ సమాచార సాంకేతికత, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ల (ITE&C) శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టిఅనుదీప్ అభివృద్ధిదారులను ప్రోత్సహిస్తూ ప్రసంగించారు. అలాగే ప్రొక్యూర్‌మెంట్ కాన్‌క్లేవ్‌లో విలువ, మౌలిక వసతుల స్థిరత్వం, సుస్థిర కొనుగోళ్లపై నిపుణులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.ప్రజలు, సాంకేతికత, ఆరోగ్యం, సామాజిక బాధ్యత అంశాలకు ప్రాధాన్యం ఇచ్చారు. నటుడు డాక్టర్ భద్రం, ఆరోగ్య భద్రతపై నిర్వహించిన వన్ లైఫ్ సంభాషణ ప్రేక్షకులను ఆకట్టుకుంది. హెచ్‌ఆర్ కాన్‌క్లేవ్‌లో భవిష్యత్ కార్యాలయాలపై చర్చలు జరిగాయి. కిమ్స్ హాస్పిటల్స్ ప్రతినిధులతో ఆరోగ్య రంగ నాయకత్వంపై ప్రత్యేక సెషన్లు నిర్వహించారు.

**సామాజిక బాధ్యతకు ప్రాధాన్యం**

సీఎస్ఆర్ కాన్‌క్లేవ్‌లో బాధ్యతాయుత నాయకత్వంతో బలమైన సమాజ నిర్మాణంపై చర్చ జరిగింది. సర్వేజన ఫౌండేషన్ కార్యక్రమాలపై ప్రజెంటేషన్‌తో పాటు సామాజిక కార్యక్రమాలపై ప్రత్యేక ప్రసంగాలు జరిగాయి. టీఎఫ్ఎంసీ కేర్స్ ఆధ్వర్యంలో 'సపోర్ట్ ది గర్ల్ చైల్డ్' కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.యాదాద్రి, పోచంపల్లి ప్రాంతాలను సుస్థిర పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసే అవకాశాలపై



కూడా ప్రత్యేక ప్రదర్శనలు జరిగాయి. సాయంత్రం లాయిడ్స్‌కు చెందిన ఎలిజబెత్ ప్రత్యేక ప్రసంగం చేశారు. జీహెచ్ఎంసీ అధికారులు, ట్రాఫిక్ కానిస్టేబుళ్లకు సివిక్ ఎక్స్‌లెన్స్ అవార్డులు ప్రదానం చేయగా, కిమ్స్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో హెల్త్‌కేర్ లీడర్‌షిప్ టాక్ నిర్వహించారు.

సాంకేతికత, సంస్థల అభివృద్ధి, సేవా నాణ్యత, బాధ్యతాయుత వృద్ధి అంశాలపై అనుదీప్ దురిశెట్టి దిశానిర్దేశం చేశారు. సదస్సు ముగింపు సందర్భంగా వ్యాపార ప్రదర్శనలు, నెట్‌వర్కింగ్ జోన్లు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఫ్యూజన్ డ్యాన్స్ ప్రదర్శన ఆకట్టుకున్నాయి.ప్రభుత్వ విధానాలు, పరిశ్రమ, సాంకేతికత, మౌలిక వసతులు, ఆరోగ్యం, సీఎస్ఆర్, పౌర సేవలు, పర్యాటకం వంటి రంగాలను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా సుస్థిర ఆలోచనలను కార్యాచరణాత్మక భాగస్వామ్యాలుగా మార్చడమే సస్టెయిన్‌ఎక్స్ 2026 ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.



## ఎస్సీ–ఎస్టీ జేఏసీ సమావేశం ఈనెల 26న

- మూడేళ్ల క్రితం హామీలు ఇచ్చిన అదే KVR గ్రౌండ్‌లో సమావేశం

**చేవెళ్ల,ఆగస్టు22(వుదయం)**

చేవెళ్ల మున్సిపాలిటీలోని KVR గ్రౌండ్‌లో ఎస్సీ-ఎస్టీ డిక్లరేషన్ సభ నిర్వహించి మూడేళ్లు పూర్తవుతున్నా హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని శనివారం ఎస్సీ-ఎస్టీ జేఏసీ నాయకులు ఆరోపించారు

.ఎస్సీ-ఎస్టీల సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో అదే KVR గ్రౌండ్‌లో ఈనెల 26న ఎస్సీ-ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశ ఏర్పాట్లను బొంకూరి సురేందర్ మాదిగ, కండేల వెంకటేష్, గంగయ్య, కండేల వెంకటేశ్వరరావు,బ్యాగరి సుదర్శన్, ఎరుకల వెంకటేష్ తదితరులు పరిశీలించారు.డిక్లరేషన్ హామీల అమలు, ఎస్సీ-ఎస్టీల హక్కులు, సంక్షేమం, పెండింగ్ సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై సమావేశంలో చర్చించనున్నట్లు నాయకులు తెలిపారు. ఎస్సీ-ఎస్టీ సంఘాల నాయకులు, యువత, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం

## అమీన్పూర్‌ను అభివృద్ధికి ఆదర్శంగా తీర్చిదిద్దుతాం, రూ.8.19 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- కాలనీల్లో పర్యటించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్
- మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**అమీన్పూర్, ఆగష్టు 22, వుదయం**







అమీన్పూర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీని ప్రణాళికాబద్ధమైన అభివృద్ధితో ఆదర్శ కాలనీలుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, కాలనీల్లో నెలకొన్న ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తాము, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల సమన్వయంతో ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు.శనివారం అమీన్పూర్ డివిజన్ పరిధిలోని రాజేంద్ర రెడ్డి కాలనీ, సాయి అంబిక కాలనీ, పిఎన్ఆర్ కాలనీ, నరేంద్ర నగర్ కాలనీ, సాయిరామ్ ఎంక్లేవ్, శంకర్ గ్రీన్ హోమ్స్, బృందావన్ టీచర్స్ కాలనీ, నవ్య నందనవనం కాలనీ, నరేగూడెం రాజీవ్ గృహకల్ప కాలనీలలో పర్యటించిన ఎమ్మెల్యే జిఎంఆర్.. మొత్తం రూ.8.19 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, అంతర్గత మురుగు నీటి కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఆయా కాలనీల్లో ప్రజలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులతో ఎమ్మెల్యే నేరుగా సమావేశమై స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సీసీ రోడ్లు, యూజీడీ, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం తదితర సమస్యలపై చర్చించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**ప్రతి ఇంటికీ తాగునీరు అందించడమే లక్ష్యం..**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. అమీన్పూర్ పరిధిలో దశాబ్దాలుగా కొనసాగుతున్న మంచినీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించామని తెలిపారు. ఇప్పటికే అనేక ప్రాంతాలకు తాగునీటి సరఫరా అందిస్తున్నామని, కొత్తగా ఏర్పడుతున్న కాలనీలకు సైతం తాగునీటిని అందించేందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేసినట్లు వెల్లడించారు.

**ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు చర్యలు**

కాలనీల్లోని ప్రభుత్వ స్థలాలు, పార్కులు ఆక్రమణలకు గురికాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు పార్కుల అభివృద్ధి, పచ్చదనం పెంపుపై దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా అవసరమైన మేరకు అదనపు సిబ్బందిని నియమించి, నిరంతర పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

**పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా మౌలిక వసతులు**

అమీన్పూర్‌లో వేగంగా విస్తరిస్తున్న నూతన కాలనీల కారణంగా విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా నూతన సబ్‌స్టేషన్ల ఏర్పాటు, అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు వంటి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నామని చెప్పారు.

**అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అవసరం**

ప్రాంత అభివృద్ధిలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే జిఎంఆర్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజలు పర్యవేక్షిస్తూ, వాటి నాణ్యతపై సూచనలు ఇవ్వాలని కోరారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేస్తూ, అవసరమైన చోట నిధులు సమకూర్చేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు.అమీన్పూర్‌లో అభివృద్ధి ఒక నిరంతర ప్రక్రియ అని, ప్రతి కాలనీలో మౌలిక వసతులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అమీన్పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, డిఈ వెంకటరమణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి, గోపాల్, మల్లేష్, కృష్ణ, రాములు, బిజిలి రాజు, జగదీష్, బాలరాజు, చంద్రశేఖర్, యూసుఫ్, మల్లేష్, బాల్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- సర్పంచ్ వడ్ల సుజాత నరసింహ చారి
- పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరం
- వర్షా కాల వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**శంకర్‌పల్లి ఆగస్టు 22 (వుదయం)**

ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని శంకర్‌పల్లి మండలం మహారాజ్‌పేట్ గ్రామ సర్పంచ్ వడ్ల సుజాత నరసింహ చారి పేర్కొన్నారు.శనివారం మహారాజ్‌పేట్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో చేవెళ్ల పట్నం మహేందర్‌రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ కాలేజ్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను అందించారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఇలాంటి వైద్య శిబిరాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని సర్పంచ్ తెలిపారు.ప్రజలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకొని తగిన జాగ్రత్తలు పాటించాలని సర్పంచ్ వడ్ల సుజాత నరసింహ చారి సూచించారు. అనారోగ్య సమస్యలు వచ్చిన తర్వాత వైద్యం చేయించుకోవడం కంటే ముందుగానే ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవడం మంచిదని పేర్కొన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో వివిధ రకాల వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జ్వరం, జలుబు, దగ్గు, ఇతర అనారోగ్య లక్షణాలు కనిపించినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని తెలిపారు.ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచ్ సూచించారు. ప్రతిరోజూ కాచి చల్లార్చిన నీటిని తాగాలని, ఆహారం విషయంలో కూడా పరిశుభ్రత పాటించాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు గ్రామ పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం భవిష్యత్తులో కూడా ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించేందుకు కృషి చేస్తామని ఆమె పేర్కొన్నారు.పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రి ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు అనేక రకాల వైద్య సేవలు అందించడం అభినందనీయమని సర్పంచ్ పేర్కొన్నారు. వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు వైద్యులు పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు, సలహాలు అందించారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మీ శ్రీనివాస్, వార్డు సభ్యులు హరి ముదిరాజ్, కడకంచి లక్ష్మణ్, తూర్పాటి కలమ శ్రీనివాస్, విజయలక్ష్మి, ఆసుపత్రి వైద్యులు, విద్యార్థులు, సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



**IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE CUM VI ADD. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS MEDCHAL MALKAJGIRI DISTRICT. AT:MEDIPALLY**
**S.O.P. No. 586 of 2026**

**Between :**
Pinnoji Jayalakshmi and others .....Plaintiffs
**AND**
Tahsildar Uppal Mandal and all concerned ......Defendants
**To:**
All Concern
Please take notice that Pinnoji Jayalakshmi, Pinnoji Goutham, Pinnoji Prashanth, and Pinnoji Divya have filed suit to declare them, the legal heirs of Late Pinnoji Chandrakanth resident of H.No. 11-7-8/270, Ambedkar Nagar Colony, Huda Complex, Saroornagar Ranga Reddy Dist., Taking note of the same, the Hon'ble Court issued notice to all concerned by way of paper publication. Therefore, as per order of the Hon'ble Court, this notice is published, inviting all concerned, if anyone is interested, appear in the above Court on 9-10-2026 at 10:30 am, in case no one is appear in person, or through an Advocate, the said case will be heard and decided by setting you exparte.
(By Order Of The Court)
**Sd/- R. M. Vishwakarma,**
**Advocate Office 12-1-368/2, Road No. 2, Indraprastha Colony, GSI, Anand Nagar GSI, Bandlaguda, Nagole, Hyderabad-68.**




### ద్వేషాన్ని ఎదుర్కొంటున్న అమెరికా

"మాతో అమెరికా యుద్ధంలో ఎవరు గెలిచారో అందరికీ తెలుసు. మేం ఇప్పుడు బలమైన, గౌరవప్రదమైన స్థితిలో ఉన్నాం. ఇక, యుద్ధాన్ని ముగించడం మంచిది. ఇరాన్ గెలుపును యావత్ ప్రపంచం గుర్తించింది. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించి అమెరికా మా స్కూళ్లను, ఆసుపత్రులను మౌలిక సదుపాయాలను ధ్వంసం చేసింది. ఒక దేశ సార్వభౌమాధికార పరిధిలో పనిచేస్తున్న బ్యాంకులు, సంస్థలు, విమానాశ్రయాలు.. ఇతర దేశాలతో వాణిజ్యం చేయకూడదని నిరోధించే హక్కు అమెరికాకు లేదు. ప్రపంచం నలుమూలల నుంచి ఆ దేశం ద్వేషాన్ని ఎదుర్కొంటోంది"

**- మసూద్ పెజెష్కియాన్, ఇరాన్ అధ్యక్షుడు**

## వే'మన' పద్యం

తనువ దెవరి సొమ్ము తనదని పోషించి
ద్రవ్య మెవరిసొమ్ము దాచుకొన గ
ప్రాణ మెవరిసొమ్ము పారిపోవక నిల్వ
విశ్వదాభిరామ! వినుర వేమ!



## సంపాదకీయం

# విద్యుత్ భారాలకు రంగం సిద్ధం?

రాష్ట్రంలో విద్యుత్ భారం పెంచేందుకు రంగం సిద్ధమవుతోందా? స్మార్ట్ మీటర్ల ఏర్పాటు అందులో భాగమేనా? ఇటీవల జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే ఈ అనుమానాలు నిజమనిపిస్తున్నాయి. తాజాగా టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ జి. జితేష్ వి. పాటిల్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటు, వాటి వ్యయాన్ని వినియోగదారుల నుంచే విడతలవారీగా వసూలు చేసే అంశంపై చేసిన ప్రకటనలు ఈ సందేహాలకు మరింత బలం చేకూరుస్తున్నాయి. సాంకేతిక ఆధునీకరణ పేరుతో మొదలయ్యే ఈ ప్రక్రియ చివరికి విద్యుత్ బిల్లుల భారాన్ని పెంచే దిశగా సాగుతుందా? స్మార్ట్ మీటర్ల వెనుక కేవలం వినియోగాన్ని కొలిచే ఉద్దేశమే ఉందా? లేక విద్యుత్ పంపిణీ రంగాన్ని క్రమంగా ప్రయివేటు సంస్థలకు తెరవడానికి అవసరమైన మౌలిక వ్యవస్థను సిద్ధం చేస్తున్నారా? ఎందుకంటే, విద్యుత్ అంటే ఏ ఒక్కదానికో ముడిపడిన సమస్య కాదు, అది ప్రపంచాన్నే ప్రభావితం చేస్తుంది.

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న విద్యుత్ రంగ సంస్కరణలను ఈ పరిణామాలతో కలిపి చూస్తే అసలు చిత్రం కొంత స్పష్టమవుతుంది. 2025 విద్యుత్ సవరణ ముసాయిదా చట్టం విద్యుత్ టారిఫ్‌లు సరఫరా వ్యయాన్ని ప్రతిబింబించాలని, కొన్ని రంగాలకు లభిస్తున్న క్రాస్ సబ్సిడీలను ఐదేళ్లలో తొలగించాలని ప్రతిపాదిస్తోంది. అదే సమయంలో ఒకే ప్రాంతంలో ప్రభుత్వ, ప్రయివేటు డిస్కమ్‌లు పోటీ పడేందుకు, ఒక డిస్కమ్ నెట్‌వర్క్‌ను మరొకటి ఉపయోగించు కునే అవకాశాన్ని కల్పిస్తోంది. కేంద్రం దీన్ని 'పోటీ', 'నాణ్యమైన సేవలు'గా ప్రచారం చేస్తోంది. కానీ విద్యుత్ రంగంలో పోటీ అంటే ప్రజలకు చౌక విద్యుత్ అందుతుందన్న హామీ ఎక్కడుంది? లాభదాయకమైన పారిశ్రామిక, వాణిజ్య వినియోగ దారుల కోసం ప్రయివేటు డిస్కమ్‌లు పోటీ పడితే, అధిక వ్యయం ఉన్న గ్రామీణ ప్రాంతాలు, చిన్న వినియోగదారులు, పేద కుటుంబాలకు సేవల బాధ్యత ఎవరిది? క్రాస్ సబ్సిడీలను క్రమంగా తొలగిస్తే ఆ లోటును ఎవరు భర్తీ చేస్తారు? కేంద్రం మాత్రం రైతులు, పేదలకు సబ్సిడీ కొనసాగుతుందని చెబుతోంది. కానీ, ఆ సబ్సిడీని రాష్ట్ర బడ్జెట్ నుంచే భరిం చాల్సి ఉంటుంది. అంటే కేంద్రం సంస్క రణల నిర్ణయం తీసుకుని, ఆర్థిక బాధ్యతను రాష్ట్రాలపైకి నెట్టే అవకాశం ఉంది. ఇక్కడే స్మార్ట్ మీటర్ల ప్రాధాన్యం పెరుగుతోంది. స్మార్ట్ మీటర్ సాంకేతికంగా మెరుగైన పరికరమే కావచ్చు. కచ్చితమైన రీడింగ్, వినియోగ పర్యవేక్షణ, విద్యుత్ నష్టాల గుర్తింపు వంటి ప్రయోజనాలు ఉండొచ్చు. కానీ, ఎవరికి ప్రయోజనం చేకూరుతుంది, ఎవరు ఖర్చు భరిస్తారు? అన్నది అసలు ప్రశ్న. వినియోగదారుడే మీటర్ ఖర్చును విడతల వారీగా చెల్లించాల్సి వస్తే, ఉచితంగా లేదా సబ్సిడీతో అందే సేవలోకి మరో ఖర్చు చేరినట్టే కాదా? ఇంకా ఆందోళన కలిగించే అంశం ప్రీపెయిడ్ విధానం. కేంద్రం ఆర్‌డీఎస్‌ఎస్ కింద భారీ స్థాయిలో స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ప్రోత్సహిస్తోంది. విద్యుత్ వినియోగానికి ముందే చెల్లించే విధానం విస్తరించినప్పుడు, డబ్బు లేని కుటుంబానికి విద్యుత్ వినియోగం ఎలా ఉంటుంది? ఇప్పటివరకు నెలాఖరులో బిల్లు చెల్లించే కుటుంబం రేపు ముందుగానే డబ్బు జమ చేయాల్సి వస్తే అది సామాన్యులపై ఆర్థిక ఒత్తిడిని పెంచదా? సాంకేతికత పేరుతో విద్యుత్ హక్కును 'చెల్లించే సామర్థ్యం'తో ముడి పెట్టడం ఎంతవరకు సమర్థనీయం? ఈ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత కూడా తక్కువ కాదు. కేంద్రం ఏం చెబితే అది అమలు చేయడం మాత్రమే రాష్ట్ర ప్రభుత్వ పని కాదు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడటం కూడా దాని రాజ్యాంగబద్ధ బాధ్యత. స్మార్ట్ మీటర్ల ఖర్చును వినియోగదారుల నుంచి వసూలు చేయాలంటే ముందుగా ప్రజలకు పూర్తి వివరాలు వెల్లడించాలి. మీటర్ ధర ఎంత? నిర్వహణ ఖర్చెంత? ఎన్ని సంవత్సరాలు వసూలు చేస్తారు? ప్రీపెయిడ్ విధానం తప్పని సరా? డబ్బు అయిపోతే సరఫరా నిలిపేస్తారా? పేదలు, రైతులకు రక్షణ ఏమిటి? వీటన్నింటికీ స్పష్టమైన సమాధానాలివ్వాలి. విద్యుత్ సంస్కరణల పేరుతో ప్రజలపై భారం మోపడం ఎంతటి ప్రమాదానికి దారితీస్తుందో ఉమ్మడి ఏపీలో జరిగిన బషీర్‌బాగ్ ఘటన చరిత్ర చెబుతోంది. పెంచిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా 2000 ఆగస్టు 28న జరిగిన 'చలో అసెంబ్లీ' సందర్భంగా బషీర్‌బాగ్‌లో పోలీసులు జరిపిన కాల్పుల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. అప్పటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వ హయాంలో జరిగిన ఆ ఘటన విద్యుత్ భారానికి వ్యతిరేక ప్రజాఉద్యమంలో చెరగని ముద్ర వేసింది. దీన్ని పాలకులు మర్చిపోతే ఎలా? అప్పుడు చార్జీల పెంపు ప్రత్యక్షంగా కనిపించింది. ఇప్పుడు సంస్కరణలు, స్మార్ట్ మీటర్లు, ప్రీపెయిడ్ విధానం, ఖర్చు ఆధారిత టారిఫ్, ప్రయివేటు పోటీ వంటి పదాల వెనుక మార్పులు వస్తున్నాయి. వాటి అసలు ప్రభావం బిల్లులో కనిపించిన తర్వాత ప్రజలు ప్రశ్నించే పరిస్థితి రాకూడదు. విద్యుత్ వ్యవస్థ ఆధునీకరణ అవసరమే. కానీ, ఆ పేరుతో ప్రజల జేబులు ఖాళీచేసి, ప్రయివేటు సంస్థల ఖాతాలు నింపే సంస్కరణల్ని మాత్రం ప్రజాప్రయోజనం అనలేం.

### రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# సామాన్యుడు బతికేదెలా?




చమురు ధరలు పెరిగితే దాని ప్రభావం కేవలం పెట్రోల్, డీజిల్‌కే పరిమితం కాదు. రవాణా ఖర్చులు పెరగడంతో నిత్యావసర వస్తువులు, కూరగాయలు, ఆహార పదార్థాల ధరలు కూడా పెరుగుతాయి. ఇప్పటికే పెరుగుతున్న ద్రవ్యోల్బ ణంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. రిజర్వ్ బ్యాంక్ గణాంకాల ప్రకారం ఆహార ద్రవ్యోల్బణం 5.33 శాతానికి చేరిన పరిస్థితుల్లో కూరగాయల ధరలు కూడా అధిక స్థాయిలో కొనసాగు తున్నాయి. ఆదాయాలు పెరగకపోగా ఖర్చులు పెరగడంతో ప్రజల కొనుగోలుశక్తి తగ్గి జీవన ప్రమాణాలు దిగజారు తున్నాయి. ఇదే సమయంలో దేశంపై పెరుగుతున్న అప్పుల భారం మరో ఆందోళనకర అంశంగా మారింది. కేంద్ర ప్రభుత్వం 2021లో వెల్లడించిన గణాంకాల ప్రకారం అప్పు రూ.138.66 లక్షల కోట్లు ఉండగా, కేవలం ఐదేళ్లలో మరో రూ.62.5 లక్షల కోట్ల అప్పు పెరిగి మొత్తం రూ.201.17 లక్షల కోట్లకు చేరిందని గణాంకాలు పేర్కొంటున్నాయి. అంటే సగటున ప్రతి భారతీయుడి తలపై సుమారు రూ.1.36 లక్షల అప్పు భారం ఉన్నట్లవుతోంది. అభివృద్ధి పేరుతో తీసుకుంటున్న ఈ రుణాల్లో గణనీయమైన భాగం వడ్డీల చెల్లింపులకే వెచ్చించాల్సి వస్తుండటంతో ప్రభుత్వ ఖజానాపై భారం పెరుగుతోంది. రుణాలు తీసుకుని సంపద, ఉద్యోగాలు, ఉత్పాదక రంగాలు పెరగాల్సిన చోట అవి ప్రజల జీవితాలను మెరుగుపరచకపోతే భవిష్యత్ తరాలపై మరింత రుణభారం పడే ప్రమాదం ఉంది. దేశ ఆర్థికాభివృద్ధి గణాంకాలు ఒకవైపు ఆశాజనకంగా చూపుతున్నప్పటికీ, సామాన్యుల వాస్తవ పరిస్థితులు మరో విధంగా ఉన్నాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు తగ్గడం, ఖాళీ ప్రభుత్వ పోస్టులు భర్తీ కాకపోవడం, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాలు పెరగడం యువతలో ఆందోళన కలిగిస్తోంది. ప్రతి ఏటా పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు కల్పిస్తా మన్న హామీలకు అనుగుణంగా అవకాశాలు లభించకపోవడంతో యువత నిరాశకు గురవుతోంది. ఉద్యోగాల కోసం పోరాడుతున్న విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు వారిపై కఠిన చర్యలకు దిగడం ప్రజాస్వామ్య వ్యవస్థలో చర్చనీయాంశంగా మారుతోంది. మరోవైపు ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడి వ్యవసాయ రంగంపై కూడా తీవ్ర ప్రభావం పడుతోంది. నీటి నిల్వలు తగ్గిపోవడం, సాగునీరు, తాగునీటి సమస్యలు, వర్షాలపై ఆధారపడిన రైతుల్లో ఆందోళన పెరగడం భవిష్యత్ ఆహార భద్రతపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ముడి చమురు ధరల పెరుగుదల, ట్రంప్ సుంకాలు, కార్పొరేటీకరణ ప్రభావంతో అసంఘటిత కార్మికుల పరిస్థితి మరింత దయనీయంగా మారుతోంది. నిరుద్యోగం పెరుగుతుండగా వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు కూడా అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. కృత్రిమ మేధ ప్రభావంతో సాఫ్ట్‌వేర్ రంగంలో కూడా ఉద్యోగాలపై ఆందోళనలు పెరుగుతున్నాయి. ప్రజల కొనుగోలు శక్తి తగ్గడంతో వాహనాల విక్రయాలు, రియల్ ఎస్టేట్ వంటి రంగాల్లో కూడా మందగమనం కనిపిస్తోంది. ఒకప్పుడు వేగంగా పెరిగిన టూవీలర్ అమ్మకాల వృద్ధి రేటు 10.7 శాతం నుంచి 3.5 శాతానికి పడిపోవడం ప్రజల కొనుగోలు శక్తి పరిస్థితిని సూచిస్తోంది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వాలు వ్యవసాయ, పారిశ్రామిక రంగాల బలోపేతంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. బడ్జెట్ కేటాయింపులు పెంచడంతో పాటు ఎంఎస్ఎంఈ పరిశ్రమలకు రాయితీలు, రైతులకు గిట్టుబాటు ధరలు, సబ్సిడీలు కల్పించాలి. విద్య, వైద్య రంగాలను బలోపేతం చేసి, ప్రభుత్వ రంగంలో ఖాళీ పోస్టులను భర్తీ చేసి శాశ్వత ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. కేవలం దేశంలోని ఒక శాతం కార్పొరేట్ వర్గాల సంపద పెరగడమే దేశాభివృద్ధి కాదని పాలకులు గుర్తించాలి. దేశంలో అధిక సంఖ్యలో ఉన్న సామాన్య, మధ్య తరగతి ప్రజల ఆర్థిక, సామాజిక, రాజకీయ అభివృద్ధి ద్వారానే నిజమైన వికసిత భారత్ సాధ్యం తప్ప ప్రచార ఆర్భాటలతో కాదు. ప్రజల ఆదాయాలు పెరిగి, కొను గోలు శక్తి మెరుగుపడి, జీవన ప్రమా ణాలు పెరిగినప్పుడే దేశ ఆర్థికాభివృద్ధికి నిజమైన అర్థం.

# విద్యా విధానం లోపభూయిష్టం




కొన్ని ఘటనలు హృదయాన్ని కలచి వేస్తాయి. రాయటానికి కూడా ఇబ్బందికరంగా ఉంటాయి. కానీ, అవి ఆ సమాజంలోని అంతర్గత సంక్షోభాన్ని, పతనాన్ని సూచిస్తాయి. భారతీయ సమాజంలో గురువుకు ఎంతో ప్రత్యేక స్థానం ఉంది. గురుశిష్యులు మధ్య అన్యోన్యత, ప్రేమ, ఆప్యాయత, ఆధారాభిమానాలతో విలసిల్లిన ఈ నేలపై ఇటీవల జరుగుతున్న సంఘటనలు ఆ సంబంధంలో ప్రపంచీకరణ ప్రభావంతో వస్తున్న మార్పులు ఎంతో ఆందోళన కలిగిస్తున్నాయి. విద్య, విలువలు, నైతికత, సామాజిక పతనం... ఇవన్నీ ఈ సమాజం మన ముందుంచిన బాధ్యతాయుతమైన ప్రశ్నలు. నల్గొండ జిల్లా కొండమల్లేపల్లిలోని నాగార్జున స్కూల్ ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్య ఉదంతం ఒక తాజా ఉదాహరణ. ఆమె నిర్వహిస్తున్న పాఠశాలలో పదవ తరగతి చదివే ఇద్దరు విద్యార్థులే ఆమెను అత్యంత కిరాతకంగా 27 కత్తి పోట్లు పొడిచి హత్య చేశారు. దేశవ్యాప్తంగా గురువులపై అఘాయిత్యాలు, అవమానపరిచే ఘటనలు నిత్యం చోటు చేసుకుంటున్నాయి. కారణాలు ఏవైనా విద్య వ్యాపారీకరణ, ప్రపంచీకరణ దుష్ఫలితాలు ఎంతో ఆందోళనలను కలిగిస్తున్నాయి. గురు శిష్యుల మధ్య ఉండాల్సిన మంచి వాతావరణం, ఇలా అగౌరవంగా, ఆగ్రహంగా, ఘర్షణలు, హింస నెల కొనటం దిగజారిన సామాజిక స్థితి గతులను తెలుపుతోంది. దుర్వ్యసనాలకు బానిసలైన ఇద్దరు విద్యార్థులను మంచిగా ఉండాలని మందలించినందుకు ప్రిన్సిపల్‌పై కక్ష కట్టారు. ఆమెను దారుణంగా చంపి, ఆమె ఇంట్లో ఉన్న డబ్బులు దోచు కెళ్లి, జల్సాలకు ఖర్చు చేశారు. పోలీసుల కథనం ప్రకారం చూస్తే..ఈ ఇద్దరు విద్యార్థులు మద్యం, గంజాయికి అలవాటు పడ్డారు. యూట్యూబ్‌లోని వీడియోలు చూస్తూ, తప్పుడు మార్గాలలో డబ్బులు సంపాదించడానికి అలవాటు పడ్డారు. నిందితులు ఇద్దరూ చిన్న వయసులోనే పక్కా ప్లాన్‌తో హత్య చేయడం, అంత చిన్న వయసులోనే ఇంత నేర ప్రవృత్తి కలిగి ఉండటం చూస్తుంటే పిల్లల పెంపకం, విద్యా విధానం లోని డొల్లతనం, మృగ్యమైపోతున్న మానవ సంబంధాలు కొట్ట వచ్చినట్లు కనపడుతున్నాయి. చిన్న పిల్లలలో ఇంత రాక్షస ప్రవృత్తికి గల కారణాలు చూస్తే ,విద్యా వ్యవస్థ ప్రయివేటీకరణ, వ్యాపారీ కరణ, చదువు అంటే మార్కులు, ర్యాంకులు, ఫీజులు ,ఫలితాలు అనే వాణిజ్య అంశాలకే ప్రాధాన్యత పెరిగిపోయింది. ఎటువంటి సౌకర్యాలు లేకుండా, పుట్టగొడుగుల్లా గల్లీకి ఒక పాఠశాల వెలిసింది. ఇక్కడ వ్యాపార సంబంధాలే గానీ,మానవీయ సంబంధాలు ఉండవు. నేడు చదువు అంటే మ్యాథ్స్, ఫిజిక్స్ లాంటి సైన్స్ సబ్జెక్ట్స్ తప్ప సామాజిక శాస్త్రాలకు తావులేదు. అందుకే మర మనుషులు తయారవుతున్నారు. సోషల్ సైంటిస్టులు తయారు కావడం లేదు.

# ఇది అర్ధ భూస్వామ్య వ్యవసాయం కాదా!

భారతదేశ వ్యవసాయ ఉత్పత్తి అర్ధ భూస్వామ్య సంబందమా, పెట్టుబడిదారీ సంబందమా అన్న దానిపై వాదన ప్రతివాదనలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అర్ధ భూస్వామ్య ఉత్పత్తి విధానం ఏమిటఅన్నది ,అది భారతదేశంలో కొనసాగుతున్నదా లేదా అన్నది పరిశీలద్దా! సామ్రాజ్యవాదంతో మిలాఖత్ అయిన భారత దలారీ భూర్జువా వర్గం, భూర్జువా ప్రజాతంత్ర విప్లవాన్ని పూర్తి చేసే కర్తవ్యాన్ని వదలిపెట్టి సామ్రాజ్యవాదంతో రాజీ పడి అధికారాన్ని మాత్రమే చేతులు మార్చుకున్నది. ఫలితంగా భారత సామాజిక వ్యవస్థ వలస ,ఫ్యూడల్ వ్యవస్థ నుంచి అర్ధ వలస అర్ధ భూస్వామ్య వ్యవస్థగా పరిమాణం చెందింది. అందు వలన నూతన ప్రజాతంత్ర విప్లవ కర్తవ్యం పూర్తి చేయాల్సిన అవసరం భారత సామాజిక వ్యవస్థలో నేటికీ మిగిలి ఉంది. ఇది పూర్తి అయ్యే దాకా దేశంలో అర్ధ భూస్వామ్య వ్యవస్థ, దాని వ్యవసాయ ఉత్పత్తి కొనసాగుతుంది. దేశ సామాజిక వ్యవస్థ స్వభావంపై సరైన అంచనా ఉంటేనే వ్యవసాయ రంగ స్వభావాన్ని అర్థం చేసుకోగలుగుతాము.

వలస పాలనలో గ్రామీణ స్వయం పోషక రైతాంగ వ్యవసాయం విచ్ఛిన్నం ఫలితంగా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ విచ్ఛిన్నం కావటం, భూస్వామ్య విధానం మరియు ధనిక రైతాంగం ఒక కొత్త వర్గంగా అభివృద్ధి చెందటం జరిగింది. ఈ పరిస్థితులు పెట్టుబడిదారీ వ్యవసాయం మొలకెత్తి వృద్ధి చెందక పోవటం, ఉత్పత్తి విధానం తగినంతగా మార్పు చెందక పోవటంతో పెట్టుబడిదారీ వ్యవసాయానికి బదులు సంకర వ్యవసాయ రూపాలు ఏర్పడ్డాయి.

వలస పూర్వపు రోజుల నుండి ఇప్పటి వరకు భారత వ్యవసాయ ఆర్థిక వ్యవస్థలో వచ్చిన పరిణామాలను అధ్యయనం చేస్తే వ్యవసాయంలో



కొన్ని మార్పులు సంభవించాయి . ఈ మార్పులను పరిగణలోకి తీసుకుని వ్యవసాయంలో పెట్టుబడిదారీ సంబంధం అభివృద్ధి చెందినట్లు పొరపాటుగా బావించటం గతంలోనూ అనేక సార్లు జరిగింది. వ్యవసాయంలో సామ్రాజ్యవాదాన్ని సులభతరం చేసేందుకు 1970లో భారత ప్రభుత్వం ప్రణాళికలు, బ్యాంకింగ్ వ్యవస్థ ద్వారా భూస్వామ్య వర్గానికి నష్టం జరగకుండా వ్యవసాయ రంగానికి కొన్ని రాయితీలు కల్పించింది. ఆహార సంక్షోభాన్ని ఎదుర్కొనే పేరుతో బడా పెట్టుబడిదారులకు లబ్ది చేకూర్చింది. ఈ ప్రక్రియ కొన్ని వాణిజ్య పంటలు ఉప ఉత్పత్తిగా మాత్రమే వ్యవసాయంలో ప్రవేశించాయి. అయితే ఇది పెట్టుబడిదారీ వ్యవసాయాన్ని తీసుకుని రాలేక పోయింది. అనేక మంది వ్యవసాయ ఆర్థిక వేత్తలు ఈ వాస్తవాన్ని గ్రహించ లేక పోతున్నారు. వ్యవసాయంలో పెట్టుబడిదారీ సంబంధాల పరిమితులను, వైఫల్యాలను గుర్తించటంలో విఫలమయ్యారు. భారత వ్యవసాయాన్ని సరిగా అధ్యయనం చేస్తే అందులో పెట్టుబడిదారీ అభివృద్ధి ప్రధాన దోరణిగా గాని పెరుగుతున్న ధోరణిగా లేదు.

ప్రస్తుత సామ్రాజ్యవాదం వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను నయా వలస పరివర్తన వైపుకి లాగుతూన్నది. భారతదేశంలో ఉన్న దాని మిత్ర వర్గాలతో కమ్మక్కైన ఫైనాన్స్ పెట్టుబడి, ఆ మిత్రుల సహకారంతో వ్యవసాయ ఉత్పత్తులపై అంతకంతకూ ఎక్కువ ఆధిపత్య చలాయిస్తున్నది. హరిత విప్లవ ఆరాధకులు దీనిని చూడటంలో విఫలమౌతున్నారు.

భూ కమతాలు : అధికార మార్పిడి జరిగి 77 సంవత్సరాలైనా అర్ధ భూస్వామ్య విధానంలోనూ, భూ సంబందాల్లోనూ ఇప్పటి వరకు మౌలిక మైన మార్పులు చోటు చేసుకోలేదు. భూ కేంద్రీకరణలో తీవ్ర అసమానతలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. దేశంలో 13.8%గా ఉన్న భూ కామందుల వద్ద మొత్తం భూమిలో 47.3% భూమి ఉంది. 4.9%గా ఉన్న పెద్ద భూస్వాముల వద్ద మొత్తం భూమిలో 32% భూములు ఉన్నాయి.84% గా ఉన్న చిన్న , సన్న కారు రైతులు 47% మాత్రమే భూమి కలిగి ఉన్నారు. వ్యవసాయ పరికరాల్లో కూడా తీవ్ర వ్యత్యాసం ఉంది. 25ఎకరాలు ఆ పైబడిన కమతాలు గల ప్రతి 100 కుటుంబాలకు 38 ట్రాక్టర్లు ఉన్నాయి. 10నుండి 25 ఎకరాల లోపు భూ కామందుల ప్రతి వంద కుటుంబాలు 18 ట్రాక్టర్లు కలిగి ఉన్నాయి. ఒక ఎకరం నుంచి 5ఎకరాలు కలిగిన ప్రతి 100 చిన్న, సన్న కారు రైతుల కుటుంబాలు ఒక ట్రాక్టర్ మాత్రమే కలిగి ఉన్నాయి. కోత మిషన్లు, నాట్ల యంత్రాలు సంపన్న భూ కమతాల రైతులే కలిగి ఉన్నారు. బ్యాంక్ రుణాలు కూడా వీరే అత్యధికంగా పొందుతున్నారు. చిన్న, సన్న కారు రైతులకు ట్రాక్టర్లు , యంత్రాలు పొంద గలిగిన పరిస్థితి లేదు. బ్యాంక్ రుణాలు కూడా చాలా తక్కువ మంది పొందుతున్నారు.

పెట్టుబడిదారీ వ్యవసాయ: పెట్టుబడిదారీ వ్యవసాయంలో భూమి కొద్ది మంది వద్ద పోగు బడి, వేల ఎకరాల భూ ఎస్టేట్ దారులుగా మారుతారు , చిన్న, సన్న కారు రైతులు భూములు కోల్పోయి భూ ఎస్టేట్లలో కూలీలుగా మార తారు. పంటలు ప్రజల అవసరాల కోసం కాకుండా వ్యాపార సరళిలో పండిస్తారు. ఏ పంట వలన ఎక్కువ లాభం వస్తుందో ఆ పంటనే పండిస్తారు. పంట అమ్మకాల ద్వారా వచ్చే మిగులును భూ ఎస్టేట్‌ను విస్తరించటానికి తిరిగి పెట్టుబడిగా మారుస్తారు. ఇదే పెట్టుబడిదారీ వ్యవసాయం. అమెరికా మరియు యూరోపియన్ పెట్టుబడిదారీ దేశాల్లో ఉన్నది ఈ పెట్టుబడిదారీ వ్యవసాయమే.

భారతదేశంలో ఉన్నది అందుకు విరుద్దమైన వ్యవసాయం.

దేశంలో భూ సంస్కరణలు, పేదలకు భూమిని పంచలేక పోయాయి. సేద్యంలో ఇప్పటికీ 84% చిన్న, సన్న కారు రైతులే ఉన్నారు. వీరందరూ కుటుంబ పోషణ కోసం సేద్యం చేస్తున్నారు. వ్యవసాయం ద్వారా వచ్చే ఆదాయాన్ని కుటుంబ పోషణకు మాత్రమే ఉపయోగిస్తారు. ఆ ఆదాయం కుటుంబ పోషణకే సరిపోదు. మిగులు ఆదాయం అనేది ఉండదు. సేద్యంలో కుటుంబ శ్రమ ప్రధానమైంది. వ్యవసాయంతో పాటు వీరు కూలి పనులకు ద్వారా కొంత ఆదాయం పొందుతారు. ఈ రైతులతో పాటు వ్యవసాయ కూలీలు కూడా సేద్యపు పనుల ద్వారా వచ్చే ఆదాయంతో కుటుంబ పోషణ కొనసాగిస్తారు. మధ్య తరగతి రైతులకు పంట దిగుబడులు బాగా వచ్చి, కొనుగోలు ధర అనుకూలంగా ఉన్నప్పుడు కొద్దిగా మిగలు ఉన్నా దాన్ని కుటుంబ అవసరాలకే ఉపయోగిస్తారు. ధనిక రైతులకు కుటుంబ అవసరాలకు పోను మిగులు ఖచ్చితంగా ఉంటుంది. ఆ మిగులును వ్యాపారాలకు , పిల్లల ఉన్నత చదువులకు వినియోగిస్తున్నారు. కొందరు సేద్య విస్తరణకు భూమి కొనుగోలు చేశారు. భూస్వాములు, కొత్త సంపన్న భూ కామందులకు పెద్ద మొత్తంలో మిగులు లభిస్తుంది. ఎటువంటి శ్రమ చేయకుండానే వీరు భూములు కౌలుకు ఇచ్చి ఆదాయం పొందుతున్నారు. దాన్ని పట్టణాల్లో పెద్ద బాయిల్డ్ రైస్ మిల్లుల నిర్మాణానికి, అపార్ట్ మెంట్ల కొనుగోళ్లకు, వ్యాపారాలకు ఉపయోగిస్తున్నారు తప్ప సేద్యం లో తిరిగి పెట్టుబడిగా మార్చటం లేదు. పత్తి, మిరప, పసుపు లాంటి వ్యాపార పంటలు కూడా కుటుంబ పోషణ కోసమే రైతాంగం పండిస్తున్నారు తప్ప, వారు వాటితో వ్యాపారం చేయటం లేదు. ఈ పంటల ధరలు బడా వ్యాపారుల నిర్ణయం ప్రకారం జరుగుతున్నాయి. వీరికి కొన్ని సందర్భాల్లో పంటలకు ఆశాజనక ధరలు లభించి కొంత మిగులు కన్పించినా, ఎక్కువగా నష్ట పోతున్నారు. ఎంత కష్టం వచ్చిన రైతు భూమి నుంచి వైదొలగడు. భూమితో రైతుకు ఉన్న అనుబంధం అలాంటిది.

సేద్యంలో వచ్చిన కొన్ని మార్పులను ఎవరు నిరాకరించారు. రైతాంగం, కుటుంబ అవసరాల రీత్యా మిగులు ఆదాయం కోసం పంట దిగుబడలను పెంచే ఆలోచన చేయటం, కౌలు డబ్బు రూపంలోకి మారుతూ ఉండటం, ఎరువుల వినియోగం పెంచటం, సేద్యంలో ట్రాక్టర్లు, కోత మిషన్లు, నాట్ల యంత్రాలు రావటం సేద్యంలో వచ్చిన మార్పులుగా ఉన్నాయి. ఈ మార్పులేవి వ్యవసాయాన్ని ,పెట్టుబడిదారీ వ్యవసాయంలోకి మార్చలేక పోయాయి. అర్ధ భూస్వామ్య ఉత్పత్తి స్వభావంలో మౌలిక మార్పులు తీసుకు రాలేక పోయాయి. దీన్ని గమనిస్తే దేశ వ్యవసాయం, పెట్టుబడిదారీ వ్యవసాయంగా మారుతున్నదని చెప్పే వారి వాదనల్లోని అవగాహన లోపాన్ని సూచిస్తున్నది. భారత దళారీ బూర్జువా వర్గం పూర్తి చేయని బూర్జువా ప్రజాతంత్ర విప్లవాన్ని నేడు నూతన ప్రజాతంత్ర విప్లవం ద్వారా అర్ధ వలసఅర్ధ భూస్వామ్య వ్యవస్థను సమూలంగా మార్చి, విప్లవ భూసంస్కరణల ద్వారా పేదలకు భూ పంపిణీ జరిగినప్పుడే, భూ కేంద్రీకరణ బద్దలౌతుంది. సోషలిస్టు వ్యవస్థలో ఏర్పాటు అయ్యే సమిష్ట వ్యవసాయ క్షేత్రాల ద్వారా మాత్రమే సేద్యం పారిశ్రామిక వంతం అవుతుంది. అందుకోసం రైతాంగం ఉద్యమించాలి

భారతదేశంలో ఉన్నది అందుకు విరుద్ధమైన వ్యవసాయం. దేశంలో భూ సంస్కరణలు, పేదలకు భూమిని పంచలేక పోయాయి. సేద్యంలో ఇప్పటికీ 84% చిన్న, సన్న కారు రైతులే ఉన్నారు. వీరందరూ కుటుంబ పోషణ కోసం సేద్యం చేస్తున్నారు. వ్యవసాయం ద్వారా వచ్చే ఆదాయాన్ని కుటుంబ పోషణకు మాత్రమే ఉపయోగిస్తారు. ఆ ఆదాయం కుటుంబ పోషణకే సరిపోదు. మిగులు ఆదాయం అనేది ఉండదు. సేద్యంలో కుటుంబ శ్రమ ప్రధానమైంది. వ్యవసాయంతో పాటు వీరు కూలి పనులకు ద్వారా కొంత ఆదాయం పొందుతారు. ఈ రైతులతో పాటు వ్యవసాయ కూలీలు కూడా సేద్యపు పనుల ద్వారా వచ్చే ఆదాయంతో కుటుంబ పోషణ కొనసాగిస్తారు. మధ్య తరగతి రైతులకు పంట దిగుబడులు బాగా వచ్చి, కొనుగోలు ధర అనుకూలంగా ఉన్నప్పుడు కొద్దిగా మిగలు ఉన్నా దాన్ని కుటుంబ అవసరాలకే ఉపయోగిస్తారు. ధనిక రైతులకు కుటుంబ అవసరాలకు పోను మిగులు ఖచ్చితంగా ఉంటుంది. ఆ మిగులును వ్యాపారాలకు , పిల్లల ఉన్నత చదువులకు వినియోగిస్తున్నారు. కొందరు సేద్య విస్తరణకు భూమి కొనుగోలు చేశారు. భూస్వాములు, కొత్త సంపన్న భూ కామందులకు పెద్ద మొత్తంలో మిగులు లభిస్తుంది. ఎటువంటి శ్రమ చేయకుండానే వీరు భూములు కౌలుకు ఇచ్చి ఆదాయం పొందుతున్నారు. దాన్ని పట్టణాల్లో పెద్ద బాయిల్డ్ రైస్ మిల్లుల నిర్మాణానికి, అపార్ట్ మెంట్ల కొనుగోళ్లకు, వ్యాపారాలకు ఉపయోగిస్తున్నారు తప్ప సేద్యం లో తిరిగి పెట్టుబడిగా మార్చటం లేదు.





బొల్లిముంత సాంబశివరావు
సెల్:9885983526

## మాటే మంత్రం

జారిన నదీ జల ప్రవాహం
పెదవి దాటిన మాటలు
ఎన్నటికీ తిరిగి రావు
మాట ఓ అద్భుత వరం
లోక అనుసంధాన ఆధారం
మాట బలమైన సాధనం
ఓ పదునైన ఆయుధం
శత్రువును తారెత్తించే మంత్రం !

చెట్టు సారం పండులో..
పువ్వు సుగుణం వాసనలో..
మనిషి సారం వ్యక్తిత్వంలో..
కత్తి సారం పదునులో..
అన్నం సారం పోషకాల్లో..
మాట సారం మనిషిలో ..
స్పష్టం అవుతాయి కదా !

ఆభరణాలు, వస్త్రాలు కాదు..
మాట ఒక్కటే అలంకారం
మాటకు దయ తోడైతే ఓదార్పు
నిస్సహాయత జత కలిస్తే శాపం
కోపం కలిస్తే తిట్ల దండకం
అజ్ఞానం తోడైతే అనర్థం
మాటకు జ్ఞానం తోడైతే ప్రవచనం
సదా వాగ్భూషణం భూషణం !

మాట విలువను తెస్తుంది
పలుకు అత్యంత పవిత్రమైంది
వాక్కు బజారు పాలు చేస్తుంది
కాలు జారితే ప్రమాదం లేదు
నోరు జారితేనే మనసిక వ్యథ
ఎప్పుడూ నోరు పారేసుకోవద్దు
జన బహిష్కరణకు గురి కావద్దు
నోరు మంచిదైతే ఊరు మంచిది !


మధుపాళీ
9949700037

# జాతీయం - అంతర్జాతీయం

## రూపాయిపై ఒత్తిడి..




## ప్రపంచంలోనే హైస్పీడ్ రైలు సొరంగం



## ఇక అణుశక్తి కూడా ప్రయివేటుకే





## రావల్పిండిలో ఉద్రిక్తత..


## ఒక్కరోజే 400 కేసుల పరిష్కారం



## మాపై దాడి జరుగుతున్నా పట్టించుకోరా?



## రిజర్వ్ బ్యాంక్ ప్రత్యేక స్వాప్



# రాజా బహదూర్ రామిరెడ్డి 157 వ జయంతి వేడుకలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**నల్గొండ జిల్లా వుదయం వార్త ప్రతినిధి ఆగస్టు 22**

నారాయణ గూడ లోని రెడ్డి ఉమెన్స్ కళాశాలలో జరిగిన జయంతి వేడుకలకు తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలోని రాజబహదూర్ రామిరెడ్డి గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు . అనంతరం విద్యార్థినీల వందనం స్వీకరించారు ఈ సమావేశంలో గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూనిజాం పరిపాలన కాలంలో తెలంగాణ ప్రాంతంలో విద్యాభివృద్ధికి కృషి చేసిన మహనీయులు రాజబహదూర్ రామిరెడ్డి గారని ఆయన తెలిపారు. ఆనాడు ఆయన దూరదృష్టితో హాస్టల్స్, విద్య సంస్థలు స్థాపించారని, ఆ సంస్థలు నేటి యువతరానికి నాణ్యమైన విద్యను అందిస్తూ, మంచి పౌరులుగా జీవిస్తున్నారని ఆయన చెప్పారు. నేటి యువత చేదు వ్యసనాలకు ఆసక్తి చూపుతుందని, అలాంటి అలవాట్ల వల్ల భవిష్యత్ ను నాశనం చేసుకొంటున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం విద్యారంగానికి ఎక్కువ నిధులను కేటాయిస్తూ, విద్యాభివృద్ధికి కృషి చేస్తోంది. విద్యార్థులు బాగుపడలి అంటే తల్లిదండ్రులు ఆలోచన విధానం మారాలి, విద్యార్థులకు ఏ రంగంపైన ఆసక్తి ఉంటే అటు వైపు వాళ్ళని వెళ్ళనివ్వాలి. విద్యార్థులకు ఫిజికల్ ఆక్టివిటీ చేయించాలి, కానీ నేడు ఆ పరిస్థితి స్కూళ్లలో కనిపించడం లేదు. పిల్లలు నేరపురిత అలవాట్లకు బానిసలు అవుతున్నారు. మంచి మాట చెబితే మొన్న కొండ మల్లెపల్లిలో ప్రిన్సిపాల్ రూప రెడ్డి ని , ఆ పాఠశాల విద్యార్థులు కిరతకంగా మర్డర్ చేసారు. చాలా బాధాకరమైన సంఘటన. జల్సాలకు , విలాసాలకు, మత్తు పదార్థాలు విద్యార్థులు దూరంగా ఉండాలి. ఈ కార్యక్రమంలో ముత్యం రెడ్డి సెక్రెటరీ, హైదరాబాద్ మహిళ విద్యాసంఘం. సుదర్శన్ రెడ్డి సెక్రెటరీ రెడ్డి ఉమెన్స్ కళాశాల, అచ్యుత దేవి, ప్రిన్సిపాల్, రెడ్డి ఉమెన్స్ కాలేజ్. విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ప్రెస్ క్లబ్ లో షోయబుల్లా ఖాన్ వర్ధంతి వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 22 (వుదయం ప్రతినిధి)**

కొత్తగూడెం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రముఖ జర్నలిస్టు, అమరుడు షాయబుల్లా ఖాన్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్‌లో షాయబుల్లా ఖాన్ చిత్రపటానికి జర్నలిస్టులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో, నిజాలను నిర్భయంగా ప్రజల ముందుకు తీసుకురావడంలో షాయబుల్లా ఖాన్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. పాత్రికేయ రంగంలో ఆయన చూపిన ధైర్యం, నిబద్ధత నేటి జర్నలిస్టులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రజల పక్షాన నిలబడి వాస్తవాలను నిర్భయంగా వెల్లడించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సాక్షి స్టాఫర్ గోవింద్, ఐ న్యూస్ ఇన్‌పుట్ ఎడిటర్ నవీన్, వెలుగు స్టాఫర్ రాజేందర్, మన తెలంగాణ స్టాఫర్ సత్య ప్రకాష్, విజన్ ఆంధ్ర స్టాఫర్ ఉమాకాంత్, వుదయం స్టాఫర్ జీవన్, సీనియర్ పాత్రికేయులు మోటమర్రి రామకృష్ణ, జునుమాల రమేష్, రెశ్వంత్ పండుగ, రిపోర్టర్స్ ఏర్పుల సుధాకర్, కొండా జంపన్న, కవటం శ్రీనివాస్, కోల కుమార్, బిగ్ టీవీ నాగేశ్వరావు, సీవీఆర్ రమేష్, అఫ్జల్ పఠాన్ పాల్గొని షాయబుల్లా ఖాన్ సేవలను స్మరించుకున్నారు.

# 100% సబ్సిడీతో ఆటోమేటిక్ కుట్టు మిషన్ల పంపిణీ: కలెక్టర్

**మహబూబాబాద్, ఆగస్ట్ 22 (వుదయం ప్రతినిధి) :**



తెలంగాణ ప్రభుత్వం బీసీ మహిళలను ఆర్థిక సాధికారత కలిగిన పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు 100% సబ్సిడీతో ఉచిత ఆటోమేటిక్ కుట్టు మిషన్లను పంపిణీ చేయనుందని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ తెలిపారు. జి.ఓ.ఎం.ఎస్.నెం.02 (తేదీ: 06.05.2026) ప్రకారం ప్రతి శాసన సభ నియోజకవర్గానికి 1,000 కుట్టు మిషన్లను (యూనిట్ వ్యయం రూ. 12,000/-) ఉచితంగా అందజేస్తారు. 18 నుండి 55 సంవత్సరాల వయస్సు కలిగిన బీసీ వర్గానికి చెందిన నిరుద్యోగ మహిళలు. నిరాశ్రయులు, వితంతువులు, ఒంటరి మహిళలు, అనాథలు మరియు మేరా/మేరు (MERA/MERU) కమ్యూనిటీ వారికి, కుట్టు పనిలో నైపుణ్యం ఉన్నవారికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుంది. (కుటుంబంలో ఒకరికి మాత్రమే అవకా శం). ఆదాయ పరిమితి: వార్షిక ఆదా యం గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ. 2.00 లక్షలు మించకూడదు. తెల్ల రేషన్ కార్డు లేదా ఆదాయ ధృవీకరణ పత్రం తప్పనిసరి.దరఖాస్తు విధానం అర్హులైన అభ్య ర్థులు ఆగస్ట్ 13, 2026 నుండి సెప్టెం బర్ 13, 2026 వరకు tgobmms.cgg.gov.in పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.ఎంపిక ప్రక్రియ మండలస్థాయిలో MPDO / మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో పరిశీలన జరిపి, పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. (2023-24లో లబ్ధి పొందినవారు అనర్హులు). అర్హత కలిగిన బీసీ మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# ఏఈఆర్ఓలు క్షేత్రస్థాయిలో పర్యటించాలి: భారత ఎన్నికల సంఘం కార్యదర్శి నవీన్ కుమార్

**ములుగు, ఆగస్టు 22:**

**పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి!**



ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ప్రతి పోలింగ్ కేంద్రంలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని భారత ఎన్నికల సంఘం కార్యదర్శి నవీన్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఏఈఆర్ఓలు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను క్రమం తప్పకుండా సందర్శించి క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించాలని సూచించారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ–2026 పురోగతిని సమీక్షించేందుకు శనివారం ములుగు జిల్లాలో పర్యటించిన నవీన్ కుమార్ ముందుగా వెంకటాపూర్ మండలం పాలంపేట, అనంతరం గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. బీఎల్ఓలతో మాట్లాడి ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన క్షేత్రస్థాయి పనులపై వివరాలు తెలుసుకున్నారు. చల్వాయి గ్రామ ప్రజలతోనూ మాట్లాడి ఓటర్ల జాబితాలో పేర్లు, మార్పులు, చేర్పులు, అభ్యంతరాలపై సమాచారం సేకరించారు.అనంతరం కలెక్టరేట్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి ఏఈఆర్ఓలు, ఎన్నికల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఓటర్ల జాబితాలో ఖచ్చితత్వం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ములుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 308 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ముసాయిదా ఓటర్ల జాబితాలో 2,09,128 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో 1,01,964 మంది పురుషులు, 1,07,143 మంది మహిళలు, 21 మంది ఇతరులు ఉన్నారు. ప్రత్యేక సవరణలో 11,308 నో మ్యాపింగ్, 30,326 అనామలీస్ కేసులు కలిపి 41,634 కేసులు ఉన్నట్లు వెల్లడించారు.నో మ్యాపింగ్, అనామలీస్ కేసులను క్షుణ్ణంగా పరిశీలించి వాస్తవ పరిస్థితిని నిర్ధారించిన అనంతరమే నిర్ణయాలు తీసుకోవాలని నవీన్ కుమార్ ఆదేశించారు. బీఎల్ఓలు ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సీహెచ్ మహేందర్ జి, ఆర్డీఓ కృష్ణవేణి, తహసీల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాలల సంరక్షణ కోసం కృషి చేయాలి

**హనుమకొండ, ఆగస్టు 22 (వుదయం ప్రతినిధి) :**

**జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి**

**జిల్లాలోని పలు బాలల సంరక్షణ కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**



బాలల రక్షణ, సంరక్షణ కోసం కృషి చేయాలని హనుమకొండ జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లాలో ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ కేంద్రాలను (చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్) ఇన్చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి తనిఖీ చేశారు. జిల్లా ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులతో కలిసి కరుణాపురం లోని కరుణాలయం బాయ్స్ అండ్ గర్ల్స్, ఫాతిమానగర్ లో డివైన్ మెర్సీ, రెవెన్యూ కాలనీ లోని ఒయాసిస్ ఓపెన్ షెల్టర్ ఫర్ బాయ్స్, సుబేదారి లోని ప్రభుత్వ బాలికా సదనం, అసుంత ఆశా నిలయం, సర్క్యూట్ గెస్ట్ హౌజ్ రోడ్ స్పందన మానసిక దివ్యాంగుల కేంద్రం, వడ్డేపల్లి లోని బోగవెల్లి రాజేశ్వర్ రావు మెమోరియల్ ట్రస్ట్ ( ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ) కేంద్రాలను తనిఖీచేసారు. ఈ సందర్భంగా ఇన్చార్జి అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నిబంధనల మేరకు కనీస ప్రమాణాలు పాటించాలని, ముఖ్యంగా భవనాలకు సంబంధించిన సౌండ్నెస్, ఫిట్నెస్ సర్టిఫికెట్ లను కలిగి ఉండాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, శానిటేషన్, వాటర్ ప్యూరిఫికేశన్ సంబంధిత, కిచెన్, స్టోర్ , విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు, ఈ సందర్భంగా తనిఖీ చేసిన కేంద్రాలలో డార్మెటరీ, వాష్ రూమ్స్, డైనింగ్ హాల్, పరిసరాలను పరిశీలించారు, రికార్డులను, పిల్లలకు అందిస్తున్న ఆరోగ్య సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు.లైసెన్స్ కలిగి నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకొనే సంస్థలు తప్పకుండా కనీస ప్రమాణాలు పాటించాలని లేనిచో నిబంధనల మేరకు చర్యలుంటాయని అన్నారు. ఐసీడీఎస్ సిడిపివో సూపర్వైజర్ ఆధ్వర్యంలో వార వారం తనిఖీ చేస్తామని ఇందులో భాగంగా కనీస ప్రమాణాలను పాటించేలా తగు సూచనలు, జాగ్రత్తలు తెలియచేసి తదనుగుణంగా నడుచుకునేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సిహెచ్. అవంతి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు కజాంపురం దామోదర్, ఇన్చార్జి డిసిపిఓ ఎస్ ప్రవీణ్ కుమార్, జిల్లా తనిఖీ బృందం సభ్యులు ఎర్ర శ్రీకాంత్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల లో లీగల్ అవేర్‌నెస్ కార్యక్రమం



**మధిర, ఆగస్టు 22, వుదయం ప్రతినిధి:**

విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకుని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఖమ్మం జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్రతినిధులు సూచించారు. డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఖమ్మం ఆదేశాల మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిరలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో లీగల్ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ జి. శంకర్, ఎన్ఎస్ఎస్ పీవో బి. తౌరియా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఖమ్మం డిస్ట్రిక్ట్ లీగల్ అవేర్‌నెస్ సభ్యులు సునీత, సుజాత ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కోపం, చెడు అలవాట్లు, డబ్బుపై అత్యాశ, చెడు స్నేహాలు యువత జీవితాలను విషాదంలోకి నెట్టే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఏ సమస్య ఎదురైనా హింసకు పాల్పడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహాయం తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు ముఖ్యంగా డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని, మైనర్ విద్యార్థులు బైక్‌లు నడపరాదని, అతివేగంగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అలాగే పోక్సో చట్టంపై విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం క్రమశిక్షణ, మంచి నడవడి, బాధ్యత వంటి విలువలను అలవర్చుకోవడం ఎంతో ముఖ్యమని కళాశాల అధ్యాపకులు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో యు. కృష్ణ, ఆర్‌సీహెచ్ సాంబయ్య, జి. కృష్ణ, బి.ఉపేందర్, టి.నాగరాజు,ఎం. లాలయ్య, కె. కొండలరావుతో పాటు అధ్యాపక, అధ్యాపకేతరసిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాల సముదాయ నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి: కలెక్టర్

**భూపాలపల్లి:ఆగస్టు 22 (వుదయం విలేకరి)**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రాధాన్యతనిస్తూ చేపడుతున్న ఈ పాఠశాల సముదాయ నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు.శనివారం ఘన్ పూర్ మండలం మైలారం గ్రామంలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను తనిఖీ చేశారు. పాఠశాల నిర్మాణ ప్రాంగణంలో జరుగుతున్న నిర్మాణ పనుల పురోగతిని ఇంజనీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు.నాలుగు అకాడమిక్ బ్లాకులు, సీనియర్, జూనియర్ డార్మిటరీలు, కిచెన్, డైనింగ్ హాళ్లు, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌ల నిర్మాణ ప్రణాళికను కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం జరుగుతున్న ఫుటింగ్ లెవెల్, బేస్ కాంక్రీట్ పనులు పరిశీలించారు. నిర్మాణ పనుల్లో వేగవంతం చేయాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యత విషయంలో రాజీ పడవద్దని కలెక్టర్ ఆదేశించారు. కాంక్రీట్ గోడల నిర్మాణంలో షియర్ వాల్ టెక్నాలజీని వినియోగించి పనులను నాణ్యంగా పూర్తి చేయాలని ఆదేశించారు.నిర్మాణ ప్రాంతంలో చెట్లను తొలగించవద్దని, ఒకవేళ తొలగించాల్సి వస్తే తప్పనిసరిగా అటవీ శాఖ అనుమతులు పొందిన తర్వాతే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.పాఠశాలలో 2,640 మంది విద్యార్థులు, 300 మంది సిబ్బందికి వసతి కల్పించాల్సి ఉందని, అందుకు అవసరమైన నీటి వసతి కల్పించేలా 6 లక్షల లీటర్ల సామర్థ్యం గల అండర్‌గ్రౌండ్ ట్యాంక్, 2 లక్షల లీటర్ల సామర్థ్యం గల ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణాన్ని ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు. విద్యార్థులకు అత్యుత్తమ విద్యా వాతావరణంతో పాటు అవసరమైన మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా నిర్మాణ పనులను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిజిఈడబ్ల్యూఐడిసి ఈఈ అరుణ్ కుమార్, తహసీల్దార్ రాజేశ్వర రావు, ఏఈ జీవన్, సర్పంచ్ సమ్మయ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రతిరోజూ ప్రజాపాలన

**దమ్మపేట, ఆగస్టు 22, (వుదయం ప్రతినిధి):**

**ఐదు మండలాల నుంచి వచ్చిన ప్రజల వినతుల స్వీకరణ, అధికారులకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదేశాలు**

ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని, వాటికి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపించడమే లక్ష్యంగా అశ్వారావుపేట శాసనసభ్యులు శ్రీ జారె ఆదినారాయణ ప్రతిరోజూ ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం దమ్మపేట మండలం గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి అశ్వారావుపేట నియోజకవర్గంలోని ఐదు మండ లాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలతో నేరుగా ఎమ్మెల్యే ముఖాముఖి గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో ఉదయం నుంచే వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలతో సందడి నెలకొంది. తమ సమస్యలను పరిష్కరించుకోవాలనే ఆశతో వచ్చిన ప్రజలను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ స్వయంగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు అందజేసిన వినతి పత్రాలు, దరఖాస్తులను స్వీకరించి, వాటిలోని అంశాలను పరిశీలించారు. ప్రజలు తమ సమస్యలను వివరించిన సందర్భంగా వాటిని పూర్తిగా విన్న ఎమ్మెల్యే, సంబంధిత శాఖలకు చెందిన అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. తక్షణమే పరిష్కరించే అవకాశం ఉన్న సమస్యలను ఆల స్యం చేయకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులతో సమన్వయంతో సమస్యల పరిష్కారం ప్రజాపాలనలో భాగంగా వచ్చిన ప్రతి వినతిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పదేపదే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా, ప్రజాప్రతినిధిగా తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తున్నట్లు పేర్కొన్నారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, విద్య, వైద్యం, విద్యుత్, రహదారులు, తాగునీరు, సంక్షేమ పథకాలు, గృహ నిర్మాణం, భూ సంబంధిత అంశాలు తదితర అనేక సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ఒక్కో సమస్యకు సంబం ధించి సంబంధిత అధికారులతో మాట్లాడి, అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిఅశ్వారావుపేట నియోజక వర్గంలోని ప్రజలకు ఎల్లప్పు డూ అందుబాటులో ఉండాలనే ఉద్దేశం తో ప్రతిరోజూ ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తెలిపారు. ప్రజలు నేరుగా తనను కలిసి తమ సమస్యలను చెప్పుకునే అవకాశం కల్పించడమే ఈ కార్య క్రమం ప్రధానఉద్దేశమని అన్నారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిని నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. సమస్యల పరిష్కారంలో అధికారులు కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన సేవలు సకాలంలో అందించాలని సూచించారు. సమస్య పరిష్కారంపై ప్రత్యేక దృష్టికేవలం వినతిపత్రాలు స్వీకరించడంతో ప్రజాపాలన కార్యక్రమం ముగియకుండా, వాటి పరిష్కారానికి తదుపరి చర్యలు ఉండేలా ఎమ్మెల్యే ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నారు. ప్రజలు అందజేసిన దరఖాస్తులపై సంబంధితశాఖల అధికారులతో మాట్లాడి, సమస్య స్వభావాన్ని బట్టి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తున్నారు. తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యేకు వివరించే అవకాశం లభించడంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. తమ సమస్యలను ఓపికగా విని, అధికారులతో అక్కడికక్కడే ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించేందుకు ఆదేశాలు ఇవ్వడం పట్ల పలువురు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



అభివృద్ధితో పాటు ప్రజా సమస్యల పరిష్కారమే ప్రాధాన్యం అశ్వారావుపేట నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించడంతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న వ్యక్తిగత, సామాజిక సమస్యల పరిష్కారానికి కూడా సమాన ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, సంక్షేమ పథకాల అమలు, విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు.నియోజకవర్గంలోని ఐదు మండలాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలు చేరేలా కృషి చేస్తామని అన్నారు. ప్రజల నుంచి వచ్చే సూచనలు, ఫిర్యాదులను కూడా పరిగణనలోకి తీసుకుని అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ స్పష్టం చేశారు.నిరంతరం కొనసాగనున్న ప్రజాపాలనప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలను ప్రజాపాలన కార్యక్రమం ద్వారా తన దృష్టికి తీసుకురావచ్చని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండటం, వారి సమస్యలను పరిష్కరించడం, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

# బీసీ మహిళా మంత్రిని తొలగిస్తే ఊరుకోం!

**– సోషల్ జస్టిస్ ఫోరం జిల్లా అధ్యక్షురాలు రేపల్లె స్వర్ణజ**

**వరంగల్, ఆగస్టు 22 (వుదయం ప్రతినిధి) :**



కాంగ్రెస్ పార్టీలోని కొందరు అగ్రకుల నాయకులు మొదటి నుండి బీసీ మహిళా నాయకురాళ్లను టార్గెట్ చేస్తూ అవమానిస్తున్నారని సోషల్ జస్టిస్ ఫోరం వరంగల్ జిల్లా అధ్యక్షురాలు రేపల్లె స్వర్ణజ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వరంగల్ జిల్లాలో సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న బీసీ మహిళా నాయకురాలికి మంత్రి పదవి ఇస్తే, ఆ పదవి తమ దయాదాక్షిణ్యాల వల్లనే వచ్చినట్లు భావించడం మరియు తమకు లోబడి పనిచేయాలని చూడటం సరైన పద్ధతి కాదని ఆమె స్పష్టం చేశారు.బీసీ మహిళా మంత్రిపై జరుగుతున్న కుట్రలను తక్షణమే మానుకోవాలని, ఒకవేళ ప్రభుత్వం ఆ మంత్రిని పదవి నుండి తొలగించే ప్రయత్నం చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్వర్ణజ హెచ్చరించారు. అగ్రకుల నాయకులు స్వార్ధ ప్రయోజనాల కోసం బీసీ నాయకులను తొక్కేసే యత్నాలను సోషల్ జస్టిస్ ఫోరం ఎంతమాత్రం సహించదని స్పష్టం చేశారు.

# చిన్నారుల రక్షణ.. అందరి బాధ్యత - జిల్లా జడ్జి లక్ష్మీ శారద

**సూర్యాపేట, ఆగస్టు 22 (వుదయం ప్రతినిధి):**

**బాలల హక్కులపై ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు**

**పిల్లలపై సోషల్ మీడియా ప్రభావం ఎక్కువ: కలెక్టర్ తేజస్డ్రగ్స్ కల్చర్ కు దూరంగా ఉండాలి: ఎస్పీ నరసింహ**




సమాజంలో చిన్నారులకు సురక్షితమైన, స్వేచ్ఛాయుతమైన వాతావరణాన్ని కల్పించాల్సిన కనీస బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి, జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) చైర్ పర్సన్ పి.లక్ష్మీ శారద స్పష్టం చేశారు.శనివారం సూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సముదాయ సమావేశ మందిరంలో డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన ఉపాధ్యాయులకు (జిల్లా బాలల పరిరక్షణ అధికారులు) ఒక రోజు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కె.నరసింహ లతో కలిసి జిల్లా జడ్జి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో బాల్యం అత్యంత కీలకమైన దశ అని పేర్కొన్నారు. ఈ దశలో పిల్లలకు కేవలం తిండి, నిద్ర, చదువు మాత్రమే సరిపోవని, వారి మానసిక, భావోద్వేగ ఎదుగుదలకు తగిన ప్రేమ, సంరక్షణ, సమాన అవకాశాలు అందించాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన విద్యాహక్కు, ఆరోగ్యం, రక్షణను ప్రతి బాలుడికి అందేలా చూడాలన్నారు. చిన్న వయసులోనే ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయడం చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని కోరారు. అదే సమయంలో మగపిల్లలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వారి సమస్యలను తెలుసుకుని తగిన మార్గదర్శకత్వం అందించాలని తెలిపారు.పాఠశాలల్లో విద్యార్థులు తమ సమస్యలను భయం లేకుండా ఉపాధ్యాయులతో పంచుకునేలా నమ్మకమైన వాతావరణాన్ని సృష్టించాలని, సమాజంలో ఉన్న దురాచారాలు, వేధింపుల నుంచి పిల్లలను కాపాడటంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని స్పష్టం చేశారు.పిల్లలపై సోషల్ మీడియా ప్రభావం ఎక్కువ: కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బడులు, వసతి గృహాల్లో పిల్లల భద్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ముఖ్యంగా 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివే విద్యార్థుల ఆలోచనా విధానం రూపుదిద్దుకునే దశ అని, ఈ సమయంలో వారిపై సోషల్ మీడియా, ఇంటర్నెట్ ప్రభావం పడకుండా ఉపాధ్యాయులు గమనించాలని సూచించారు. తరగతి గదుల్లో హింస, వేధింపులు వంటి వాటిని గుర్తించి బాధితులకు కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు.డ్రగ్స్ కల్చర్ కు దూరంగా ఉండాలి: ఎస్పీ కె.నరసింహజిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ ద్వారా మహిళలు, చిన్నారుల రక్షణ కోసం పోలీస్ భరోసా, పోలీస్ అక్క, షీ టీమ్స్ వంటి అనేక కార్యక్రమాలు విజయవంతంగా నడుస్తున్నాయని వివరించారు. చిన్నారులు ఎలాంటి వ్యసనాలకు, డ్రగ్స్ కు లోనుకాకుండా జాగ్రత్తపడితేనే వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని హితవు పలికారు.ఈ సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి, డీఎల్ఎస్ఏ సెక్రటరీ ఫార్హీన్ కౌసర్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి మమత, జువెనైల్ జస్టిస్ బోర్డ్ ప్రిన్సిపల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ అపూర్వ రవళి, జిల్లా అదనపు కలెక్టర్ బి.హరి సింగ్, విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి రవి కుమార్, సైకియాట్రిస్ట్ డాక్టర్ ఎం.ప్రవంతి, డీడబ్ల్యూఓ నరసింహారావు, మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మండల సంఘం అధ్యక్ష పదవికి సాయిని శ్రీనివాస్ బరిలోకి

**ఆర్యవైశ్య భవన నిర్మాణమే లక్ష్యం**

**23న గాంధీ విగ్రహం నుంచి భారీ ర్యాలీ**

**ధర్మపురి, ఆగస్ట్22 (వుదయం ప్రతినిధి):**



ధర్మపురి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష పదవికి సాయి ని.శ్రీనివాస్ పోటీ చేయనున్నారు. గతంలో పలు పదవుల్లో పనిచేసిన అనుభవంతో, సం ఘం అభివృద్ధి, సేవా కార్యక్రమా ల విస్తరణే ధ్యేయంగా బరిలోకి దిగుతున్నట్లు ఆయన వెల్లడిం చారు. మండలంలో, పట్టణంలో ఇప్పటివరకు ఆర్యవైశ్యులకు సొంత భవనం లేని లోటును తీర్చి, నూతన భవన నిర్మాణం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఆర్య వైశ్యులు అన్ని రంగాల్లో సంపూర్ణ అభివృద్ధి సాధించేలా ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సహక రిస్తానని స్పష్టం చేశారు.ఈ నెల 23వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేయను న్నట్లు తెలిపారు. స్థానిక గాంధీ విగ్రహం వద్ద నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి ఆర్యవైశ్య సత్రం చేరుకుని నామినేషన్ పత్రాలను సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండలం లోని ఆర్యవైశ్య బాంధవులు, పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఆశీస్సులు అందించి విజయవంతం చేయాలని కోరారు.

# పరిశుభ్రతతో.. పచ్చదనంతో పోలీస్ కార్యాలయం



**రాజన్న సిరిసిల్ల ఆగస్టు 22 (వుదయం ప్రతినిధి) :**

జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో పరిశుభ్రత, వనమహోత్సవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు, జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పోలీస్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు,ఈ సందర్భంగా కార్యాలయ పరిసరాల్లోని చెత్త, పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. అనంతరం కార్యాలయ ప్రాంగణంలో పచ్చదనం పెంపొందించేందుకు వివిధ రకాల మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ పోలీస్ కార్యా లయ పరిసరాలను పరిశుభ్రంగా, పచ్చదనంతో ఆహ్లాదకరమైన వాతావరణంగా తీర్చిదిద్దడం ద్వారా సిబ్బందితో పాటు కార్యాలయానికి వచ్చే ప్రజలకు సైతం ఆహ్లాదకర వాతావరణం కల్పించవచ్చన్నారు, మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు మధుకర్, సురేష్, రమేష్, సీఐలు మొగిలి, మధుకర్, ఎస్ఐ కిరణ్‌కుమార్, ఆర్ఎస్ఐలు రాజు, శ్రవణ్, సాయికిరణ్, దిలీప్, రాజుతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల వారీగా త్రాగు నీటి సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టాలి : కలెక్టర్

**గ్రామాల వారీగా పైప్‌లైన్లు, అదనపు ఓహెచ్ఎస్ఆర్‌లు, కొత్త కనెక్షన్ల అవసరాలను గుర్తించాలి**

**జీపీడీపీ పనులకు ప్రభుత్వ అనుమతులు వచ్చేలా నిరంతరం ఫాలోఅప్ చేయాలి**

**ఓహెచ్ఎస్ఆర్, పైప్‌లైన్ లీకేజీలు, చిన్నపాటి మరమ్మతులను తక్షణమే చేపట్టాలి**

**పెద్దపల్లి, ఆగస్టు 22 (వుదయం ప్రతినిధి)**



జిల్లాలో త్రాగునీటి సరఫరాకు సంబంధించి గ్రామాల వారీగా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసీలో త్రాగు నీటి సరఫరాపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో తాగు నీటి సమస్యలు, అవసరమైన పైప్‌లైన్లు, అదనపు ఓ హెచ్ఎస్ఆర్‌ల అవసరం, కొత్త తాగునీటి కనెక్షన్ల వివరాలను గ్రామాల వారీగా వెంటనే గుర్తించి సమగ్ర వివరాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అందుబాటులో ఉన్న గ్రామ పంచాయతీ నిధులను వినియోగించి అత్యవసరమైన చిన్నతరహా త్రాగునీటి పనులను చేపట్టాలని సూచించారు. ఆయా పనులను ఎంపీడీవోలు గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో వెంటనే చేపట్టి పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ)లో ప్రతిపాదించిన త్రాగునీటి పనులకు ప్రభుత్వ స్థాయిలో మంజూర్లు వచ్చేలా జెడ్పీ సీఈఓ నిరంతరం ఫాలో అప్ చేయాలని సూచించారు. ప్రతిపాదిత పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అవసరమైన అనుమతులు, మంజూర్లు త్వరగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓ హెచ్ఎస్ఆర్‌లలో ఏర్పడే లీకేజీలు, చిన్నపాటి మరమ్మతులు, పైప్‌లైన్ లీకేజీలను పంచాయతీ నిధులతోనే తక్షణం చేపట్టాలని ఎంపీడీవోలకు సూచించారు. తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.గ్రామాల్లో త్రాగునీటి అవసరాలను ముందుగానే గుర్తించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.ఈ సమీక్షా సమావేశంలో జెడ్పీ సీఈఓ నరేందర్, మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ గంగాధర్ శ్రీనివాస్, అదనపు డీఆర్‌డీఏ అధికారి రవీందర్, సంబంధిత ఎంపీడీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జగిత్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో 69 వైద్య అధ్యాపక పోస్టుల భర్తీకి వాక్-ఇన్ ఇంటర్వ్యూలు..కలెక్టర్

**జగిత్యాల ఆగస్టు 22 (వుదయం ప్రతినిధి)**



ప్రభుత్వ ఆదేశాలు మార్గదర్శకాలకు అనుగుణంగా జగిత్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న వైద్య అధ్యాపక పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జిఓ ఆర్ టి నంబర్ 1276 ఫైనాన్స్ (హెచ్ఆర్ఎం.VII) డిపార్ట్మెంట్ తేదీ 16 7 2026 ప్రకారం 31 3 2027 వరకు కాంట్రాక్ట్ పద్ధతిలో నియామకాలు చేపట్టనున్నట్లు తెలిపారుఖాళీల వివరాలు:ప్రొఫెసర్లు 11 పోస్టులు అసోసియేట్ ప్రొఫెసర్లు 29 పోస్టులు అసిస్టెంట్ ప్రొఫెసర్లు 29 పోస్టులు మొత్తం 69 పోస్టులను భర్తీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు 24 8b2026 ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జగిత్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో నిర్వహించే వాక్ ఇన్ ఇంటర్వ్యూకు హాజరు కావచ్చని తెలిపారు. వాక్ ఇన్ ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు సంబంధిత విద్యార్హతలు అనుభవం రిజిస్ట్రేషన్ తదితర ఒరిజినల్ ధ్రువపత్రాలతో పాటు అవసరమైన పత్రాలను వెంట తీసుకురావాలని సూచించారు. పోస్టులవారీగా అర్హతలు ఎంపిక విధానం అవసరమైన ధ్రువపత్రాలు ఇతర పూర్తి వివరాలను [www.gmcjag-tial.com](http://www.gmcjag tial.com) https://jagtial.te-langana.gov.in/ వెబ్‌సైట్ల లో పరిశీలించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సూచించారు. ప్రభుత్వ ఆదేశాలు మార్గదర్శకాల మేరకు చేపడుతున్న ఈ నియామకాలతో జగిత్యాలప్రభుత్వ వైద్య కళాశాలలో బోధనా సిబ్బంది అందుబాటు పెరిగి వైద్య విద్యార్థులకు మెరుగైన బోధనశిక్షణ అందించడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాల అనుబంధ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా వైద్య సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# రాబోయే లోక్ అదాలత్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి

**కోర్టు డ్యూటీ అధికారులతో సమీక్ష సమావేశం కమిషనర్ గౌష్ ఆలం**

**కరీంనగర్ ఆగస్టు 22 (వుదయం ప్రతినిధి):**



కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కోర్టు డ్యూటీ అధికారులతో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టు సంబంధిత విధులు, పెండింగ్ కేసులు, సమన్లు, వారెంట్ల అమలు, పెండింగ్ ట్రయల్ కేసులు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.సమన్లు జారీ, అమలు, కోర్టు వారెంట్ల అమలు, పెండింగ్ ట్రయల్ కేసుల పురోగతి, ఈ-పెట్టీ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, పరిష్కారమైన కేసుల వివరాలను సంబంధిత ఆన్‌లైన్ వ్యవస్థల్లో ఎప్పటికప్పుడు నమోదు చేయడం తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు.కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న పెండింగ్ ట్రయల్ కేసులు, వారెంట్లను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, వారెంట్ల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ సూచించారు. ఈ-పెట్టీ కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేయడంతో పాటు, పరిష్కారమైన కేసుల వివరాలను సంబంధిత ఆన్‌లైన్ వ్యవస్థల్లో సక్రమంగా నమోదు చేయాలని తెలిపారు. కోర్టు డ్యూటీ అధికారులు తమ పరిధిలోని కోర్టు కేసులకు సంబంధించిన సమాచారా[ని] నిరంతరం పర్యవేక్షిస్తూ, కోర్టు విధు[ల] సమర్థత, ఖచ్చితత్వం, సమయపాల[న] పాటించాలని సూచించారు. కో[ర్టు] సంబంధిత ఇతర పనులను కూడా స[మ]న్వయంతో, బాధ్యతాయుతంగా ని[ర్వ]హించాలని తెలిపారు. వారెం[ట్ల] అమలులో సాంకేతిక పరిజ్ఞానాన్ని స[మ]ర్థవంతంగా వినియోగించుకోవడం[పై] అధికారులకు అవగాహన కల్పించార[ు]. త్వరలో నిర్వహించనున్న లోక్ అదాల[త్] నేపథ్యంలో పరిష్కరించదగిన కేసుల[ను] ముందుగానే గుర్తించి, వాటి పరిష్కా[రా]నికి అవసరమైన చర్యలు చేపట్టాల[ని] కమిషనర్ సూచించారు. లోక్ అదాల[త్] ద్వారా అధిక సంఖ్యలో కేసులను పరి[ష్క]రించేలా సంబంధిత అధికారులు, కో[ర్టు] డ్యూటీ సిబ్బంది సమన్వయంతో పని[చే]యాలని తెలిపారు. ప్రజలకు త్వరిత[గ]తిన న్యాయం అందేలా కోర్టు డ్యూ[టీ] అధికారులు, దర్యాప్తు అధికారుల[ు], సంబంధిత సిబ్బంది పరస్పర సమ[న్వ]యంతో పనిచేయాలని, కో[ర్టు] సంబంధిత ప్రతి అంశాన్ని సమర్థవ[ం]తంగా నిర్వహించాలని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సూచించారు.

# గర్భిణులు, శిశువుల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి: కలెక్టర్



**నిర్మల్ జిల్లా 22 ఆగస్ట్ 2026 (వుదయం ప్రతినిధి)**

జిల్లాలో గర్భిణులు, బాలింతలు, శిశువుల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, శనివారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, వైద్యారోగ్య శాఖ 'అంకురం ' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గర్భం దాల్చిన నుంచి ప్రసవం అయ్యే వరకు తప్పనిసరిగా పర్యవేక్షణ ఉంచాలన్నారు. గర్భిణుల్లో ఆరోగ్య సమస్యలు ఉంటే వారిపై ప్రత్యేక శ్రద్ధ ఉంచి, వారిని సంరక్షించాలన్నారు. ఎన్ఎంఆర్ సంఖ్యను సింగిల్ డిజిట్ కి పరిమితం చేయడమే అంకురం కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు. ప్రత్యేక ప్రణాళికల ద్వారా గర్భిణులు, బాలింతలు, శిశువుల రక్ష[ణ]కు చర్యలు తీసుకోవాలన్నారు. ఎప్పటి[కప్]పుడు గర్భిణులకు అవసరమైన అ[న్ని] పరీక్షలు నిర్వహించాలని తెలిపార[ు]. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారి[గా] వైద్యాధికారులు గర్భిణులు తప్పని[స]రిగా సంబంధిత చికిత్సలు తీసుకునే[లా] పర్యవేక్షణ ఉంచాలని అన్నారు. సం[క]ల్ప్ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేప[ట్టి] నవజాత శిశువుల మరణాలు గత సం[వ]త్సరంతో 50 శాతం తగ్గించాలన్నార[ు]. అనంతరం కార్యక్రమానికి సంబంధి[ం]చిన గోడ ప్రతులను కలెక్టర్, అధి[కా]రులు ఆవిష్కరించారు. ఈ సమా[]వేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికా[రి] రాజేందర్, ప్రభుత్వ సాధారణ ఆసుప[త్రి] పర్యవేక్షకులు గోపాల్ సింగ్, వైద్యుల[ు], వైద్యాధికారులు, ఇతర అధికారుల[ు], సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరిని గౌరవిద్దాం... సంతోషంగా బ్రతుకుదాం...

**-రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి నగేష్ భీమపాక**

**మంచిర్యాల /ఆగస్టు 22 (వుదయం ప్రతినిధి)**



సమాజంలో తోటి వారిని గౌరవించుకుంటూ సంతోషంగా బ్రతకాలని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి నగేష్ భీమపాక అన్నారు. శనివారం జిల్లాలోని మందమర్రి పట్టణంలో ఏర్పాటు చేసిన కోర్ట్ ఆఫ్ జూనియర్ సివిల్ జడ్జ్ – కమ్ – జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ప్రారంభ కార్యక్రమానికి మంచిర్యాల కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు ఎ.వీరయ్య, శారదా దేవి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల జిల్లా రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జ్, మందమర్రి కోర్ట్ ఆఫ్ జూనియర్ సివిల్ జడ్జ్ – కమ్ – జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఇంచార్జ్ జడ్జ్ కె.నిరోష, రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ, మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్త సత్తయ్య లతో కలిసి హాజరై గౌరవ వందనం స్వీకరించి మొక్కలు నాటిన అనంతరం 3 మతాల పెద్దల సమక్షంలో కోర్టు భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి మాట్లాడుతూ కోర్టు భవనాన్ని ప్రారంభించే కార్యక్రమాన్ని పండుగలా జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పక్క వారిని గౌరవించాలని, సమాజంలో గొడవలకు, కేసుల నమోదుకు మనలోని అహం ప్రధాన కారణమని, ప్రతి ఒక్కరు ఒక్క క్షణం ప్రశాంతంగా ఆలోచిస్తే ఎలాంటి గొడవలకు అవకాశం ఉండదని తెలిపారు. మన ధర్మాలు, గ్రంథాల ప్రకారం ప్రజలలో శాంతి లేక పోవడమే శాంతి భద్రతల విఘాతానికి ప్రధాన కారణమని, ప్రతి ఒక్కరూ సోదర భావంతో మెలగాలని తెలిపారు. న్యాయస్థానాలలో కేసులలో వాయిదా కాలాన్ని తగ్గించి త్వరగా పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు. ప్రజలు చిన్న చిన్న విషయాలను పట్టించుకోకుండా అందరితో స్నేహభావంతో మెలగాలని, చైతన్యవంతంగా, శక్తివంతంగా, ఆనందంగా బ్రతకాలని తెలిపారు. సింగరేణి కార్మికుల గురించి మాట్లాడుతూ చీకటిలో భూమి పొరల్లో చెమటోడ్చి కష్టపడి దేశానికి వెలుగులు నింపుతున్నారని, వారి శ్రమ గుర్తించదగినదని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....జిల్లాలోని మందమర్రి, బెల్లంపల్లి పట్టణాలలో కోర్టు భవనాలను ప్రారంభించడం ద్వారా కేసుల పరిష్కారం మరింత వేగవంతం అవుతుందని తెలిపారు. జిల్లాలో అవసరమైన న్యాయస్థానాలు, న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ప్రభుత్వ ప్లీడర్లు, అందుబాటులో ఉన్నారని, కేసుల పరిష్కారంలో తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. అంతకుముందు మందమర్రి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో న్యాయస్థానాల అధికారులు, సిబ్బంది, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో జాప్యంపై మంత్రి పొంగులేటి ఆగ్రహం



**నిజామాబాద్, వుదయం, ఆగస్ట్ 22:**

రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన భూరీసర్వేను వేగవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏడాదిన్నర లోపు వ్యవ సాయ భూములతోపాటు ఆబాదీ ఆస్తుల రీసర్వే పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. శనివారం నాడు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నాగారంలోని నిర్మితి కేంద్రంలో ఇందిరమ్మ హౌసింగ్ టవర్స్ కోసం స్థలాన్ని పరిశీలించారు. అలాగే పాముల బస్తీలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించారు. ఆ తర్వాత డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ఇళ్ళ పట్టాలు అందజేశారు. అనంతరం కలెక్టరేట్‌లో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల రెవెన్యూ, హౌసింగ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, సర్వే శాఖల అధికారులతో మంత్రి సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రజలను అనవసరంగా కార్యాలయాల చుట్టూ తిప్పుతూ ఇబ్బందులకు గురి చేస్తే మాత్రం ఎంతటివారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. పదేపదే సూచించినా పనితీరులో మార్పు రాని అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు, సాదాబైనామా అర్జీల పరిష్కారంలో జాప్యం చేస్తున్న తహసీల్దార్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటివారైనా ఉపేక్షించేదిలేదని స్పష్టంచేశారు. రాష్ట్రంలోని భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభు త్వం రీ సర్వే చేపడుతోందని తెలిపారు. ఏడాదిన్నరలోపు వ్యవసాయ భూములతో పాటు ఆబాది ఆస్తుల రీ సర్వే పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. తొలి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో రీ సర్వే కొనసాగుతోందన్నారు. రీ సర్వే జరుగుతున్న గ్రామాల్లో కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పేదల సొంతింటి కలను సాకారం చేసి వారి ఆత్మ గౌరవాన్ని పెంపొందించడమే ప్రజా ప్రభుత్వ సంకల్పమని అన్నారు. కులం, మతం, రాజకీయాలకు అతీతంగా, పట్టణం, గ్రామం, గూడెం, తండా అనే తేడా లేకుండా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని స్పష్టం చేశారు.

# పేద విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**- గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు**

**- ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**ఆదిలాబాద్, ఆగస్టు 22 (వుదయం ప్రతినిధి):**



పేద, గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ మారుమూల గిరి జన ప్రాంతాల విద్యార్థుల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. శనివారం ఉట్నూరు బాలికల ఆశ్రమ పాఠశాలను మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పీవో మంద మకరందు, ఎస్పీ అఖిల్ మహాజన్ పూల మొక్కలు అందించి మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఐఎఫ్ ప్యానెల్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద, గిరిజనవిద్యార్థులు ఆర్థికఇబ్బందులు లేకుండా విద్యను కొనసాగించేలా ప్రభు త్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఐటీడీఏ పరిధిలోని పాఠశాలల్లో నాణ్య మైన యూనిఫాంలు, షూస్, పుస్తకాలు, ఇతర సౌకర్యాలు అందిస్తున్నామని చెప్పారు. ఆశ్రమ, గురుకుల పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

**ఖాళీల భర్తీకి చర్యలు**

ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు. ఆశ్రమ పాఠశాలల్లో సీఆర్‌టీ సిబ్బంది సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గిరిజన ప్రాంతాల్లో విద్యతో పాటు వైద్యం, మౌలిక వసతులు, పోషకాహారం, విద్యార్థుల ఆరోగ్యం, శారీరక దారుఢ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. డిజిటల్ తరగతి గదులు, జుంబా, ఏరోబిక్స్ వంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఉపయోగకరంగా ఉన్నాయని పేర్కొన్నారు.

**విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలి**

ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ పేద, గిరిజన, వెనుకబడిన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి కలెక్టర్లు, ఇంజనీర్లు, వైద్యులు, ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్, గిరిజన స్టడీ సర్కిల్ ద్వారా పోటీ పరీక్షలకు శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

**సమన్వయంతో పాఠశాలల అభివృద్ధి**

ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. డిజిటల్ బోర్డులు, సైన్స్ ల్యాబ్‌లు, ఇతర ఆధునిక సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**విద్యా ప్రమాణాల పెంపునకు చర్యలు**

జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ఆశ్రమ పాఠశాలల్లో ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థుల్లో ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులకు శిక్షణ, నెలవారీ సమీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఉమ్మడి జిల్లా ఐటీడీఏ పరిధిలోని 400కు పైగా గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలల్లో సుమారు రూ.20 కోట్లతో మరమ్మతు పనులు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల పోషకాహార స్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, ఆశ్రమ పాఠశాలల్లో సీఆర్‌టీ సిబ్బంది కొరత, అత్యవసర ఆరోగ్య సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. దివ్యాంగ విద్యార్థుల కోసం ఉట్నూరు ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'వికాసం స్కూల్'ను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కలెక్టర్ రాజర్షి షా తదితరులు విద్యార్థినులకు ఏకరూప దుస్తులు, కిట్లను పంపిణీ చేశారు. విద్యార్థులతో కలిసి మంత్రి, కమిషనర్, కలెక్టర్, ఎమ్మెల్యే తదితరులు సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ సంతోష్, ఎస్ఈటిడబ్ల్యూ ఫణికుమారి, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఏఎస్పీ రుత్విక్ సాయి కోటే, ఆర్డీఓ మోహన్ సింగల్, డి. ప్రేమకళ, డీటీడీఓలు అంబాజీ, నిహారిక, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ అనిత జాదవ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయు లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భద్రత ప్రతి ఒక్కరి సామూహిక బాధ్యత

**కామారెడ్డి, ఆగస్టు 22 (వుదయం ప్రతినిధి):**




జిల్లాలో ఆటో రిక్షాలు, ఇతర వాహనాల ద్వారా ప్రయాణించే విద్యార్థుల భద్రతను ప్రధానంగా దృష్టిలో ఉంచుకొని, జిల్లా రవాణా అధికారి సంతోష్‌కుమార్ ఆదేశాల మేరకు ఆటో రిక్షాలు, మినీ క్యాబ్‌లపై విస్తృత స్థాయిలో ప్రత్యేక తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు శనివారం నిర్వహించారు.ఈ తనిఖీల సందర్భంగా కామారెడ్డి ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా, పరిమితి కి మించి పిల్లలతో నడుస్తున్న పలు వాహనాలను గుర్తించారు. సహాయక మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు రఫీ, ఉదయ్ సంబంధిత వాహనాలను చట్టపరమైన చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారులు మాట్లాడుతూ, విద్యార్థుల భద్రత ప్రతి ఒక్కరి సామూహిక బాధ్యత అని పేర్కొన్నార[ు]. తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశా[ల]లకు పంపే సమయంలో వారు సురక్షి[త]మైన, అనుమతులున్న వాహనాలలో ప్రయాణిస్తున్నారా అన్న విషయా[న్ని] తప్పనిసరిగా పరిశీలించాలని సూచి[ం]చారు. అలాగే రహదారి భద్రతా ని[య]మాలను కచ్చితంగా పాటిస్తూ రవా[ణా] శాఖకు పూర్తి సహకారం అందించాల[ని] ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా వ్యాప్తం[గా] ఇలాంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం[] కొనసాగుతాయని అధికారు[లు] తెలిపారు.

# ఆరోగ్యకరమైన తెలంగాణ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**రాష్ట్ర క్రీడా శాఖ ప్రత్యేక కార్యదర్శి జమేష్ రంజన్**

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, (వుదయం ప్రతినిధి), ఆగస్టు 22:**

ఆరోగ్యకరమైన తెలంగాణ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర క్రీడా శాఖ ప్రత్యేక కార్యదర్శి జమేష్ రంజన్ అన్నారు. ప్రతి ఒక్కరికీ శారీరక, భౌతిక అక్షరాస్యతపై అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.శనివారం హైదరాబాద్ లోని శాప్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా నోడల్ అధికారులతో ఫిజికల్ లిటరసీ కార్యక్రమాల అమలు[పై] వర్చువల్ ఓరియంటేషన్ నిర్వహి[ం]చారు. ఈ సందర్భంగా జమేష్ రంజ[న్] మాట్లాడుతూ ఆరోగ్యకరమైన తెల[ం]గాణ నిర్మాణంలో భాగంగా ప్రతి ఒ[క్క]రూ ఆరోగ్యంగా ఉండేందుకు నిత్యజీ[వి]తంలో యోగ, క్రీడలు, నడక, వ్యాయా[]మం తప్పనిసరిగా అలవాటు చేసుకో[వా]లని తెలిపారు.ప్రతి ఒక్కరూ శారీర[క,] భౌతిక అక్షరాస్యతను పెంపొందించు[కో]వాల్సిన అవసరం ఉందన్నారు.













ప్రత్యేక పథకాలు













## అతిథి అధ్యాపక పోస్టుకు
# దరఖాస్తులు ఆహ్వానం

**నాగర్ కర్నూల్ రూరల్, ఆగస్టు 22 (వుదయం ప్రతినిధి):**



నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో ఫిషరీస్, ఆక్వాకల్చర్ విభాగంలో అతిథి అధ్యాపక పోస్టు మంజూరైనట్లు ప్రిన్సిపల్ మదన్‌మోహన్ తెలిపారు. ఫిషరీస్‌లో పీజీ లేదా ఎంఎస్సీ జువాలజీలో 55% మార్కులు కలిగినవారు అర్హులని, నెట్, సెట్, పీహెచ్‌డీ ఉన్న వారికి ప్రాధాన్యం ఉంటుందన్నారు. అర్హులు ఈ నెల 24 మధ్యాహ్నం 12 గంటల్లోపు కళాశాలకు హాజరుకావాలని సూచించారు.

## హీరోయిన్ అభిరామి చేతులమీదుగా 'కలర్స్ హెల్త్‌కేర్' బ్రాంచ్ ప్రారంభం



- **ప్రముఖ హెల్త్ అండ్ వెల్‌నెస్ సంస్థ 'కలర్స్ హెల్త్‌కేర్'**
- **మధురైలో 'కలర్స్ 2.0' నూతన బ్రాంచ్ ఏర్పాటు**
- **బరువు నియంత్రణ, చర్మం, కేశ సంరక్షణకు ఆధునిక వెల్‌నెస్ సేవలు**

**మధురై:**

ప్రముఖ హెల్త్ అండ్ వెల్‌నెస్ సంస్థ 'కలర్స్ హెల్త్‌కేర్' తమిళనాడులోని మధురై నగరంలో తన నూతన బ్రాంచ్‌ను ఘనంగా ప్రారంభించింది. 'కలర్స్ 2.0' పేరుతో ఏర్పాటు చేసిన ఈ ఆధునిక వెల్‌నెస్ కేంద్రాన్ని ప్రముఖ హీరోయిన్ అభిరామి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా హీరోయిన్ అభిరామి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరి జీవనశైలి, ఆరోగ్యం ఎంతో ముఖ్యమని అన్నారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని మధురై నగరంలో 'కలర్స్ 2.0' కొత్త బ్రాంచ్‌ను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. బరువు నియంత్రణతో పాటు చర్మం, జుట్టు సమస్యలతో బాధపడుతున్న వారికి ఇలాంటి ప్రత్యేక వెల్‌నెస్ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఇప్పటికే వెలచ్చేరి, కుంభకోణం, చెన్నై తదితర నగరాల్లో బ్రాంచ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాజాగా చారిత్రక, సాంస్కృతిక నగరమైన మధురైలో 'కలర్స్ 2.0' నూతన బ్రాంచ్‌ను ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు.మధురై నగరంలోని చొక్కికులంలోని గోఖలే రోడ్డులో ఉన్న 'ఆరా ఎంటర్‌ప్రైజెస్' వద్ద 'కలర్స్ 2.0' నూతన బ్రాంచ్‌ను పూర్తి సౌకర్యాలతో ఏర్పాటు చేశారు. ఈ కేంద్రంలో ప్రపంచస్థాయి ప్రమాణాలతో బరువు నియంత్రణ కార్యక్రమాలతో పాటు చర్మ సౌందర్యం, కేశ సంరక్షణకు సంబంధించిన ఆధునిక చికిత్సలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ప్రారంభోత్సవం సందర్భంగా 'కలర్స్ హెల్త్‌కేర్' ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించింది. ఒక ప్యాకేజీ తీసుకుంటే మరో ప్యాకేజీని ఉచితంగా అందిస్తున్నట్లు సంస్థ తెలిపింది.అందరికీ మెరుగైన ఆరోగ్య, సౌందర్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా 'కలర్స్ హెల్త్‌కేర్' యాజమాన్యం పేర్కొంది. 5ఎం మీడియా ఆధ్వర్యంలో, జైదీప్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక యువతతో పాటు పలువురు ప్రముఖులు, వెల్‌నెస్ రంగానికి చెందిన నిపుణులు, సంస్థ ప్రతినిధులు, సిబ్బంది, ఆహ్వానితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటరు నమోదు జాబితా
# సవరణల మార్గదర్శకాలు

**వనపర్తి ఆగస్టు 22 (వుదయం ప్రతినిధి)**

2002 ఓటరు జాబితా కి 2026 లో రూపొందించిన ముసాయిదా ఓటరు జాబితాలో పేరు అక్షర దోషం లేదా ఇతరత్రా దోషాల వల్ల అనామలిస్ జాబితాలో ఉన్న వారి పేర్లు జాబితా నుండి తొలగిపోకుండా జాగ్రత్త తీసుకోండి *ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు ఉండినో మ్యాపింగ్ జాబితాలో ఉన్న వారికి హియరింగ్ నిర్వహించండిఅనామిలిస్ కామనో మ్యాపింగ్ జాబితాలో ఉన్న ఓటర్లకు నోటీసులు సిద్ధం చేసి పంపిణీ చేసేందుకు సిద్ధం చేసుకోండి ఏ ఈ ఆర్ ఓ లను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ 2002 ఓటరు జాబితాలో ఉన్న పేరుకు ప్రస్తుతం తయారుచేసిన ముసాయిదా జాబితాలో ఉన్న పేరులో అక్షర దోషమున్న లేదా వారి సర్ నేమ్ లో తేడా ఉన్న వయసులో తేడాలు ఉన్న అలాంటి చిన్న చిన్న దోషాలు ఉన్న వారిని అనామిలీస్ జాబితాలో పెట్టడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అలాంటి వారికి నోటీసులిచ్చి వారి వద్ద నుండి తగిన ఆధారాలు తీసుకొని వెంటనే అప్లోడ్ చేసేసి జాబితాలో వారి పేరు తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఇందుకు అను బి ఎల్ వో లకు పూర్తి శిక్షణ ఇవ్వాలని ఏఈఆర్ఓ లను ఆదేశించారు. నో మ్యాపింగ్ జాబితాలో పేర్లు ఉన్నవారికి సైతం నోటీసులు జారీ చేసి వెంటనే తగిన ఆధారాలు తీసుకోవాలని అనంతరం ఒకరోజు హియరింగ్ కు పిలిచి వారు భారత దేశ పౌరులమని నిరూపించుకునే విధంగా అవకాశం కల్పించి తగిన ఆధారాలతో ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు అన్ మ్యాపింగ్ లో పేర్లు ఉన్నవారు ఏ ఈ ఆర్ ఓ ల ద్వారా నిర్వహించే హియరింగ్ కు హాజరై వారు భారతీయులమని రుజువు చేసుకునే విధంగా తగిన గుర్తింపు కార్డులను ఆధారంగా చూపించాల్సి ఉంటుందని లేనిపక్షంలో వారి పేర్లను జాబితా నుండి తొలగించడం జరుగుతుంది అన్నారు. భారతీయ పౌరుడిగా రుజువు చేసుకునేందుకు 11 రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒక గుర్తింపు కార్డు తోపాటు ఆధార్ కార్డును చూపించాల్సి ఉంటుంది. హియరింగ్ ఎప్పుడు నిర్వహిస్తారు, ఎక్కడ నిర్వహిస్తారు అనేది నోటీసులో పేర్కొనడం జరుగుతుంది. ప్రస్తుత ముసాయిదా ఓటరు జాబితాలో అనామలీస్ జాబితాలో 74462 మంది ఓటర్ల పేర్లు ఉన్నాయని, అదేవిధంగా బిఎల్ఓ ల ద్వారా మ్యాపింగ్ కాని వారు 12027 మంది ఓటర్లు ఉన్నట్లు ఎలక్షన్ కమిషన్ తెలిపారు. మొత్తం 86489 మంది ఓటర్లకు నోటీసులు జారీ చేయడం జరుగుతుంది. నో మ్యాపింగ్ జాబితాలో ఉన్న వారు తేదీ 171984 కంటే ముందు జన్మించిన వారు ఉంటే తన గుర్తింపు కార్డు సమర్పిస్తే సరిపోతుంది. 1984 నుండి 2007 మధ్యలో జన్మించిన వారు తన గుర్తింపు కార్డుతో పాటు తన తల్లి లేదా తండ్రి గుర్తింపు కార్డు ఆధారంగా చూపించాల్సి ఉంటుంది. 2007 తర్వాత పుట్టిన వారు తన గుర్తింపు కార్డుతో పాటు తన తల్లి మరియు తండ్రి ఇద్దరి గుర్తింపు కార్డులు సమర్పించాల్సి ఉంటుందని తెలియజేసారు. నోటీసులు జారీ చేసే ప్రక్రియ, అనామలీస్ ఎలెక్టర్లకు నోటీసులు దాడి చేసి వెంటనే వారి నుండి తగిన ఆధారం తీసుకొని అప్లోడ్ చేసే విధంగా బిఎల్ఓ లకు సోమ, మంగళవారాల్లో శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ టి వినోద్ కుమార్, ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, ఈఆర్వోలు, ఏ ఈ ఆర్ వో లు, సూపర్వైజర్లు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు



# పెంచికలపాడుకు బస్సు సౌకర్యం ఏదీ?

- **స్టేజీ వరకు నడకే దిక్కు.. విద్యార్థుల అవస్థలు పట్టించుకోరా?**
- **ఆర్టీసీ అధికారులు స్పందించాలి: సర్పంచ్ కె. ఆంజనేయులు**

**గట్టు ఆగస్టు 22 (వుదయం బ్యూరో)**

బస్సు సౌకర్యం లేక పెంచికలపాడు గ్రామ ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా విద్యార్థుల పరిస్థితి దయనీయంగా మారింది. గ్రామం నుంచి పెంచికలపాడు స్టేజీ వరకు కాలినడకన వెళ్లి, అక్కడి నుంచి బస్సు ఎక్కి గద్వాలకు చేరుకోవాల్సిన దుస్థితి నెలకొంది. గ్రామానికి నేరుగా ఆర్టీసీ బస్సు సర్వీసు ఏర్పాటు చేయాలని సర్పంచ్ కె. ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సర్పంచ్ కె. ఆంజనేయులు, ఉప సర్పంచ్ ముహమ్మద్ శనివారం డిపో మేనేజర్ శ్రీధర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, ఉద్యోగులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. చదువుకోసం నిత్యం నడక ప్రయాణం గద్వాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులు ప్రతిరోజూ గ్రామం నుంచి స్టేజీ వరకు నడిచి వెళ్లాల్సి వస్తోందని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం వేళల్లో సమయానికి బస్సు అందకపోవడం, తిరుగు ప్రయాణంలో రవాణా ఇబ్బందులు ఎదురవుతుండటంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. గ్రామానికి బస్సు వస్తేనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. ప్రైవేటు వాహనాలే ఆధారం గ్రామ ప్రజలకు అత్యవసర పనుల కోసం బయటకు వెళ్లాల్సి వచ్చినా సరైన ప్రజా రవాణా సౌకర్యం లేదని తెలిపారు. దీంతో



ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోందని, ఇది పేద, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం మోపుతోందన్నారు. మహిళలు, వృద్ధులు ప్రయాణించేందుకు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఇకనైనా స్పందించాలి ప్రజా రవాణా ప్రతి గ్రామానికి అందుబాటులో ఉండేలా చూడాల్సిన బాధ్యత ఆర్టీసీపై ఉందని సర్పంచ్ పేర్కొన్నారు. పెంచికలపాడు గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు ఇకనైనా స్పందించాలని కోరారు. గ్రామంలోకే నేరుగా ఆర్టీసీ బస్సు నడిపి విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, మహిళలు, వృద్ధులకు రవాణా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామ ప్రజల చిరకాల డిమాండ్‌ను అధికారులు సానుకూలంగా పరిగణించి వెంటనే బస్సు సర్వీసు ప్రారంభించాలని సర్పంచ్ కె. ఆంజనేయులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎండి ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఎస్సీలకు కేటాయించాలి

**జహీరాబాద్ ఆగస్టు23 (వుదయం )**

జహీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఎస్సీ వర్గాలకు కేటాయించి సామాజిక న్యాయం చేయాలని కోరుతూ జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది.జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని 5 మండలాలు, 2 పట్టణాలు ఉన్నప్పటికీ, ఇప్పటివరకు ఏ ఒక్క మండలానికి కూడా ఎస్సీ వర్గానికి చెందిన వారిని పార్టీ మండల అధ్యక్షులుగా నియమించలేదని వారు తెలిపారు. దీంతో రాజకీయ ప్రాతినిధ్యంలో ఎస్సీ వర్గాలకు తగిన ప్రాధాన్యత దక్కడం లేదని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో జహీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఎస్సీ వర్గాలకు కేటాయించి, ఎస్సీ నాయకులకు రాజకీయంగా అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జిని కోరారు. సామాజిక న్యాయం, సమాన ప్రాతినిధ్యం దిశగా పార్టీ అధిష్ఠానం సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో కండెం నరసింహులు, కౌన్సిలర్ మహేష్, అరుంధతి సంఘం సెక్రెటరీ రాయపల్లి రామచందర్, ,కాగ్రెస్ పార్టీ సీనియర్



నాయకులు జైరాజ్, జ్ఞానరత్నం, మోహన్, రాయకోటి నరసింహులు ,చిన్న అలెగ్జాండర్ రాచయ్య, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీబీసీ ఛైర్మన్‌గా శ్రీధర్ వర్మ భాధ్యతలు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి
# హాజరైన నందమూరి కుటుంబ సభ్యులు, పలువురు నాయకులు

**(వుదయం, హైదరాబాద్):**

తిరుమల తిరుపతి దేవస్థానంకి చెందిన శ్రీవేంకటేశ్వర భక్తి ఛానల్ (ఎస్వీబీసీ) నూతన ఛైర్మన్‌గా శ్రీధరవర్మ బాధ్యతలు స్వీకరించారు. అలిపిరి సమీపంలోని ఎస్వీబీసీ కార్యాలయంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కూటమి నేతలు శ్రీధరవర్మను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్వీబీసీ ఛైర్మన్‌గా అవకాశం రావడం ఎంతో సంతోషంగా ఉందని శ్రీధరవర్మ పేర్కొన్నారు. శ్రీవేంకటేశ్వర స్వామి ఖ్యాతిని, హిందూ ధర్మాన్ని ప్రపంచ వ్యాప్తంగా వ్యాప్తి చేయడంలో ఎస్వీబీసీ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఉద్యోగులందరితో సమన్వయంతో కలిసి పనిచేస్తానని తెలిపారు. ఎస్వీబీసీ ఛైర్మన్‌గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి, మంత్రి నారా లోకేష్ గారికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారికి, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గారికి జీవితాంతం రుణపడి ఉంటానని శ్రీధర్ వర్మ తెలిపారు. శ్రీ రంగనాయకుల మండపంలో ఆశీర్వాదాలు అందుకున్న ఎస్వీబీసీ చైర్మన్ శ్రీధర్ వర్మ గారు అనంతరం తిరుమల నుండి తిరుపతికి చేరి ఎస్విబిసి చైర్మన్ గా తన బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన నందమూరి



కుటుంబ సభ్యులు నందమూరి మోహన్ కృష్ణ గారు, నందమూరి రామకృష్ణ గారు, నందమూరి మోహన రూపా గారు, కామినేని సీమంతిని గారు, దగ్గుబాటి నివేదిత గారు, ఏపీ ఎఫ్ డి సి చైర్మన్ భారత భూషణ్ గారు, తెలుగు చిత్ర నిర్మాతల మండలి సెక్రటరీ తుమ్మల ప్రసన్నకుమార్ గారు హాజరై శ్రీధర్ వర్మ గారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నందమూరి మోహనకృష్ణ గారు మాట్లాడుతూ... "నా సోదర సమానుడు శ్రీధర్ వర్మకు ఎస్వీబీసీ చైర్మన్ గా ఎంపికైనందుకుగాను నా శుభాకాంక్షలు. రక్తం పంచుకుని పుట్టకపోయినా ఆప్యాయత అనురాగాలలో నాకు మా సోదరుడు ఎలాగో రాజు గారి పిల్లలు కూడా అంతే. నాడు రామారావు గారు తొలి పార్టీ టికెట్ రాజు గారికి ఇచ్చినప్పటికీ ఆయన తనకు టికెట్ వద్దు అని అనడంతో శ్రీవారి సేవలో ఉండాలంటూ నాన్నగారి కోరికను కాదనకుండా టిటిడి కోసం పనిచేశారు. అభివృద్ధి కోసం ఆయన స్వయంగా ముందుకు వచ్చి తన భూమిని దానం చేశారు. నాన్నగారి తరం నుండి ఆ కుటుంబం మాకు అండగా ఉన్నారు. అటువంటి రాజుగారి కుమారుడు నేడు తన వారసత్వాన్ని నిలబెట్టుకుంటూ టిటిడి ఎస్వీబీసీ చైర్మన్ గా ఎంపిక అవడం చాలా సంతోషకరం" అన్నారు. నందమూరి రామకృష్ణ గారు మాట్లాడుతూ... "రామారావు గారి అభిమాని ఎన్టీఆర్ రాజుగా ప్రసిద్ధి చెందిన రాజుగారి కుమారుడు శ్రీధర్ వర్మ నేడు ఎస్విబిసి చైర్మన్ గా నియమించబడటం మా కుటుంబ సభ్యులకు ఆనందకరం. ఆయన దానికి అర్హుడు. గత నాలుగు తరాలుగా ఆ కుటుంబం స్వామివారి సేవలో ఉన్నారు. ఎన్టీఆర్ రాజుగారు చాలా నమ్మకంగా ఉండేవారు, స్వామివారి విషయంలో బాగా స్ట్రిక్ట్ గా ఉండేవారు. అటువంటి మహానుభావుడు కొడుకు శ్రీధర్ వర్మ ఆయన బాటలో నడుస్తూ ఎస్వీబీసీ ఛానల్ ను మరింత ఉన్నత స్థానానికి తీసుకువెళ్తారని కోరుకుంటున్నాను. ఆయనకు ఆయన కుటుంబ సభ్యులకు నాన్నగారు అలాగే రాజు గారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయి. నందమూరి మోహన రూప గారు మాట్లాడుతూ... "నేడు నందమూరి కుటుంబమంతా చాలా ఆనందించే రోజు. మా పెదనాన్న గారు ఎన్టీఆర్ రాజు గారికి గొప్ప గౌరవం దక్కింది. రాజు గారు రామారావు గారి అభిమానిగా ఉంటూ నిస్వార్థంగా ఆయన కోసం పనిచేశారు. విలువలతో కూడిన వ్యక్తి రాజుగారు, చివరి వరకు అలాగే ఉన్నారు. అటువంటి అరుదైన వ్యక్తికి కుమారుడు మా అన్నయ్య శ్రీధర్ వర్మ గారు నేడు ఎస్విబిసి చైర్మన్ గా ఎంపిక కావడం సంతోషకరం. ఆ పదవికి అయిన పూర్తిగా న్యాయం చేస్తారని కోరుకుంటున్నాను. అలాగే ఆయనకు ఇటువంటి గౌరవం ఇచ్చిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు అనుకుంటున్నాను" అన్నారు.

# పాలకులను నిలదీసే పత్రికా స్వేచ్ఛను స్వాగతిస్తాం

- **హైదరాబాద్‌లో లాంఛనంగా 'ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్' ప్రారంభం**
- **జర్నలిజం కేవలం వ్యాపారం కాదు.. అదొక సామాజిక బాధ్యత**
- **ఖర్గే సభ తర్వాత జరిగిన శుద్ధీకరణ గురించి ప్రశ్నించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

**హైదరాబాద్, ఆగస్టు ,22:**



ప్రజాస్వామ్య మనుగడకు పాలకులను ప్రశ్నించే పత్రికా స్వేచ్ఛ అత్యంత కీలకమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. విమర్శలను స్వీకరించే ధైర్యం ప్రభుత్వాలకు ఉండాలని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా ఎనిమిది ప్రెస్ క్లబ్‌ల ప్రతినిధులు ఏకతాటిపైకి వచ్చి హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన 'ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్'ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఐఏఎస్ ఆఫీసర్స్ క్లబ్ లో శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ది హిందూ పత్రిక మాజీ ఎడిటర్ ఎన్. రామ్, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాసరెడ్డి, ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ సంగీత బారోచ్, కరవన్ పత్రిక ఎడిటర్ అనంతనాథ్, ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్ నుంచి గౌతమ్ లహరి, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ విజయ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. భారతీయ జర్నలిజం వారసత్వాన్ని, ప్రస్తుత సవాళ్లను ఆయన సోదాహరణంగా వివరించారు.విపక్షను ప్రశ్నించాల్సిన బాధ్యత పత్రికలదే అని చెప్పారు. సమాజంలో జరుగుతున్న ఘటనలను కేవలం రిపోర్ట్ చేయడమే కాకుండా, వాటి అంతరార్థాన్ని ప్రశ్నించాల్సిన బాధ్యత జర్నలిజంపై ఉందని భట్టి స్పష్టం చేశారు. ఇటీవల కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హల్ద్వానీలోని రామ్‌లీలా మైదానంలో ప్రసంగించిన రెండు రోజుల తర్వాత, కొందరు అక్కడ 'శుద్ధీకరణ' కార్యక్రమం నిర్వహించడాన్ని ఆయన ప్రశ్నించారు.
యంగ్ ఇండియా, నవజీవన్, హరిజన్ పత్రికల ద్వారా జాతిపిత మహాత్మా గాంధీ ప్రజలను స్వాతంత్ర్యోద్యమం వైపు మళ్లించారని అన్నారు.
మూక్ నాయక్, బహిష్కృత భారత్ వంటి పత్రికలను బాబాసాహెబ్ అంబేద్కర్ స్థాపించి అణగారిన వర్గాలకు గొంతుకనిచ్చారని అన్నారు. కేసరి, మరాఠా పత్రికల ద్వారా లోకమాన్య బాలగంగాధర్ తిలక్ వలస పాలకులను సవాలు చేశారని అన్నారు.
దాదాభాయ్ నౌరోజీ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ లాంటి వారంతా పత్రికలను సామాజిక, రాజకీయ సంస్కరణలకు ఆయుధాలుగా మలిచారని ఆయన కొనియాడారు. ఆ కాలంలో అమృత బజార్ పత్రిక, ది హిందూ వంటివి ప్రజల గొంతుకలుగా నిలిచాయని చెప్పారు.
ఈ కాలంలో సమాచార కొరత లేదు.. నమ్మకం కొరత ఉంది. అందరూ ప్రచురించగలిగే పరిస్థితుల్లో జర్నలిస్టు వద్ద అత్యంత విలువైన ఆస్తి ప్రింటింగ్ ప్రెస్ కాదు.. విశ్వసనీయత అని భట్టి విక్రమార్క అన్నారు.జర్నలిజాన్ని రక్షించాలంటే జర్నలిస్టులను కూడా రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టుల భద్రత, గౌరవం, ఉద్యోగ పరిస్థితులు, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఫెడరేషన్‌ను కోరారు. ముఖ్యంగా జిల్లా, చిన్న పట్టణాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోవాలని సూచించారు.గ్రామీణ, జిల్లా స్థాయి జర్నలిస్టులు ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. పాఠశాలలో ఉపాధ్యాయులు లేకపోవడం, ఆసుపత్రుల్లో వైద్యులు లేకపోవడం, సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కాకపోవడం వంటి అంశాలను ప్రభుత్వానికి ముందుగా తెలియజేసేది తరచుగా స్థానిక జర్నలిస్టులేనన్నారు. "ప్రభుత్వం వినడానికి సిద్ధంగా ఉంటే.. మంచి జర్నలిస్టు ప్రభుత్వానికి అత్యుత్తమ ముందస్తు హెచ్చరిక వ్యవస్థ వంటివారు" అని పేర్కొన్నారు.
తెలంగాణ ప్రజల స్వభావంలోనే స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే సంప్రదాయం ఉందని భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ ఉద్యమాలు, సాహిత్యం, సంస్కృతిపై ఈ స్వభావం ప్రభావం చూపిందని తెలిపారు. భావ ప్రకటనా స్వేచ్ఛకు తెలంగాణలో ఎంతో ప్రాధాన్యత ఉందని, తమతో విభేదించే గొంతుకలను వినే ధైర్యం ప్రజా జీవితంలో ఉన్నవారికి ఉండాలని అన్నారు.కొత్తగా ఏర్పడిన ఫెడరేషన్ కేవలం మరో సంస్థగా కాకుండా ఒక బలమైన సంస్థగా ఎదగాలని ఆకాంక్షించారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, వృత్తి ప్రమాణాలు, పత్రికా స్వేచ్ఛ పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు.
"అధికారంలో ఉన్నవారిని వదలకండి.. అదే సమయంలో మీ వృత్తి ప్రమాణాలను కూడా వదలకండి. మమ్మల్ని జవాబుదారీగా ఉంచండి. మిమ్మల్ని మీరు మీ ప్రమాణాలకు జవాబుదారీగా ఉంచుకోండి. ఈ రెండింటి ప్రయోజనం చివరికి పౌరుడికే దక్కాలి" అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా విజేతలకు జ్ఞాపక నగదు బహుమతి, జ్ఞాపిక లతో సహా పురస్కారాలను ముఖ్య అతిథులు అందజేశారు. ఢిల్లీ, కోల్కత్తా, త్రిపుర, మధ్యప్రదేశ్, ముంబై, అహ్మదాబాద్, చెన్నై, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో ప్రతినిధులు సహా హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ఏ. రాజేష్, అరుణ అత్తలూరి, జాయింట్ సెక్రెటరీ చిలుకూరి హరిప్రసాద్, వర్దెల్లి బాపూరావు, కోశాధికారి రమేష్ వైట్ల, కార్యవర్గ సభ్యులు ఎన్. శ్రీనివాస్ రెడ్డి, ఉమాదేవి, ముత్యాల సత్తిబాబు, అమిత్ బట్టు, రచన ముడుంబై, వనం నాగరాజు,మర్యాద రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శనీయుడు రాజా
# బహదూర్ వెంకట్రామారెడ్డి

**నారాయణపేట టౌన్ ఆగస్టు 22(వుదయం ప్రతినిధి)**

నిజాం పరిపాలనలో రాజా బహుదూర్ వెంకట్రామారెడ్డి కొత్వాల్ గా పనిచేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో గల పేద రెడ్డి విద్యార్థులకు విద్యతోపాటు వారు ఉండి ఉన్నత చదువులు చదువుకునేందుకు నిజాం నవాబును ఒప్పించి హైదరాబాద్ లో రెడ్డి హాస్టల్ ఏర్పాటు చేయడం తోపాటు రెడ్డి మహిళల కొరకు వసతి గృహలను ఏర్పాటు చేసి నిస్వార్థ సేవలను అందించిన మహానీయుడని జిల్లా రెడ్డి సేవా సంఘం గౌరవ అధ్యక్షులు కే సుదర్శన్ రెడ్డి, అధ్యక్షులు వెంకట్రామ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గవినోళ్ల వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం కృష్ణ గోకులం పాఠశాలలో రాజా బహుదూర్ వెంకట్రామారెడ్డి 158జయంతిని జిల్లా రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళార్పించి మిఠాయిలు పంపిణి చేశారు. అనంతరం వారు మాట్లాడుతు రాజా బహుదూర్ వెంకట్రామా రెడ్డి వనపర్తి జిల్లా రాయంపేట గ్రామంలో జన్మించి నిజాం పరిపాలనలో కొత్వాల్ గా అంకితభావంతో పనిచేసి పేద రెడ్డి మహిళల చదువుకు ప్రాముఖ్యత నందించిన ఆదర్శనీయుడని అన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ రెడ్డి సేవాసమితి అధ్యక్షులు జి ఆర్ రెడ్డి, మండల అధ్యక్షులు బాస్కర్ రెడ్డి ,సత్యనారాయణ రెడ్డి ,సర్పంచ్ మధు సుధన్ రెడ్డి, పెద్ద రాం రెడ్డి,చిన్న రాం రెడ్డి ,అనంత్ రెడ్డి ,రాఘవరెడ్డి ,వెంకట్ రెడ్డి ,మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సాయుధ చైతన్య పాఠశాలకు
# సరికొత్త సొబగులు

- **20 ఏళ్లుగా పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత.. విద్యార్థుల ప్రతిభ ప్రశంసనీయం**
- **బెటాలియన్ అభివృద్ధికి అన్ని విధాలా సహకారం: అదనపు డీజీపీ సంజయ్‌కుమార్ జైన్**

**ఎర్రవల్లి, ఆగస్టు 22 (వుదయం బ్యూరో)**

విద్యతోపాటు క్రమశిక్షణ, దేశభక్తి, సేవాభావాన్ని పెంపొందిస్తూ సాయుధ చైతన్య పాఠశాల విద్యార్థులు కనబరుస్తున్న ప్రతిభ అభినందనీయమని టీజీఎస్పీ బెటాలియన్ల అదనపు డీజీపీ సంజయ్‌కుమార్ జైన్ అన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం పాఠశాలలో మౌలిక వసతులను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ఎర్రవల్లి మండల కేంద్రంలోని పదో పోలీస్ బెటాలియన్ సాయుధ చైతన్య పాఠశాలలో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులు, అతిథి గృహ భవనాన్ని శనివారం అదనపు డీజీపీ సంజయ్‌కుమార్ జైన్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు డీజీపీ సంజయ్‌కుమార్ జైన్ మాట్లాడుతూ తక్కువ సమయంలోనే అన్ని వసతులతో అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తి చేయడం అభినందనీయమన్నారు. బెటాలియన్ అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయడం వల్లే పాఠశాల అభివృద్ధి సాధ్యమవుతోందన్నారు. విద్యార్థులు డిజిటల్ తరగతులను సద్వినియోగం చేసుకుని విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో టాపర్లుగా నిలిచేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.

**వందశాతం ఉత్తీర్ణతే పాఠశాల ఘనత**

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా సాయుధ చైతన్య పాఠశాలను అభివృద్ధి చేయడం గర్వకారణమన్నారు. వరుసగా 20 ఏళ్లుగా పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించడం పాఠశాల విద్యా ప్రమాణాలకు అద్దం పడుతోందని పేర్కొన్నారు. ప్రస్తుతం వెయ్యికి పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తుండటం పాఠశాలపై ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు.
తక్కువ సమయంలో అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని పూర్తి చేసిన సిబ్బందిని అభినందించిన కలెక్టర్.. భవిష్యత్తులో పాఠశాల మరింత అభివృద్ధి చెంది అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. బెటాలియన్‌లో అవసరమైన రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

**శాంతిభద్రతల పరిరక్షణలో బెటాలియన్ కీలక పాత్ర**

జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ బెటాలియన్ అభివృద్ధికి జిల్లా పోలీస్ శాఖ తరఫున అన్ని విధాలా సహకరిస్తామని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో బెటాలియన్ సిబ్బంది అందిస్తున్న సేవలను ప్రశంసించారు. అత్యవసర సమయాల్లో ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది అందిస్తున్న సేవలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు. అనంతరం విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పలువురు సిబ్బందికి అతిథులు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో బెటాలియన్ కమాండెంట్ జయరాజ్, అదనపు కమాండెంట్లు పార్థసారథిరెడ్డి, వెంకటరమణ, పాణి, డీఈఓ విజయలక్ష్మి, ఎంఈఓ అమీర్‌పాషా, పాఠశాల ప్రిన్సిపల్ శేషావలి, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క ఫోటో వేయి పదాల
# భావాన్ని తెలియజేస్తుంది

- **నిర్మల జగ్గారెడ్డి**

**సంగారెడ్డి,వుదయం:**

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో జిల్లా ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగ్యురే చిత్రపటానికి నివాళులర్పించారు.డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ఫోటో జర్నలిస్టులు సమాజ సేవలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ ఒక్క ఛాయాచిత్రం ప్రజల్లో, ప్రభుత్వ యంత్రాంగంలో కదలిక తీసుకురాగలదని పేర్కొన్నారు. ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ వెయ్యి పదాలు చెప్పలేని విషయాన్ని ఒక్క ఫోటో సులభంగా తెలియజేస్తుందని అన్నారు.అనంతరం ఫోటో జర్నలిస్టులను సన్మానించి, ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు, టీఎన్జీవో అధ్యక్షుడు జావిద్ అలీ, టీజీఓ అధ్యక్షుడు వైద్యనాథ్, ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు మొహమ్మద్ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.



# చక్కని ఆరోగ్యం

## యువతలోనూ అధికమవుతున్న పెద్ద పేగు క్యాన్సర్..



ప్రస్తుతం పెద్దలలో మాత్రమే కాదు, యువతలో కూడా పెద్దపేగు క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ఈ వ్యాధి చాలా కాలం పాటు ఎలాంటి స్పష్టమైన లక్షణాలు లేకుండా నెమ్మదిగా అభివృద్ధి చెందడం ఆందోళన కలిగించే అంశంగా మారింది. చాలా సందర్భాల్లో దాదాపు పదేళ్ల వరకు కూడా ఎలాంటి హెచ్చరికలు కనిపించడం లేదు. మల విసర్జనలో మార్పులు, రక్తస్రావం, కడుపు నొప్పి వంటి లక్షణాలు కనిపించే సమయానికి వ్యాధి ముదిరిపోయి ఉండే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అయితే రోజువారీ జీవితంలో కొన్ని సులభమైన అలవాట్లు పాటించడం ద్వారా పెద్దపేగు క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

ముఖ్యంగా సమయానికి స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం, ఆహారపు అలవాట్లలో మార్పులు తీసుకురావడం, శారీరక చురుకుదనం పెంచుకోవడం ఎంతో ముఖ్యమని చెబుతున్నారు.45 ఏళ్ల వయస్సు వచ్చిన తర్వాత క్రమం తప్పకుండా కొలొనోస్కోపీ పరీక్ష చేయించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకంటే పెద్దప్రేగు క్యాన్సర్ నిశ్శబ్దంగా అభివృద్ధి చెందుతుంది. లక్షణాలు బయటపడే సమయానికి అది ముందడుగు దశకు చేరి ఉండే ప్రమాదం ఉంటుంది. అందువల్ల ముందుగానే స్క్రీనింగ్ చేయించుకోవడం ద్వారా సమస్యను ప్రారంభ దశలోనే గుర్తించే అవకాశం ఉంటుంది. ఆహారంలో ఫైబర్ ఎక్కువగా ఉండే పదార్థాలు తీసుకోవడం కూడా చాలా అవసరం. రోజుకు కనీసం 30 గ్రాముల ఫైబర్ తీసుకుంటే పెద్దప్రేగు క్యాన్సర్ ప్రమాదం తగ్గే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. రోజువారీ ఫైబర్ వినియోగాన్ని కేవలం 10 గ్రాములు పెంచినా క్యాన్సర్ ప్రమాదం గణనీయంగా తగ్గుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. కూరగాయలు, పండ్లు, గింజలు, సంపూర్ణ ధాన్యాలు వంటి ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలని సూచిస్తున్నారు. ప్రాసెస్డ్ మాంసాహారం, రెడ్ మీట్ వినియోగాన్ని తగ్గించడం కూడా ముఖ్యమని చెబుతున్నారు. ప్రాసెస్డ్ మాంసాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ క్యాన్సర్‌కు కారణమయ్యే పదార్థంగా గుర్తించగా, రెడ్ మీట్‌ను కూడా ప్రమాదకరంగా పరిగణిస్తోంది. అందువల్ల వీటి వినియోగాన్ని తగ్గించడం ద్వారా పెద్దప్రేగు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. రోజుకు కనీసం 30 నిమిషాల పాటు శారీరక వ్యాయామం లేదా నడక చేయడం కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. వ్యాయామం వల్ల జీర్ణక్రియ మెరుగుపడి, వ్యర్థాలు పెద్దప్రేగులో ఎక్కువసేపు నిల్వ ఉండకుండా బయటకు వెళ్లిపోతాయి. దీని వల్ల హానికర పదార్థాలు పెద్దప్రేగు గోడలతో ఎక్కువసేపు సంబంధం కలిగి ఉండే ప్రమాదం తగ్గుతుంది. అలాగే మద్యం వినియోగాన్ని పూర్తిగా మానేయడం లేదా గణనీయంగా తగ్గించడం అవసరం. మద్యం పెద్దప్రేగు క్యాన్సర్‌కు నేరుగా ప్రమాద కారకంగా పనిచేస్తుంది. క్యాన్సర్ ప్రమాదం విషయంలో మద్యం సేవనానికి సురక్షితమైన పరిమితి అంటూ ఏదీ లేదు. పెద్ద ప్రేగు క్యాన్సర్‌ను పూర్తిగా నివారించడం సాధ్యం కాకపోయినా, ఆరోగ్యకరమైన జీవనశైలి, సమతుల ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

## రాత్రి భోజనం చేశాక కాసేపు నడిస్తే ఎన్నో లాభాలు..



భోజనం చేసిన వెంటనే కొద్దిసేపు నడవడం ఇప్పుడు సోషల్ మీడియాలో ఫార్ట్ వాక్స్ పేరుతో వైరల్ అవుతోంది. అయితే ఇది కొత్త అలవాటు కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. భోజనం తర్వాత స్వల్పంగా నడవడం జీర్ణక్రియకు చాలా కాలంగా సూచిస్తున్న సరళమైన అలవాట్లలో ఒకటని వివరిస్తున్నారు. ఈ చిన్న నడక కేవలం ఆహారం జీర్ణం కావడానికే కాదు, కడుపులో గ్యాస్, ఉబ్బరం తగ్గించడంలో, మలబద్ధకం తగ్గించడంలో, అలాగే రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో కూడా సహాయపడుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. జీర్ణాశయ ఆరోగ్య నిపుణుల ప్రకారం భోజనం చేసిన తర్వాత 5 నుంచి 15 నిమిషాల పాటు నెమ్మదిగా నడవడం వల్ల జీర్ణవ్యవస్థ చురుకుగా పనిచేస్తుంది. ఇంటి చుట్టూ, ఆఫీస్‌లో, ట్రెడ్‌మిల్‌పై లేదా బయట వీధిలో నెమ్మదిగా నడిచినా సరిపోతుందని చెబుతున్నారు. ముఖ్యంగా ఈ సమయంలో కఠినమైన వ్యాయామం చేయకుండా సాదాసీదా నడక మాత్రమే చేయాలని సూచిస్తున్నారు. భోజనం తర్వాత నడక వల్ల ఆహారం పేగుల్లో సులభంగా కదలడంలో సహాయం జరుగుతుంది. దీని వల్ల కడుపులో చిక్కుకుపోయిన గ్యాస్ బయటకు వెళ్లేందుకు అవకాశం ఉండి ఉబ్బరం తగ్గు తుంది. అలాగే పేగుల కదలికలు మెరుగుపడి మల విసర్జన సులభమవుతుంది. యాసిడ్ రిఫ్లక్స్ సమస్యతో బాధపడేవారికి కూడా ఈ అలవాటు కొంత ఉపశమనం ఇస్తుంది. భోజనం చేసిన వెంటనే పడుకోవడం లేదా కూర్చోవడం కంటే కొద్ది సేపు నడవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడి అసౌకర్యం తగ్గుతుం ది. ఈ అలవాటులో ప్రత్యేకమైన పరికరాలు, ఖరీదైన ఫిట్ నెస్ సామగ్రి అవసరం లేదు. ఎవరైనా సులభంగా రోజువారీ జీవితంలో భాగం చేసుకోవచ్చు. ముఖ్యంగా ఎక్కువసేపు కూర్చునే ఉద్యోగాలు చేసే వారికి భోజనం తర్వాత చిన్న నడక శరీరానికి చలనం కలిగించి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఫార్ట్ వాక్స్ చేయాలంటే ముందుగా భోజనం పూర్తి చేసిన తర్వాత కొద్దిసేపు ఆగాలి. ఆ తర్వాత నెమ్మదిగా, ఒత్తిడి లేకుండా నడవాలి. వేగంగా పరుగులు తీయడం లేదా గట్టిగా వ్యాయామం చేయడం మంచిది కాదు. రోజూ రాత్రి భోజనం తర్వాత ఇలా కొద్దిసేపు నడిస్తే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. సాధారణంగా కనిపించే ఈ అలవాటు దీర్ఘకాలంలో మంచి ఆరోగ్యానికి దోహదపడుతుంది. ముఖ్యంగా జీర్ణక్రియ సమస్యలు, గ్యాస్, మలబద్ధకం వంటి ఇబ్బందులు తరచూ ఎదురయ్యే వారు ఈ అలవాటును ప్రయత్నించవచ్చు.

## ఎర్ర జామ వర్సెస్ తెల్ల జామ ఏది ఆరోగ్యానికి మంచిది ?





ఎర్ర జామ, తెల్ల జామ రెండూ ఆరోగ్యానికి చాలా మంచివే. అయితే ఎర్ర జామలో నీటి శాతం ఎక్కువ, చక్కెర, కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. తెల్ల జామలో విటమిన్-సీ, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. మధుమేహం (షుగర్) ఉన్నవారికి బరువు తగ్గాలనుకునే వారికి ఎర్ర జామ కొంత మేలు చేస్తుంది. తెల్ల జామ ఎక్కువ తియ్యగా, రుచిగా ఉంటుంది. దీంట్లో షుగర్, స్టార్చ్, గింజల పరిమాణం అధికంగా ఉంటుంది. ఈ తెల్ల జామలో విటమిన్ C పుష్కలంగా ఉంటుంది. రోగ నిరోధక శక్తిని పెంచడంలో ఇది బాగా హెల్ప్ చేస్తుంది. తెల్ల జామను తింటే ఓవరాల్ హెల్త్ ఇంప్రూవ్ అవుతుంది. డైజేషన్ మెరుగై బరువు తగ్గడంలో హెల్ప్ చేస్తుంది. బ్లడ్‌లో షుగర్ లెవల్స్‌ని రెగ్యులేట్ చేయడంలో హెల్ప్ చేస్తుంది. మహిళలకు తెల్ల జామతో ఎన్నో బెనిఫిట్స్ ఉన్నాయి. చర్మ కణాలకు హైడ్రేషన్‌ని పెంచి తాజాగా ఉండేలా చేస్తుంది. పీరియడ్స్ సమయంలో వచ్చే పెయిన్ నుంచి రిలీఫ్‌ని ఇస్తుంది. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు క్యాన్సర్ కణాలతో పోరాడి ఈ వ్యాధి ముప్పుని తగ్గిస్తాయి. రోగనిరోధక శక్త పరంగా తెల్లజామకాయ బెస్ట్ అని చెబుతున్నారు ఆదర్శ గౌడ. ఎర్ర జామకాయలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. తెల్ల జామతో పోలిస్తే షుగర్, స్టార్చ్, విటమిన్ C కంటెంట్ తక్కువగా ఉంటుంది. ఈ ఎర్రజామలో గింజలు అంత ఎక్కువగా ఉండవు. లైకోపీన్ వంటి పవర్‌ఫుల్ యాంటీ ఆక్సిడెంట్, కెరోటినాయిడ్ల కారణంగా దీనిలోని గుజ్జుకి ఎరుపు రంగు వస్తుంది. ఇందులో లైకోపీన్ ఎక్కువగా ఉండటంతో గుండెకు రక్షణగా నిలుస్తుంది. చర్మ ఆరోగ్యాన్ని ఇంప్రూవ్ చేస్తుంది. విటమిన్ A, ఒమేగా–3, ఒమేగా– 6 ఫ్యాటీ ఆమ్లాలు సమృద్ధిగా ఉంటాయి. ఫైబర్‌తో నిండి ఉండటంతో డైజేషన్ మెరుగై వెయిట్ మేనేజ్‌మెంట్‌కు తోడ్పడుతుంది. ఇందులో చక్కెర కంటెంట్ తక్కువగా ఉండటం వల్ల షుగర్ పేషెంట్లకు మంచిది. అయితే రక్తంలో చక్కెరను తగ్గించే మందులు తీసుకుంటుంటే జామకాయను తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం. ఏదైనా శస్త్రచికిత్స తర్వాత వెంటనే జామ పండ్లు తినకూడదు. ఎందుకంటే జామ తినడం వల్ల రక్తస్రావం ప్రమాదం పెరుగుతుంది. దీంతో గాయం మానడం ఆలస్యం అవుతుందని చెబుతున్నారు.

## నెల రోజులు మానేస్తే!

రోజులు టీ మానేస్తే శరీరం అద్భుతమైన రీబూట్ ప్రక్రియకు లోనవుతుంది. ఈ మార్పు బాహ్య సౌందర్యానికే కాకుండా శరీరంలోని ప్రతి కణాన్నీ పునరుజ్జీవింపజేస్తుంది. ముఖంపై సహజమైన కాంతి రావడం నుంచి, మొండి మొటిమలు, మచ్చలు తగ్గడం వంటి మార్పులెన్నో చోటుచేసుకుంటాయి. కళ్ల కింద నలుపు మాయమై, ముఖం యవ్వనంగా మారుతుంది. లోలోపల అవయవాలు కూడా మరింత చురుగ్గా పనిచేస్తాయి. రక్తప్రసరణ మెరుగుపడి, మంచి నిద్రపట్టడంతోపాటు తెలియకుండానే మనలో ఒక కొత్త ఉత్సాహం ఉరకలేస్తుంది. టీలో ఉండే కెఫీన్ మన శరీరం నుంచి నీటిని త్వరగా బయటికి పంపించేస్తుంది. దీంతో చర్మం పొడిబారినట్లు కనిపిస్తుంది. కాబట్టి టీ మానేయడం వల్ల శరీరంలో నీటి శాతం స్థిరంగా ఉండి, చర్మకణాలకు తగిన తేమ అందుతుంది. తద్వారా ముఖం, బుగ్గలు తాజాగా మెరుస్తూ ఉంటాయి. టీ వల్ల చర్మంపై ఎర్రటి మచ్చలు, దురద, వాపు, గుల్లలు వచ్చేందుకు ఆస్కారం ఉంది. టీ మానేస్తే ఈ సమస్య తగ్గుతుంది. ముఖ్యంగా చకెర ఎకువగా తీసుకోవడం వల్ల చర్మాన్ని యవ్వనంగా ఉంచే కొలాజెన్, ఎలాస్టిన్ అనే ప్రొటీన్లు దెబ్బతింటాయి. ఇక టీ మానేసి నీళ్లు, హెర్బల్ డ్రింక్స్ తాగడం వల్ల లివర్, కిడ్నీలు చురుగ్గా పనిచేసి, రక్తాన్ని సమర్థంగా శుద్ధి చేస్తాయి. టీలో మనం కలిపే పాలు, చకెర మొటిమలకు మంచి మిత్రులు. చకెర తీసుకోవడం వల్ల ఇన్సులిన్ ఒకసారిగా పెరుగుతుంది. ఇది చర్మంలోని నూనె గ్రంథులను ప్రేరేపించి ముఖంపై ఎకువ నూనె ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో చర్మ రంధ్రాలు మూసుకుపోయి మొటిమలు వస్తాయి. ఇక పాలలోని హార్మోన్లు మొటిమలను ప్రేరేపిస్తాయి. టీ మానేయడం వల్ల నూనె ఉత్పత్తి తగ్గి కొత్త



మొటిమలు రావడం నెమ్మదిస్తుంది. కళ్ల కింద నలుపు రావడానికి ప్రధాన కారణం నిద్రలేమి. టీలో ఉండే కెఫీన్ నిద్రను కలిగించే మెదడులోని అడెనోసిన్‌ను అడ్డుకుంటుంది. టీ మానేయడం వల్ల శరీరం సహజమైన నిద్ర సైకిల్‌కు చేరుకుంటుంది. గాఢ నిద్ర పట్టడం వల్ల కళ్ల చుట్టూ ఉండే రక్తనాళాలు విశ్రాంతి పొందుతాయి. ఫలితంగా కళ్ల కింద డార్క్‌నెస్, కళ్ల కింద వాపు కూడా తగ్గుతుంది. అయితే ఒక్కసారిగా టీ మానేస్తే మొదటి వారం రోజులు కొంచెం ఇబ్బందిగా ఉండొచ్చు. తేలికపాటి తలనొప్పి, నీరసం, చిరాకు ఉండొచ్చు. అలాంటప్పుడు నెల రోజుల పాటు టీకి బదులుగా గోరువెచ్చని నీళ్లు, నిమ్మరసం, కొబ్బరినీళ్లు తాగడం వల్ల శరీరంలోని వ్యర్థాలు బయటికిపోయి సత్ఫలితాలు పొందగలుగుతారు.

## బాడీవాష్ వాడుతున్నారా?

స్నానం చేసేటప్పుడు సబ్బు ఉపయోగించడం చాలామందికి అలవాటే! అయితే కొంత మంది సబ్బుకు బదులుగా బాడీవాష్/షవర్ జెల్ వాడుతుంటారు. సబ్బు మాదిరిగానే దీన్ని ఎంచుకునేటప్పుడూ పలు విషయాలు దృష్టిలో ఉంచుకోవాలంటున్నారు సౌందర్య నిపుణులు. అప్పుడే చర్మ ఆరోగ్యాన్ని, అందాన్ని కాపాడుకోవచ్చని చెబుతున్నారు. అదెలాగో తెలుసుకుందాం రండి.. ఏ సౌందర్యోత్పత్తైనా చర్మతత్వాన్ని బట్టి ఎంచుకుంటాం. అప్పుడే చర్మంపై ప్రతికూల ప్రభావం పడకుండా ఉంటుంది. బాడీ వాష్‌కూ ఇది వర్తిస్తుందంటున్నారు నిపుణులు. జిడ్డు చర్మం, పొడి చర్మతత్వం, సున్నితమైన చర్మం.. ఇలా ఆయా చర్మతత్వాలకు నప్పే షవర్ జెల్స్ ప్రస్తుతం మార్కెట్లో దొరుకుతున్నాయి. ఈ క్రమంలో పొడి చర్మం ఉన్న వారు.. గ్లిజరిన్, షియా బటర్, కలబంద.. వంటి ఉత్పత్తులతో తయారైన బాడీవాష్‌లు ఎంచుకోవాలట. అదే సున్నితమైన చర్మమైతే.. సల్ఫేట్లు, పారబెన్స్ లేని; పరిమళాలు వాడని ఉత్పత్తిని ఎంచుకోవాల్సి ఉంటుందట. జిడ్డు చర్మంతో బాధపడే వారు.. నూనెలు, మాయిశ్చరైజర్లు ఉన్న వాటిని పక్కన పెట్టేయడమే మంచిదంటున్నారు. సాధారణ చర్మం కలిగిన వారు.. పైన పేర్కొన్న మూడింట్లో ఏదైనా ఉపయోగించవచ్చని చెబుతున్నారు. స్నానానికి ఉపయోగించే నీళ్లు మరీ చల్లగా, మరీ వేడిగా కాకుండా.. గోరువెచ్చగా ఉండేలా చూసుకోమంటారు నిపుణులు. బాడీ వాష్ ఉపయోగించేటప్పుడూ ఇది ముఖ్యమంటున్నారు. ఎందుకంటే గోరువెచ్చటి నీళ్లు చర్మంపై పేరుకొన్న మురికి, జిడ్డును సులభంగా తొలగిస్తాయట. తద్వారా చర్మం శుభ్రపడడమే కాకుండా.. చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుందంటున్నారు. స్నానం చేసే క్రమంలో నురగొచ్చేదాకా సబ్బు రుద్దుకోవడం చాలామందికి అలవాటు! నిజానికి దీనివల్ల చర్మం పొడిబారిపోతుంది. అందుకే బాడీ వాష్ కూడా మరీ ఎక్కువగా వాడద్దంటున్నారు నిపుణులు. కాస్త అటూఇటుగా సుమారు రెండు టేబుల్‌స్పూన్ల జెల్ అయితే చాలామందికి సరిపోతుందంటున్నారు. ఇక ఈ జెల్‌ను అరచేతిలో వేసుకొని.. రెండు చేతులతో శరీరానికి అప్లై చేసుకోవాలి. ఆపై లూఫా, స్పాంజి, వాష్‌క్లాత్, బాత్ గ్లోవ్స్.. వంటి వాటితో చర్మంపై గుండ్రంగా మసాజ్ చేస్తూ రుద్దుకోవాలి. తద్వారా చర్మం మృదువుగా మారడంతో పాటు ప్రకాశవంతంగా మెరిసిపోవచ్చు. అలాగే నురగ మొత్తం పోయేలా చర్మాన్ని శుభ్రం చేసుకోవడమూ ముఖ్యమే! ఇక స్నానం పూర్తయ్యాక పొడిగా తుడుచుకొని మాయిశ్చరైజర్ రాసుకోవడం మర్చిపోకూడదు. స్నానానికి బాడీవాష్/షవర్ జెల్ వాడడం వల్ల చర్మానికి పలు ప్రయోజనాలు చేకూరతాయని నిపుణులు చెబుతున్నారు. లూఫా, స్పాంజి వంటి వాటితో రుద్దుకోవడం వల్ల బాడీ వాష్‌లో ఉండే గ్లిజరిన్, కలబంద వంటి పదార్థాలు చర్మంలోకి ఇంకి.. చర్మం తేమగా, మృదువుగా మారుతుంది. అత్యవసర నూనెలు.. వంటి సహజ పరిమళాలు వాడి తయారుచేసిన బాడీ వాష్‌లు ప్రస్తుతం మార్కెట్లో దొరుకుతున్నాయి. వాటిని ఉపయోగిస్తే.. ఇటు చర్మానికి, అటు మనసుకు ఆహ్లాదకరంగా ఉంటుంది. కొన్ని షవర్ జెల్స్ స్క్రబ్ మాదిరిగా ఉంటాయి. వీటిని వాడడం వల్ల అటు స్క్రబ్, ఇటు స్నానం చేసిన ఫీలింగ్ ఒకేసారి కలుగుతుంది. దీనివల్ల కూడా చర్మం మృదువుగా, కాంతివంతంగా మారుతుంది. సున్నిత చర్మతత్వం ఉన్న వారికి సబ్బు కంటే బాడీ వాష్‌లే మేలంటున్నారు నిపుణులు. ఎందుకంటే వీటితో పోల్చితే సబ్బులో చర్మ ఆరోగ్యాన్ని దెబ్బతీసే రసాయనాలు ఎక్కువగా ఉంటాయట!

ఇక ప్రయాణాల్లో సబ్బు కంటే షవర్ జెల్స్ వాడడమే సౌకర్యంగా ఉంటుంది. ఒకవేళ చర్మతత్వానికి నప్పే బాడీ వాష్ ఎంచుకున్నప్పటికీ.. చర్మంపై అలర్జీ, దురద, ఎరుపెక్కడం, దద్దుర్లు.. వంటివి కనిపిస్తే దాన్ని వాడకపోవడమే మంచిది. అవసరమైతే ఈ విషయంలో నిపుణుల సలహా తీసుకోవడం మేలు!



## సోంపు కల్తీ అయిందా? కనిపెట్టాలంటే..!

మేడిపండు మాదిరిగా చూడ్డానికి ఆకర్షణీయంగానే కనిపించినా.. మార్కెట్లో చాలా పదార్థాలు కల్తీ అవుతున్నాయన్న విషయం ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. వీటిలో సోంపు కూడా చేరిపోయిందంటోంది 'గుజరాత్ ఆహార భద్రతా విభాగం'. ఇటీవలే అక్కడ జరిపిన ఆహార భద్రతా తనిఖీల్లో సోంపు కల్తీ అయినట్లుగా అధికారులు గుర్తించారు. అయితే అందులో కల్తీ ఎంత మేర ఉందో తెలుసుకోవడానికి దాని నమూనాల్ని పరీక్షల కోసం ప్రయోగశాలకు పంపించారట! ఇలా సోంపు కల్తీ వ్యవహారం దేశవ్యాప్తంగా ఆహార పదార్థాల భద్రతపై మరోసారి ఆందోళనల్ని రేకెత్తిస్తోంది. ఈ నేపథ్యంలో మనం కొనే సోంపు అసలైందా? కల్తీనా? కనిపెట్టాలంటే ఈ సింపుల్ చిట్కాలు పాటించాలంటున్నారు నిపుణులు. సోంపును కొందరు మౌత్ ఫ్రెష్నర్‌గా వాడితే.. మరికొందరు వంటకాలు, స్వీట్ల తయారీలో ఉపయోగిస్తుంటారు. వంటలకు అమోఘమైన రుచిని అందించే ఈ పదార్థం ఎన్నో పోషకాల మిళితం అంటున్నారు నిపుణులు. యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ నిండి ఉండే సోంపు.. జీర్ణశక్తిని పెంచడంలో, నోటి దుర్వాసనను దూరం చేయడంలో, బరువు అదుపులో ఉంచుకోవడానికి, గుండె ఆరోగ్యానికి, నెలసరి సమస్యల్ని దూరం చేసుకోవడానికి.. ఇలా దీంతో ఆరోగ్యపరంగా ఎన్నో ప్రయోజనాలున్నాయంటున్నారు. అయితే ఈ రోజుల్లో చాలావరకు ఆహార పదార్థాలు కల్తీ అవుతున్నట్లే.. సోంపు కూడా వివిధ రకాలుగా కల్తీ అవుతోందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో చూడ్డానికి ఆకర్షణీయంగా కనిపించాలని కృత్రిమ రంగులు, రసాయనాలు కలపడం; సోంపును పోలిన గడ్డి గింజల్ని ఇందులో కలిపి విక్రయించడం.. ఇలా కలుషితమైన ఈ పదార్థాన్ని తీసుకోవడం వల్ల ఆరోగ్యంపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందంటున్నారు. ముఖ్యంగా వికారం, వాంతులు, అజీర్తి, గ్యాస్ట్రిక్ సమస్యలు, కడుపు నొప్పి, విరేచనాలు, గొంతులో అలర్జీ.. వంటి దుష్ప్రభావాలు కనిపిస్తాయని చెబుతున్నారు. ఇక చిన్నారులు, గర్భిణులు, వృద్ధులు; కాలేయ, మూత్ర పిండాల సంబంధిత అనారోగ్యాలున్న వారికి ఈ కల్తీ సోంపు మరింత హానికరం అంటున్నారు. అలాగే వీటి మెరుపును పెంచడానికి కలిపే సింథటిక్, కృత్రిమ రంగులతో.. కొంతమందిలో తలనొప్పి, మగతగా అనిపించడం, చర్మ అలర్జీలు.. వంటి సమస్యలొచ్చే ప్రమాదమూ లేకపోలేదంటున్నారు. అయితే ఇలా కల్తీ అయిన సోంపు తిని.. ఆరోగ్య సమస్యల్ని కొని తెచ్చుకోవడం కంటే.. కొనే ముందే కల్తీని గుర్తించి జాగ్రత్తపడడం మంచిదంటున్నారు నిపుణులు. ఇందుకోసం ఈ చిన్న చిన్న చిట్కాలు ఉపయోగపడతాయంటున్నారు. అసహజ రంగు, మెరుపు, గింజలన్నీ ఒకే రకంగా ఆకుపచ్చ రంగులో ఉన్నట్లయితే.. ఆ సోంపు కల్తీ అయినట్లుగా గుర్తించాలంటున్నారు నిపుణులు. ఎందుకంటే సహజసిద్ధంగా లభించే సోంపు అంతా ఒకే రంగులో ఉండదట. కాబట్టి గింజలన్నీ అసమాన షేడ్స్‌లో ఉన్నవి, ప్రకాశవంతంగా కనిపించని సోంపును ఎంచుకోవడం ఉత్తమం అంటున్నారు. కొన్ని సోంపు గింజల్ని అరచేతిలోకి తీసుకొని బాగా నలపాలి. లేదంటే ఒక తడి టిష్యూపై వాటిని ఉంచాలి. అదీ కాదంటే ఓ గ్లాసు గోరువెచ్చటి నీటిలో వాటిని వేయాలి. ఈ క్రమంలో రంగు అరచేతులకు అంటుకున్నా, టిష్యూపై పరచుకున్నా, నీళ్ల రంగు మారినా.. వాటిలో కృత్రిమ రంగులు కలిపారని అర్థం. సహజంగా ఉండే వాసనతో కాకుండా సోంపు వాసన మరీ గాఢంగా ఉన్నట్లయితే అందులో కల్తీ జరిగినట్లుగా గుర్తించాలంటున్నారు నిపుణులు. అలాంటి వాటిని ఎంచుకోకూడదంటున్నారు. రుచితో కూడా సోంపు కల్తీ అయిందా? లేదా? అనే విషయం తెలుసుకోవచ్చంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో కొన్ని గింజలను నోట్లో వేసుకొని చప్పరించాలి. ఘాటుగా, చేదుగా, సబ్బు రుచి మాదిరిగా నోటికి తగిలితే అది కల్తీ అయినట్లు అర్థమట! అలాకాకుండా ఒక రకమైన తియ్యటి రుచితో ఉన్నట్లయితే దాన్ని అసలైన సోంపుగా భావించాలంటున్నారు నిపుణులు. కొంతమంది ముందస్తుగా ప్యాక్ చేయని (లూజ్) ఆహార పదార్థాల్ని కొంటారు. అలాకాకుండా ప్యాక్ చేసినవి; దానిపై తయారీ, ఎక్స్‌పైరీ తేదీలు పరిశీలించి; FSSAI సర్టిఫికేషన్ ఉందని గుర్తించాకే ఏ పదార్థాన్నైనా కొనడం మంచిదంటున్నారు నిపుణులు. సోంపు కొనే విషయంలోనూ ఇది వర్తిస్తుందని చెబుతున్నారు.

తక్కువ ధరకొస్తున్నాయని ఆయా ఆహార పదార్థాల్ని కొనడం చాలామందికి అలవాటు. సోంపు కూడా ఇలాగే కొంటున్నారా? అయితే ఆ అలవాటు మానుకోమంటున్నారు నిపుణులు. నాణ్యత కొరవడడమో లేదంటే కల్తీ జరగడం వల్లో ఆయా పదార్థాలు చవకగా లభిస్తున్నట్లు గ్రహించమంటున్నారు.



## భారత్‌లో మారుమూల గ్రామాలకూ స్టార్‌లింక్ సేవలు: ఎలాన్ మస్క్



స్టార్‌లింక్ శాటిలైట్ ఇంటర్నెట్ ద్వారా భారత్‌లో ఇప్పటిదాకా డేటా సేవలు అందని ప్రాంతాలకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకూ సేవలందిస్తామని స్పేస్‌ఎక్స్ వ్యవస్థాపకుడు ఎలాన్ మస్క్ తెలిపారు. సామాజిక మాధ్యమం ఎక్స్‌లో డోజ్‌డిజైనర్ అనే ఖాతాలో వచ్చిన పోస్ట్‌పై మస్క్ ఇలా స్పందించారు. ‘2026 మే నాటికి 11,256 భారతీయ గ్రామాల్లో 4జీ కవరేజీ లేద'ని డోజ్‌డిజైనర్ పోస్ట్ పేర్కొంది. ‘2026 మార్చికి భారత్‌లో 109.3 కోట్ల మంది ఇంటర్నెట్ వినియోగదార్లున్నారు. ఇందులో 44.08 కోట్ల కనెక్షన్లు గ్రామాల్లో ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి 100 మందిలో 48.31 మందికే మొబైల్ చందా ఉండగా, పట్టణాల్లో ఇది 126.80 శాతంగా ఉంద'ని ఆ పోస్ట్ తెలిపింది.





# మొబైల్ తయారీకి రూ.62,500 కోట్ల ప్రోత్సాహకాలు

దేశంలో మొబైల్ ఫోన్ల తయారీని పెంచడానికి, స్వదేశీ బ్రాండ్‌లను బలోపేతం చేయడానికి రూ.62,500 కోట్ల ప్రోత్సాహకాలతో తలపెట్టిన మొబైల్ ఫోన్ తయారీ పథకం (ఎంపీఎంఎస్) మార్గదర్శకాలను ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసింది. 2026 ఏప్రిల్ 1 నుంచే ఇది అమల్లోకి వచ్చినట్లు పరిగణిస్తామని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.

ఎంపీఎంఎస్ పథకాన్ని 2 విభాగాలుగా విభజించారు. మొబైల్ ఫోన్ల తయారీకి ప్రోత్సాహకాలు ఇవ్వడం ఒకటైతే, దేశీయ మొబైల్ బ్రాండ్‌లకు మద్దతు ఇవ్వడం రెండోది. దేశీయంగా తయారీ/అసెంబ్లింగ్‌తో 2025-26లో రూ.10,000 కోట్ల టర్నోవర్ సాధించిన అంతర్జాతీయ మొబైల్ కంపెనీలూ ఈ పథకం కింద అర్హత పొందుతాయి. కనీసం 51% భారతీయ యాజమాన్యం కలిగిన ఎలక్ట్రానిక్స్ కాంట్రాక్ట్ మ్యాన్‌ఫ్యాక్చరర్స్ (ఈఎంఎస్), మొబైల్ కంపెనీలకు 2025-26లో రూ.1000 కోట్ల టర్నోవర్ ఉన్నా ఈ పథకంలో పాల్గొనడానికి అవకాశం కల్పించారు. వీరికి ఒక సంవత్సరం పాటు జెస్టేషన్ పీరియడ్ కూడా లభిస్తుంది.

ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న బ్రాండ్‌లు 2025-26 విక్రయాలకు అదనంగా ఏటా కనీసం రూ.5,000 కోట్ల అదనపు అమ్మకాలను సాధించాలి. అంటే 2026-27లో రూ.5000 కోట్లు, 2027-28లో రూ.10,000 కోట్లు, 2028-29లో రూ.15000 కోట్లు, 2029-30లో రూ.20,000 కోట్లు, 2030-31లో రూ.25,000 కోట్ల అదనపు విక్రయాలు అవసరం.



కొత్త బ్రాండ్ అయితే, మనదేశంలో వార్షికంగా రూ.10,000 కోట్ల మొత్తం విక్రయాలను సాధించిన తర్వాతే ఈ పథక ప్రయోజనాలకు అర్హత ఉంటుంది. 2026-27, 2027-28 సంవత్సరాల్లో అర్హత కలిగిన విక్రయాలకు 2.75% ప్రోత్సాహకాలు ఇస్తారు. 2028-29, 2029-30 సంవత్సరాల్లో 2.50%, 2030-31లో 2.25% ప్రోత్సాహకం అందిస్తారు.

డిస్‌ప్లే మాడ్యూళ్లు, బ్యాటరీలు, యూఎస్‌బీ కేబుల్ వంటి కీలక మొబైల్ విడిభాగాలను, మనదేశంలోనే స్థానికంగా సమీకరించే మొబైల్ కంపెనీలకు విక్రయాలపై అదనంగా 1.5% వరకు బోనస్ ఇన్సెంటివ్ లభిస్తుంది.

ఈ పథకం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నుంచి అయిదేళ్ల పాటు అమల్లో ఉంటుంది. దీని నిర్వహణను ప్రత్యేక ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ పర్యవేక్షిస్తుంది.

మనదేశంలోనే పూర్తిగా రూపొందించిన - సొంత మేధోసంపత్తి హక్కులు కలిగిన సరికొత్త దేశీయ మొబైల్ ఫోన్లు, రాబోయే 10-14 నెలల్లో మార్కెట్‌లోకి రానున్నాయని అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. ఎంపీఎంఎస్ కింద దేశీయ బ్రాండ్లను ఎంపిక చేయడంలో ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందని, విదేశీ ఫోన్లను కాపీ కొట్టే సంస్థలకు ఈ పథకంలో లబ్ధి చేకూరదని స్పష్టం చేశారు. ఎంపీఎంఎస్ పథకం ద్వారా వచ్చే అయిదేళ్లలో మొబైళ్ల ఉత్పత్తి విలువ దాదాపు రెట్టింపై రూ.39 లక్షల కోట్లకు చేరుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఈ పథకం ద్వారా 60,000 ప్రత్యక్ష ఉద్యోగాలు లభించనున్నాయి.


# యాపిల్‌లో లేఆఫ్‌లు..

ప్రముఖ టెక్ దిగ్గజం యాపిల్ దాదాపు 200 మంది ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించింది. ఈ కోత లు ప్రధానంగా సిరి డిజిటల్ అసిస్టెంట, విజన్ ప్రో హెడ్‌సెట్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాఫ్ట్‌వేర్ విభాగాల్లో జరిగాయి. ఇందులో విజన్ ప్రో హార్డ్‌వేర్ విభాగం నుంచి దాదాపు 100 పోస్టులు, సిరి, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ బృందాల నుంచి మరో 100 పోస్టులను తొలగించినట్లు తెలుస్తోంది. విజన్ ప్రో కోసం గేమింగ్ ఫీచర్లను డెవలప్ చేస్తోన్న విభాగాన్ని కంపెనీ పూర్తిగా మూసివేసింది. కంపెనీ పునర్వ్యవస్థీకరణలో భాగంగానే ఈ మార్పులు చేస్తున్నట్లు యాపిల్ స్పష్టం చేసింది. అయితే, సంస్థలో కొత్త ఉద్యోగాలను సృష్టించడంతో పాటు.. ఈ లేఆఫ్స్ వల్ల నష్టపోయిన సిబ్బంది సంస్థలోని ఇతర విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించనున్నట్లు పేర్కొంది. యాపిల్ ప్రస్తుతం సిరి కోసం సరికొత్త ఏఐ ఆధారిత వెర్షన్‌ను డెవలప్ చేస్తోంది. దీనికి సాంకేతిక నైపుణ్యాలు కలిగిన సిబ్బంది అవసరం కావడంతో, ప్రస్తుత బృందంలో మార్పులు చేపట్టింది. అలాగే యాపిల్ డివైజ్‌లలో ఏఐ ఫీచర్లను పర్యవేక్షించే ఇంటెలిజెంట్ సిస్టమ్స్ ఎక్స్‌పీరియన్స్ విభాగంలోనూ మార్పులు జరుగుతున్నట్లు సంస్థ తెలిపింది.



మరోవైపు, విజన్ ప్రో కోసం ఇమ్మెర్సివ్ వీడియోలకు మిలియన్ డాలర్ల ఖర్చవుతోంది. కానీ దీని వినియోగదారుల సంఖ్య పరిమితంగా ఉండటంతో కంపెనీపై ఆర్థిక ఒత్తిడి పెరిగింది. అందుకే ఇకపై సొంతంగా నిర్మించే కంటెంట్‌ను తగ్గించి, ఇతర తయారీ సంస్థలను ప్రోత్సహించాలని యాపిల్ నిర్ణయించింది. విజన్ ప్రో, విజన్‌ఓఎస్ డెవలప్‌మెంట్‌ను కొనసాగిస్తూనే, భవిష్యత్తులో ‘స్మార్ట్ గ్లాసెస్' పై యాపిల్ మరింత దృష్టి పెట్టనుంది. 2028 చివరి నాటికి కొత్త విజన్ ప్రో మోడల్‌ను తీసుకొచ్చే అంశాన్ని పరిశీలిస్తోంది.

# ఎల్‌పీజీ పైప్‌లైన్‌కు గ్రీన్‌సిగ్నల్..



దేశంలో ఎల్‌పీజీ సరఫరా వ్యవస్థను కేంద్రం బలోపేతం చేస్తోంది. తాజాగా కొత్త ఎల్‌పీజీ పైప్‌లైన్ నెట్‌వర్క్ విస్తరణకు గ్రీన్‌సిగ్నల్ లభించింది. రూ.7 వేల కోట్లతో దాదాపు 1,800 కిలోమీటర్ల మేర కొత్త పైప్‌లైన్‌ను విస్తరించేందుకు ప్రణాళిక వేస్తోంది. ఇందుకు పెట్రోలియం, నేచురల్ గ్యాస్ రెగ్యులేటరీ బోర్డు ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టును తెలంగాణ రాష్ట్రానికి అనుసంధానించనుంది. గేల్ ఇండియా లిమిటెడ్ సంస్థ ఈ పైప్‌లైన్ నిర్మాణ బాధ్యతలను చేపట్టనుంది. తెలంగాణతో పాటు మహారాష్ట్ర, ఉత్తర్‌ప్రదేశ్, కర్ణాటక, గోవా రాష్ట్రాల మీదుగా ఈ ప్రాజెక్టును కేంద్రం నిర్మించనుంది. తెలంగాణలోని చర్లపల్లి నుంచి మహారాష్ట్రలోని నాగ్‌పూర్ (556 కిమీ), ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఝాన్సీ నుంచి ఉత్తరాఖండ్‌లోని సితార్‌గంజ్ (611 కిమీ), మహారాష్ట్రలోని శిక్రాపూర్ నుంచి గోవా, కర్ణాటకలోని హుబ్లీ (633 కిమీ) వరకు ఎల్‌పీజీ పైప్‌లైన్‌లను విస్తరించనుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే భారతదేశంలోని ఎల్‌పీజీ పైప్‌లైన్ నెట్‌వర్క్ 7,700 కిలోమీటర్ల నుంచి 9,500 కిలోమీటర్లకు చేరుతుంది. ఈ ప్రాజెక్టుతో లాజిస్టిక్స్ ఖర్చులు, ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు ప్రమాదాలు తగ్గనున్నాయని కేంద్రం తెలిపింది.

# అమెరికాతో రూ.3800 కోట్లకు టిక్‌టాక్ ఒప్పందం..!

చిన్నారుల భద్రతకు సంబంధించిన కేసును పరిష్కరించుకునేందుకు ప్రముఖ షార్ట్ వీడియో యాప్ టిక్‌టాక్ (TikTok) అమెరికా ప్రభుత్వంతో రాజీకొచ్చింది. ఇందుకుగాను ఆ దేశ న్యాయ విభాగానికి (US Justice Department) 400 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.3,800 కోట్లు) చెల్లించేలా ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మొత్తాన్ని రెండు దఫాలలో చెల్లించనున్నట్లు వెల్లడించింది. దీంతో 2024లో దాఖలైన ఈ వ్యాజ్యం ముగిసింది. టిక్‌టాక్ తమతో రాజీ చేసుకోవడం దేశంలోని పిల్లలు, తల్లిదండ్రులకు ఒక పెద్ద విజయమని అమెరికా అసోసియేట్ అటార్నీ జనరల్ స్టాన్లీ పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో పిల్లలకు రక్షణ కల్పించడం.. వారి వ్యక్తిగత సమాచారాన్ని సోషల్ మీడియా యాప్‌లు గోప్యంగా ఉంచేలా పర్యవేక్షించడం తమ బాధ్యత అని తెలిపారు. 13 ఏళ్లలోపు పిల్లల వ్యక్తిగత సమాచారాన్ని సేకరించే ముందు, పిల్లల కోసం ఉద్దేశించిన యాప్‌లు, వెబ్‌సైట్‌లు తల్లిదండ్రుల అనుమతి తీసుకోవాలని నిర్దేశించే ఫెడరల్ చట్టాన్ని టిక్‌టాక్, దాని చైనా ఆధారిత మాతృ సంస్థ బైట్‌డాన్స్ ఉల్లంఘించాయని ఆరోపిస్తూ.. 2024లో న్యాయ శాఖ వ్యాజ్యం దాఖలు చేసింది. నాటి నుంచి టిక్‌టాక్‌లో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. చైనాకు చెందిన బైట్‌డ్యాన్స్ సంస్థ తన వాటాలను తగ్గించుకుంది. దీంతో కొత్త టిక్‌టాక్ యూఎస్ జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేయడానికి ఒరాకిల్, సిల్వర్ లేక్, ఎమిరేట్స్ పెట్టుబడి సంస్థ ఎంజీఎక్స్ వంటి ప్రధాన పెట్టుబడిదారులతో ఒప్పందం చేసుకుంది. పిల్లల భద్రత, గోప్యతపై సోషల్ మీడియా కంపెనీలు




పెద్ద సంఖ్యలో వ్యాజ్యాలను ఎదుర్కొంటున్న తరుణంలో టిక్‌టాక్ అమెరికా ప్రభుత్వంతో రాజీ కుదుర్చుకోవడం గమనార్హం. మరోవైపు 1998 నాటి బాలల ఆన్‌లైన్ గోప్యతా పరిరక్షణ చట్టంతో పాటు.. వివిధ రాష్ట్ర చట్టాలను ఉల్లంఘించిందనే ఆరోపణలు రావడంతో ఇన్‌స్టాగ్రామ్ మాతృ సంస్థ మెటా సైతం కోర్టు విచారణలను ఎదుర్కొంటోంది.




## మాన్సికి రజతం.. తన్వీ, కోమల్‌లకు కాంస్యాలు



అండర్-20 ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత అమ్మాయిలు మరో మూడు పతకాలు సాధించారు. మాన్సి లాథర్ రజత పతకాన్ని.. తన్వీ మగ్దుమ్, కోమల్ కాంస్య పతకాలను గెలుచుకున్నారు. 68 కేజీల విభాగం స్వర్ణ పతక పోరులో చైనాకు చెందిన చెన్‌లింగ్ సాంగ్ చేతిలో మాన్సీ 1-2 స్వల్ప తేడాతో ఓటమి పాలై రజతంతో సరిపెట్టుకుంది. 57 కేజీల విభాగంలో తన్వి 10-4తో అగ్నియా (కెనడా)ను కాంస్య పతకం దక్కించుకుంది. 59 కేజీల విభాగంలో కోమల్ 5-2తో ఎడా బాలాజ్ (హంగేరి)ని చిత్తుచేసింది. ఈ టోర్నీలో శుక్రవారం 76 కేజీల విభాగం ఫైనల్లో కాజల్ దోచాక్ గెలిచి ఛాంపియన్‌గా నిలిచింది. తను శర్మ(72 కేజీలు), సవిత (62 కేజీలు) రజతం దక్కించుకున్నారు.

# ర్యాంకులు కాదు.. నాకు ట్రోఫీలే ముఖ్యం: గౌతమ్ గంభీర్

శ్రీలంకతో రెండో టెస్టు కోసం టీమ్‌ఇండియా సన్నద్ధమవుతోంది. ఆదివారం నుంచి కొలంబో వేదికగా మ్యాచ్ మొదలుకానుంది. తొలి టెస్టులో భారీ విజయంతో భారత్ ఉత్సాహంగా ఉంది. రెండో మ్యాచ్‌నూ గెలిచి క్లీన్‌స్వీప్ చేయాలనే లక్ష్యంతో ఉంది. ఈ క్రమంలో భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడాడు.



గతంలో ఎదురైన పరాభవాల గురించి ఎక్కువగా ఆలోచించనక్కర్లేదని.. జట్టు సరైన మార్గంలోనే ఉన్నట్లు స్పష్టం చేశాడు. టెస్టు క్రికెట్‌లో భారత్ ఇబ్బంది పడుతోందనే వాదనను కొట్టిపడేశాడు.

"మేం ఎప్పుడూ ఇబ్బంది పడలేదు. కొన్ని మ్యాచుల్లో ఫలితాలు అనుకూలంగా రానంత మాత్రాన జట్టు పతనమైనట్లు కాదు. ఇదంతా ట్రాన్సిషన్‌లో భాగం. ర్యాంకుల గురించి మేం పట్టించుకోం. గత ఇంగ్లాండ్ పర్యటన నుంచి మంచి టెస్టు క్రికెట్‌నే ఆడుతున్నాం. ప్రధాన కోచ్‌గా నా పని ట్రోఫీలను గెలవడం. నేను నమ్మేదీ అదే. దాని గురించే ఆలోచిస్తా'' అని గంభీర్ స్పష్టం చేశాడు.

"ఎప్పుడైనా సరే మ్యాచ్‌లో 20 వికెట్లను పడగొట్టేందుకు చూస్తాం. అలాంటి అత్యుత్తమ బౌలింగ్ ఎటాక్‌తో బరిలోకి దిగుతాం. కుల్‌దీప్ యాదవ్ మంచి బౌలర్. అందులో ఎలాంటి సందేహం లేదు. తుది జట్టు ఎంపికపై కొన్నిసార్లు కెప్టెన్ నిర్ణయం కూడా ఆధారపడి ఉంటుంది. క్రికెట్‌లో ఒడుదొడుకులు సహజం. మా ప్లేయర్లకు మేం మద్దతుగా ఉంటాం. ఒకటి లేదా రెండు మ్యాచుల ప్రదర్శన ఆధారంగా నిర్ణయాలు తీసుకోం''.

"శ్రీలంకతో రెండు టెస్టుల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో ఉన్నాం. అయితే, నేను మూడు టెస్టుల సిరీస్ నిర్వహణకే మొగ్గు చూపిస్తా. అందుకోసం ఎలా సిద్ధమవ్వాలో ఆటగాళ్లుగా మాకు తెలుసు. అవసరమైతే ప్రాక్టీస్ సెషన్‌లను ఆప్షనల్ చేస్తాం. బౌలర్లకు ఎక్కువగా విశ్రాంతి ఇస్తాం. ఇక గాలె మైదానం మంచి టెస్టు పిచ్. అక్కడ ఆటను ఆస్వాదించాం. కొలంబోలోనూ ఇలానే ఉంటుందని భావిస్తున్నా'' అని గంభీర్ తెలిపాడు.

‘శ్రీలంకతో రెండు టెస్టుల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో ఉన్నాం. అయితే, నేను మూడు టెస్టుల సిరీస్ నిర్వహణకే మొగ్గు చూపిస్తా. అందుకోసం ఎలా సిద్ధమవ్వాలో ఆటగాళ్లుగా మాకు తెలుసు. అవసరమైతే ప్రాక్టీస్ సెషన్‌లను ఆప్షనల్ చేస్తాం. బౌలర్లకు ఎక్కువగా విశ్రాంతి ఇస్తాం. ఇక గాలె మైదానం మంచి టెస్టు పిచ్. అక్కడ ఆటను ఆస్వాదించాం. కొలంబోలోనూ ఇలానే ఉంటుందని భావిస్తున్నా'' అని గంభీర్ తెలిపాడు.

# మారని తీరు.. డీఆర్ఎస్ తీసుకోవాలని ప్రత్యర్థిని రెచ్చగొట్టిన స్మిత్!

ఆస్ట్రేలియా-బంగ్లాదేశ్ జట్ల మధ్య రెండో టెస్టు ఆసక్తికరంగా సాగుతోంది. మొదటి టెస్టులో బంగ్లా విజయంతో ఈసారి ఆసీస్ ఆటగాళ్లు కాస్త అగ్రెసివ్‌గా ఆడుతున్నారు. అది మైదానంలో స్పష్టంగా కనిపించింది. రెండో టెస్టు తొలి రోజు ఆటలో బంగ్లాపై ఆస్ట్రేలియా ఆధిపత్యం ప్రదర్శించింది. ఈ క్రమంలో స్టీవ్ స్మిత్ ప్రవర్తించిన తీరు తీవ్ర విమర్శలకు దారితీసింది. అంపైర్లు కలగజేసుకొని వార్నింగ్ ఇచ్చారు.

స్టీవ్ స్మిత్ తన చర్యలతో ప్రత్యర్థులను బుట్టలో వేయాలని చూస్తుంటాడు. సరిగ్గా అలాంటిదే బంగ్లాతో మ్యాచ్‌లోనూ ప్రయోగించాడు. చివరికి వార్నింగ్ ఎదుర్కోవాల్సి వచ్చింది. బంగ్లా ప్లేయర్లు మాత్రం ఉచ్చులో పడకుండా తెలివిగా వ్యవహరించారు. తస్కిన్ బౌలింగ్‌లో స్మిత్ బంతిని ఎదుర్కొన్నాడు. అది ప్యాడ్లను తాకింది. బంగ్లా బౌలర్‌తోపాటు ఫీల్డర్లు అప్పీలు చేయగా అంపైర్ నాటౌట్ ఇచ్చాడు. తస్కిన్‌ను కెప్టెన్ షాంటో డీఆర్ఎస్ తీసుకుందామా? అని అడిగాడు. వద్దు.. ఆ బంతి కాస్త పైకి వెళ్తున్నట్లు అనిపిస్తోందని తస్కిన్ చెప్పాడు. అక్కడే ఆ సంభాషణను వింటోన్న స్మిత్ కలగజేసుకొని.. లేదు మీరు తీసుకోండి అన్నట్లుగా వీడియోల్లో రికార్డైంది. కానీ, బంగ్లా మాత్రం డీఆర్ఎస్ తీసుకోలేదు. కాసేపటికే ఫీల్డ్ అంపైర్లు అలా చేయొద్దంటూ స్మిత్‌కు వార్నింగ్ ఇచ్చారు. దీంతో స్మిత్ తీరుపై సోషల్ మీడియాలో కామెంట్లు వస్తున్నాయి. ఇంత సీనియర్ అయినా సరే మారలేదంటూ కొందరు వ్యాఖ్యలు చేశారు.



అంతకుముందు బంగ్లా బ్యాటింగ్ సమయంలో జోష్ హేజిల్‌వుడ్ - తస్కిన్ వ్యవహారం కూడా వివాదాస్పదంగా మారేదే. తనను క్యాచ్ పట్టనీయకుండా తస్కిన్ అడ్డుగా వచ్చాడని అంపైర్ల దృష్టికి జోష్ తీసుకెళ్లాడు. కానీ, వాళ్లు పట్టించుకోకపోవడంతో జోష్ వదిలేశాడు. రెండో టెస్టులో బౌలర్లు చెలరేగిపోయారు. తొలుత బంగ్లాదేశ్ (Aus vs Ban) మొదటి ఇన్నింగ్స్‌లో 64 పరుగులకే కుప్పకూలింది. మిచెల్ స్టార్క్ 6 వికెట్లు పడగొట్టాడు. అనంతరం బ్యాటింగ్ మొదలుపెట్టిన ఆస్ట్రేలియా తొలి రోజు ఆట ముగిసేసరికి 8 వికెట్ల నష్టానికి 165 పరుగులు చేసింది. హాఫ్ సెంచరీతో కామెరూన్ గ్రీన్ (51★) ఆసీస్‌ను ఆదుకొన్నాడు. బంగ్లా బౌలర్ షోరిఫుల్ (6/35) దెబ్బకు ఆతిథ్య టీమ్ తీవ్రంగా ఇబ్బంది పడింది. గ్రీన్ కాకుండా.. స్టీవ్ స్మిత్ (42), ట్రావిస్ హెడ్ (22) మాత్రమే కాస్త ఫర్వాలేదనిపించారు. ప్రస్తుతం ఆస్ట్రేలియా 101 పరుగుల ఆధిక్యంలో ఉంది.

# విన్నింగ్ కాంబినేషన్‌ను మార్చొద్దు.. అతడిని తప్పించొద్దు: పుజారా

ఆదివారం నుంచి శ్రీలంకతో టీమ్‌ఇండియా రెండో టెస్టు మొదలుకానుంది. మొదటి మ్యాచ్‌లో అద్భుత విజయం సాధించినా.. సీనియర్ స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ మాత్రం పెద్దగా ప్రభావం చూపించలేదు. దీంతో అతడిని తప్పిస్తారనే ప్రచారం సాగుతోంది. జట్టులో మార్పు ఖాయమేనని.. యువ బౌలర్ సారాంశ్ జైన్‌కు అవకాశం ఇస్తారని చర్చ నడుస్తోంది. ఈ క్రమంలో భారత మాజీ క్రికెటర్ ఛెతేశ్వర్ పుజారా కీలక వ్యాఖ్యలు చేశాడు. రెండో టెస్టుకు ఎలాంటి మార్పులు లేకుండానే టీమ్‌ఇండియా బరిలోకి దిగాలని స్పష్టం చేశాడు. "శ్రీలంకతో తొలి టెస్టులో ఏ ప్లేయింగ్ XIతో భారత్ ఆడిందో.. రెండో టెస్టులోనూ అదే టీమ్‌తో బరిలోకి దిగాలి. కుల్‌దీప్ యాదవ్ స్థానంలో సారాంశ్‌ను తీసుకుంటారనే మాటలు నా చెవిన పడ్డాయి. ఎందుకంటే, శ్రీలంక జట్టులో ఎడమచేతివాటం బ్యాటర్లు ఎక్కువగా ఉన్నారు కాబట్టి కుడి చేతి ఆఫ్ స్పిన్నర్‌ను తీసుకుంటారనే చర్చ జరుగుతోంది. ఒకవేళ అలాంటి మార్పు చేస్తే మాత్రం తీవ్రంగా నిరుత్సాహానికి గురి చేసే నిర్ణయం అవుతుంది. కుల్‌దీప్ యాదవ్‌కు మరొక ఛాన్స్ ఇవ్వాలి.



# భారత్‌తో మ్యాచ్‌పై బ్రెజిల్ ఫుట్‌బాల్ స్పష్టత!


బ్రెజిల్‌తో భారత్ స్నేహపూర్వక మ్యాచ్ ను ఆడొద్దని.. బాయ్‌కాట్ చేయాలని మాజీల నుంచి డిమాండ్ వినిపిస్తోంది. అనవసరమైన భారీ ఖర్చుతో మ్యాచ్‌ను నిర్వహించాల్సిన అవసరం లేదనేది వారి వాదన. అందుకు వెచ్చించే నిధు లను భవిష్యత్తు తరాల కోసం వినియోగించాలని మాజీ కెప్టెన్ బైచుంగ్ భూటియా సూచించాడు. ఫ్రీగా వచ్చి ఆడితే తమకు అభ్యంతరం లేదనీ అతడు వ్యాఖ్యానించాడు. ఈ క్రమంలో బ్రెజిల్ ఫుట్‌బాల్ సంఘం స్పందించినట్లు వార్తలు వస్తున్నాయి. షెడ్యూల్ ప్రకారం భారత్ - బ్రెజిల్ జట్ల మధ్య అక్టోబర్ 3న స్నేహపూర్వక మ్యాచ్‌ను నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అయితే, బాయ్‌కాట్ వ్యాఖ్యల నేపథ్యంలో బ్రెజిల్ ఫుట్‌బాల్ ఫెడరేషన్ స్పందిస్తూ.. "షెడ్యూల్ ప్రకారమే మ్యాచ్ ఆడతాం. బయట జరుగుతోన్న చర్చ మాపై ప్రభావం చూపదు'' అని స్పష్టం చేసింది. దీంతో బ్రెజిల్ ఆడేందుకు సిద్ధమైన సంకేతాలను పంపినట్లైంది.




"అభిమానుల కోసం మేం భారత్‌కు వస్తున్నాం. గత ప్రపంచ కప్‌లో మా జట్టుకు భారతీయ ఫ్యాన్స్ మద్దతుగా నిలిచారు. అందుకు కృతజ్ఞతగానే ఈ మ్యాచ్‌ను ఆడేందుకు అక్కడికి వస్తున్నాం. అలాగే గొప్ప ప్రదర్శన ఇవ్వడానికి భారత్‌కు వెళ్లడం సముచితం'' అని బ్రెజిల్ జట్టు కోఆర్డినేటర్ రోడ్రిగో వ్యాఖ్యానించారు.

వుదయం సినిమా

# 'కాకా'- అదరగొట్టిన స్టైలిష్ టైటిల్ గ్లింప్స్



**వుదయం సినిమా:** మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి కాంబినేషన్‌లో మోస్ట్ అవైటెడ్ మూవీ #Mega158 / #ChiruBobby2, వెంకట్ కే నారాయణ కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ సినిమా ప్రకటన నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా విడుదలైన టైటిల్ గ్లింప్స్ స్టైల్, యాక్షన్, రా మాస్ అప్పీల్‌తో ఆ అంచనాలను మరింత పెంచింది.కె. సత్యం, సూపర్‌వైజర్‌గా చిరంజీవి ఆక్వా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇవ్వడంతో గ్లింప్స్ ప్రారంభమవుతుంది. చెన్నై టీమ్‌కు ఫోన్ చేసి లోడ్ సమయానికి వస్తుందని చెబుతూ అందరినీ పలకరిస్తారు. సునీల్ లీవ్ అడగగా, తమ టార్గెట్ ఫెస్టివల్ అని చెప్పి లీవ్‌ను తిరస్కరిస్తారు. గెటప్ శ్రీను స్కూటర్ కీస్ గురించి చెప్పగా సత్యం వాటిని విసరమని చెబుతారు.ఆ కీస్ అనుకోకుండా నీటిలో పడిపోతాయి. అయితే ఓ కుక్క ఒక రిమోట్ తీసుకొస్తుంది. దానితో మాగ్నెట్ సాయంతో కీస్‌ను బయటకు తీస్తారు. ఆసక్తికరంగా.. కీస్‌తో పాటు గన్స్ కూడా బయటకు వస్తాయి. ఆ తర్వాత కళ్లద్దాలు పెట్టుకున్న చిరంజీవిని చూపిస్తూ 'కాకా' టైటిల్‌ను రివీల్ చేయడం ఆదరిపోయింది. ఫ్లాష్‌బ్యాక్‌లో యంగ్, స్టైలిష్ చిరంజీవి గన్ ఫైరింగ్ సీక్వెన్స్‌తో కనిపించడం గ్లింప్స్‌కు మాస్ టచ్ ఇచ్చింది.'కాకా' టైటిల్ పవర్‌ఫుల్‌గా ఉంది. టైటిల్ గ్లింప్స్ కూడా స్ట్రైకింగ్ విజువల్స్, డిఫరెంట్ సెటప్‌తో వెంటనే ఆకట్టుకుంటుంది. చిరంజీవిని అభిమానులకు, మాస్ ఆడియన్స్‌కు బలంగా కనెక్ట్ అయ్యేలా ప్రజెంట్ చేయడంలో బాబీ కొల్లి మరోసారి తన మార్క్ చూపించారు. రెండు విభిన్నమైన లుక్స్‌ను చూపించిన విధానం, పవర్‌ఫుల్ విజువల్స్, మ్యూజిక్, యాక్షన్ గ్లింప్స్‌ను ఆసక్తికరంగా మార్చాయి.చిరంజీవి తన స్క్రీన్ ప్రెజెన్స్ తో మెస్మరైజ్ చేశారు. బాబీ మెగాస్టార్‌ను రెండు విభిన్నమైన లుక్స్‌లో ప్రజెంట్ చేశారు. మిడిల్ క్లాస్ అవతార్‌లో చిరంజీవి చాలా సహజమైన చార్మ్ తో కనిపించగా, యంగ్ వెర్షన్‌లో ఆయన యాటిట్యూడ్, ఎనర్జీ ఆకట్టుకుంటాయి. గన్ ఫైరింగ్ సీక్వెన్స్‌లో ఆయన బాడీ లాంగ్వేజ్, ఈజీగా చూపించే స్వాగ్ మంచి మాస్ మూమెంట్‌ను క్రియేట్ చేశాయి. ముఖ్యంగా చివరి షాట్ బలమైన ఇంపాక్ట్‌ను ఇస్తుంది.


# చైతన్య 25వ సినిమా వెంకీ అట్లూరితో?






**వుదయం సినిమా:** నాగ్చైతన్య 25వ సినిమా ఎవరితో అన్నది ఎప్పటి నుంచో వినిపిస్తున్న ప్రశ్న. బెదురులంక అనే సినిమా అందించిన దర్శకుడు క్లాక్స్ తో చైతన్య సినిమా వుంటుందని ఎప్పటి నుంచో వినిపిస్తోంది. కానీ లేటెస్ట్ ఆ సినిమాకు పాజ్ బటన్ నొక్కి లేదా, కాస్త వెనక్కు నెట్టి, వెంకీ అట్లూరితో సినిమా చేసే ఆలోచనలో చైతన్య వున్నట్లు తెలుస్తోంది. వెంకీ అట్లూరి ఇప్పుడు హిట్ ట్రాక్ లో వున్నారు. ఇప్పటి వరకు చేసిన సినిమాల్లో ఒక్కటి తప్ప అన్నీ మంచి పేరు తెచ్చుకున్నవే. వెంకీ వరుసగా మూడు సినిమాలు అదర్ లాంగ్వేజ్ హీరోలతో చేసారు. అందువల్ల ఈ సారి సినిమా తెలుగు హీరోతో చేసే ఆలోచనలో వున్నారు.నాగ చైతన్య సినిమాలుఅలాగే సితార నాగవంశీ ఎప్పటి నుంచో చైతన్యతో సినిమా చేయలని చూస్తున్నారు. సరైన ప్రాజెక్ట్ సెట్ కావడంలేదు. ఇటీవలే అక్కినేనిఅఖిల్ సినిమాను గట్టిగా ప్రమోట్ చేసి, నిలబెట్టింది నాగవంశీనే. వెంకీ అట్లూరి నాగవంశీ దగ్గరే వున్నారు. అందువల్ల అన్నీ కలిస్తే చైతన్య 25వ సినిమా చైతన్యతో వుండే అవకాశం ఎక్కువ వున్నట్లు తెలుస్తోంది.

## మెగాస్టార్ పుట్టినరోజు సందర్భంగా 'విశ్వంభర' నుంచి పవర్‌ఫుల్ పోస్టర్



**వుదయం సినిమా:** మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ సోషియో–ఫాంటసీ 'విశ్వంభర'. వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై విక్రమ్, వంశీ, ప్రమోద్ భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు తుది దశకు చేరుకున్నాయి. ప్రముఖ స్టూడియోలు వీఎఫ్ఎక్స్ పనులను పూర్తి చేస్తున్నాయి.

# డిసెంబర్ 4న 'మహావీర్ కర్ణ'..




**వుదయం సినిమా:** ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థలు పెన్ మూవీస్, శ్రీ నీలాద్రి ప్రొడక్షన్స్.. ఆర్‌వీ స్టూడియోస్‌తో కలిసి 'మహావీర్ కర్ణ' అనే ఎపిక్ హైబ్రిడ్ లైవ్ యాక్షన్ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నాయి. భారతీయ సినిమాను సరికొత్త విజువల్ ప్రపంచంలోకి తీసుకెళ్లేలా ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో రూపొందిస్తున్నారు. ఈ చిత్రాన్ని జయంతీలాల్ గడా సమర్పిస్తున్నారు. బ్లాక్‌బస్టర్ చిత్రాల దర్శకుడు రమేష్ వర్మ ఈ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌కు దర్శకత్వం వహిస్తున్నారు. కమర్షియల్‌గా సక్సెస్ అయిన 'రాక్షసుడు', 'ఖిలాడీ' వంటి డిఫరెంట్ జోనర్ మూవీస్ తో తనదైన గుర్తింపు తెచ్చుకున్న రమేష్ వర్మ.. 'మహావీర్ కర్ణ'ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు.యాక్షన్, థ్రిల్లర్, కమర్షియల్ సినిమాలతో తనదైన గుర్తింపు తెచ్చుకున్న డైరెక్టర్ రమేష్ వర్మ.. ఇప్పుడు సరికొత్త జోనర్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. మహాభారతంలోని చిరస్మరణీయమైన కర్ణుడి కథను ఆధారంగా చేసుకుని 'మహావీర్ కర్ణ'ను తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రాన్ని రమేష్ వర్మ ఓ వినూత్నమైన హైబ్రిడ్ లైవ్ యాక్షన్ ఫార్మాట్‌లో రూపొందించనున్నారు. లైవ్ పెర్ఫార్మెన్స్‌లోని భావోద్వేగ బలాన్ని, అత్యాధునిక విజువల్ ఎఫెక్ట్స్ అందించే అపారమైన అవకాశాలను కలిపి ఈ చిత్రాన్ని సరికొత్త అనుభూతిని అందించేలా రూపొందిస్తున్నారు.ఈ ప్రయోగాన్ని మరింత ఆసక్తికరంగా మార్చే అంశం కర్ణుడి కథనే ఈ చిత్రానికి భావోద్వేగ కేంద్రంగా ఎంచుకోవడం. కర్ణుడి కథ కేవలం కీర్తి కోసం పోరాడిన ఓ యోధుడి కథ.

# సూర్య నమ్మకాన్ని నిజం చేసిన సినిమా 'విశ్వనాథ్ & సన్స్'

**వుదయం సినిమా:** తమిళ అగ్ర కథానాయకుడు సూర్య నటించిన తాజా చిత్రం 'విశ్వనాథ్ & సన్స్'. ప్రతిభ గల దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో మమితా బైజు కథానాయికగా నటించారు. ఈ నేపథ్యంలో తాజాగా మీడియాతో ముచ్చటించిన దర్శకుడు వెంకీ అట్లూరి, 'విశ్వనాథ్ & సన్స్' సాధించిన విజయం పట్ల సంతోషం వ్యక్తం చేయడమే కాకుండా, ఈ సినిమా ప్రయాణం వెనుక ఉన్న పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.



దర్శకుడు వెంకీ అట్లూరి

**'విశ్వనాథ్ & సన్స్' సినిమాకి ఈ స్థాయి స్పందన రావడం ఎలా అనిపిస్తుంది?**

చాలా చాలా సంతోషంగా ఉంది. మేము ఊహించిన దానికంటే అద్భుతమైన స్పందన లభిస్తోంది. ఈ కథ వినగానే సూర్య గారి రియాక్షన్ ఏంటి?కథ వినగానే సూర్య గారికి చాలా నచ్చేసింది. నిజానికి ఆయన ఒక ఫ్యామిలీ స్టోరీ కోసం చూస్తున్నారు. అదే విషయం నాకు చెప్పారు. ఈ కథ నా దగ్గర అప్పటికే సిద్ధంగా ఉండటంతో, ఆయనకు వినిపించాను.

**త్రివిక్రమ్ గారి రచనలో ఉండే బలం, మీ రచనలో కనిపిస్తుంది అనే ప్రశంసలు రావడం ఎలా ఉంది?**

నేను సినీ పరిశ్రమలోకి రావడానికి స్ఫూర్తి నింపినది మణిరత్నం గారు, త్రివిక్రమ్ గారు. అలాంటిది త్రివిక్రమ్ గారితో నన్ను పోల్చడం అనేది గౌరవంగా భావిస్తున్నాను.

**అసలు 'విశ్వనాథ్ & సన్స్' కథ ఎలా పుట్టింది?**

వయసు వ్యత్యాసం ఉన్న బంధంపై కథ రాయాలని మొదట అనుకున్నాను. 40 ఏళ్ళు వచ్చినా పెళ్ళి చేసుకోకపోవడానికి బలమైన కారణం ఉండాలి.

**'విశ్వనాథ్ & సన్స్' చూసి త్రివిక్రమ్ గారి రియాక్షన్ ఏంటి?**

త్రివిక్రమ్ గారికి సినిమా చాలా నచ్చింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో రూపొందే సినిమాల నిర్మాణంలో ఆయన భాగస్వామిగా ఉన్నారు కాబట్టి, దాదాపు అన్ని సినిమాలు చూస్తుంటారు.

**ఈ సినిమా విషయంలో ఎడిటింగ్ ప్రభావం ఎంత ఉంది?**

నా దృష్టిలో ఏ సినిమా అయినా ఎడిట్ టేబుల్ మీద బెటర్ అవుతుంది. మనం తీసిన ప్రతిదీ సినిమాలో ఉండాలి అనుకోకుండా, ఎడిటర్ కి స్వేచ్ఛ ఇస్తే.. ఖచ్చితంగా మంచి అవుట్‌పుట్ వస్తుంది. 'విశ్వనాథ్ & సన్స్' విషయంలోనూ అదే జరిగింది.

**తమిళ వెర్షన్ లో షూట్ చేశారు కానీ, తెలుగు లోనే ఎక్కువ వసూళ్లు వస్తుండటంపై మీ అభిప్రాయం?**

సూర్య గారి మార్కెట్ ను దృష్టిలో ఉంచుకొని తమిళంలో చిత్రీకరించాము. తెలుగు రాష్ట్రాలతో పోలిస్తే తమిళనాడులో థియేటర్ల సంఖ్య తక్కువ.

# 'ప్రేమబానిస' పూజా కార్యక్రమం, పోస్టర్ లాంచ్

**వుదయం సినిమా:** హనీ క్రియేషన్స్ సమర్పణలో హీరోలు శ్రీ, రాజువర, హీరోయిన్ శృతి శంకర్, నటులు అప్పారావు, రైజింగ్ రాజు ముఖ్యపాత్రల్లో నటిస్తున్న చిత్రం 'ప్రేమబానిస'. ఈ చిత్రానికి స్క్రీన్ ప్లే –దర్శకత్వం సలీం భాషా. నిర్మాతలు ఎస్. మహబూబ్ భాషా, కె. ప్రభాకర్. ఈ చిత్రానికి సంబంధించి ఫిలిం ఛాంబర్ లో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ హీరోయిన్ లయ చేతుల మీదుగా పూజా కార్యక్రమం, పోస్టర్ లాంచ్ ఘనంగా జరిగింది. ఈ చిత్రానికి డైరెక్టర్ ఆఫ్ ఫోటో గ్రఫీ శివ నిర్వహిస్తుండగా, అశోక్ ఎడిటింగ్ బాధ్యతలను సమకూరుస్తున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు సలీం భాషా మాట్లాడుతూ... హీరోయిన్ లయ చేతుల మీదుగా 'ప్రేమబానిస' పోస్టర్ విడుదల కావడం చాలా ఆనందంగా ఉంది. మా చిత్ర కార్యక్రమానికి చీఫ్ గెస్ట్ గా వచ్చిన లయకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. 'ప్రేమబానిస' అందర్నీ అలరించే కథాంశంతో రూపుదిద్దుకుంటోంది. అన్ని వర్గాల ప్రేక్షకులను ఈ సినిమా ఆకట్టుకుంటుందనన్న నమ్మకం ఉంది. సెప్టెంబర్ నుండి కర్నూల్ లో ఈ చిత్రం శరవేగంగా రెగ్యులర్ షూటింగ్ జరగనుంది అని తెలిపారు. నిర్మాతలు ఎస్. మహబూబ్ భాషా, కె. ప్రభాకర్ లు మాట్లాడుతూ.. ప్రస్తుతం టాలీవుడ్ లో వస్తోన్న ప్రేమకథలకు భిన్నంగా ఈ చిత్రం ఉంటుంది. ఎక్కడా రాజీ పడకుండా చిత్రాన్ని నిర్మించనున్నాం అని తెలిపారు.




# 'మహేంద్రగిరి వారాహి' సాంగ్ లాంచ్ ఈవెంట్

**వుదయం సినిమా:** సుమంత్, ఐశ్వర్య రాజేష్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న స్పిరిచువల్ మిస్టరీ థ్రిల్లర్ 'మహేంద్రగిరి వారాహి'. సంతోష్ జాగర్లపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం మహేంద్రగిరి నేపథ్యంగా, వారాహి మాత డివైన్ పవర్ చుట్టూ సాగే కథతో రూపొందుతోంది. ఎన్నో అంతుచిక్కని సంఘటనలు, రహస్యాలు, మిస్టరీతో ప్రేక్షకులకు సరికొత్త సినీ అనుభూతిని అందించబోతుంది. ఈ చిత్రంలో మీనాక్షి




గోస్వామి, మాళవిక నాయర్, బ్రహ్మానందం, వెన్నెల కిషోర్, రాజీవ్ కనకాల, అలీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం సెప్టెంబర్ 11న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా 'వాట్ ఏ లాజిక్ సర్ జీ' పాటను లాంచ్ చేశారు.సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో హీరో సుమంత్ మాట్లాడుతూ.. మిమ్మల్ని అందరినీ చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. మీరు ఎంత సౌండ్ చేస్తున్నారో, సెప్టెంబర్ 11న మా 'మహేంద్రగిరి వారాహి' సినిమాతో అంత సౌండ్ చేయాలని కోరుకుంటున్నాం. 'మహేంద్రగిరి వారాహి' సినిమాలో కథ, నా పెర్ఫార్మెన్స్ చాలా ప్రత్యేకంగా, వేరే కోణంలో ఉంటాయి. ఇది ఒక డివోషనల్ థ్రిల్లర్. 'కాంతారా', 'కార్తికేయ', 'విరూపాక్ష' లాంటి సినిమాలు ఎంతో పెద్ద విజయాలు సాధించాయి. అలాంటి సినిమాల జాబితాలోకి 'మహేంద్రగిరి వారాహి' కూడా చేరుతుందని నమ్ముతున్నాను. ఆడియన్స్ ఆశీస్సులు కావాలని కోరుకుంటున్నాను.

# 'కామ్రేడ్ కళ్యాణ్' నుంచి 'సరస్వతమ్మ'గా రాధికా శరత్‌కుమార్ ఫస్ట్ లుక్ రిలీజ్

**వుదయం సినిమా:** 'కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్' శ్రీవిష్ణు 'కామ్రేడ్ కళ్యాణ్'తో అలరించబోతున్నారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఆసక్తికరమైన పీరియడ్ బ్యాక్‌డ్రాప్‌తో పాటు రొమాన్స్, ఎమోషన్స్ తో రూపొందిస్తున్నారు. జానకిరామ్ మారెళ్ల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని కోన వెంకట్ సమర్పిస్తున్నారు. స్కంద వాహన మోషన్ పిక్చర్స్ LLP బ్యానర్‌పై వెంకట కృష్ణ కర్నాటి, సీత కర్నాటి నిర్మిస్తున్నారు. 1992లో ఆంధ్ర–ఒడిశా సరిహద్దు ప్రాంతం నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. మహిమా నంబియార్ కథానాయికగా నటిస్తున్నారు.ఇప్పటికే విడుదలైన టైటిల్ గ్లింప్స్‌తో పాటు తొలి రెండు పాటలకు మంచి స్పందన వచ్చింది. ఈ చిత్రంలో రాధికా శరత్‌కుమార్ కీలక పాత్రలో నటిస్తున్నారు. ఆమె పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ 'సరస్వతమ్మ'గా ఆమె ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు.'జై బాలయ్య' హెడ్‌బ్యాండ్ కట్టుకుని, సీరియస్ లుక్‌లో కనిపిస్తున్న రాధికా శరత్‌కుమార్ పాత్రపై ఆసక్తిని పెంచుతోంది. ఆమె బాడీ లాంగ్వేజ్ సరస్వతమ్మ పాత్రకు కథలో మంచి ప్రాధాన్యత ఉన్నట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా బాలయ్య అభిమానిగా పాత్రను డిజైన్ చేయడం ఆసక్తికరంగా ఉంది. సరస్వతమ్మగా రాధికా శరత్‌కుమార్ ఫస్ట్ లుక్ సినిమాపై మరింత క్యూరియాసిటీని పెంచుతోంది.ఈ చిత్రంలో షైన్ టామ్ చాకో, ఉపేంద్ర లిమాయే కీలక పాత్రల్లో నటిస్తున్నారు.ఈ చిత్రానికి విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తుండగా, సాయి శ్రీరామ్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. చోటా కె. ప్రసాద్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు.



Printed, Published & Owned by Sirikonda Maria, Printed at LAKSHYAM TELUGU DAILY, D. No.1227/1, 11 GPR Flats, Pedakakani Village and Mandal, Guntur, Andhra Pradesh - 522509 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : Sirikonda Augustin, RNI No. APTEL/2014/57702. E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.